PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 324 | విజయవాడ, గురువారం 26 జూన్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 26 June 2025 | Rs

బాగానే ఆడాం..
కానీ ఓడాం..

- ఐదు సెంచరీలు కొట్టాం..
- తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత సంపాదించాం..
- హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్

8

అమెరికా, ఇజ్రాయిల్ చర్యలను కేంద్రం వ్యతిరేకించాలి

- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.అరుణ్ కుమార్

అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని నిరసిస్తూ న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఆందోళనలో పాల్గొన్న వామపక్షాల కార్యకర్తలు

7

అంతరిక్షంలోకి బయలుదేరే ముందు సహచర వ్యోమగాములతో కలిసి అభివాదం చేస్తున్న శుభాంశు శుక్లా

భారతీయుల కలలు మోసుకుని....'శుభా'రంభం !

నింగికెగిసిన డ్రాగన్ • 28 గంటల తర్వాత రోదసీ స్టేషన్‌కు

ఫ్లోరిడా : భారత రోదసీ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సహా నలుగురు వ్యోమగాములను తీసుకుని డ్రాగన్ అంతరిక్ష నౌక రోదసీలోకి ప్రయాణం ఆరంభించింది. దాదాపు 41ఏళ్ళ తర్వాత భారత వ్యోమగామి అంతరిక్షంలో గడపబోతున్నారు. గతంలో 1984లో సోవియట్ యూనియన్‌కి చెందిన సోయుజ్ అంతరిక్ష నౌకలో రాకేష్ శర్మ అంతరిక్షంలోకి వెళ్ళగా ఇప్పుడు శుభాంశు శుక్లా రెండో భారతీయుడుగా చరిత్ర సృష్టించారు. ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుండి బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఫాల్కన్ 9 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. దాదాపు 10 నిముషాల తర్వాత రాకెట్ నుండి డ్రాగన్ క్యాప్సుల్ విడిపోయి అంతరిక్ష స్టేషన్ దిశగా తన ప్రయాణం కొనసాగించింది. ఈ మిషన్‌లో గ్రూపు కెప్టెన్ శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తారు. మరో ముగ్గురు క్రూ మెంబర్స్ వుంటారు.

వారు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గి విట్సన్, పోలెండ్‌కి చెందిన మిషన్ స్పెషలిస్ట్ స్లావోజ్ ఉజన్‌స్కి, హంగేరికి చెందిన మిషన్ స్పెషలిస్ట్ టిబూర్ కపు. మొత్తంగా 31 దేశాలకు ప్రాతినిధ్యం వహించే 60 శాస్త్రీయ అధ్యయనాలు, కార్యకలాపాలపై ఎఎక్స్-4 బృందం పరిశోధనలు జరపనుంది. వాస్తవానికి మే 29నే ఈ ప్రయోగం జరగాల్సి వుంది. కానీ ఆరుసార్లు వాయిదాపడింది. బుధవారం కూడా ప్రయోగానికి కొద్ది నిముషాల ముందు సాఫ్ట్‌వేర్‌లో సమస్య తలెత్తగా వెంటనే శాస్త్రవేత్తలు జోక్యం చేసుకుని సరిదిద్దడంతో ప్రయోగం సాఫీగా జరిగింది. అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా బృందం 14రోజుల పాటు వుంటుంది. ఈ సమయంలో ఇస్రో తరపున మొత్తంగా ఏడు ప్రయోగాలు నిర్వహించనున్నారు. 140కోట్లమంది భారతీయుల ఆశలను మోసుకుని శుభాంశు శుక్లా రోదసీలోకి వెళ్ళారని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. భారత అంతరిక్ష చరిత్రలో నిలిచిపోయే ఘట్టం ఆవిష్కృతమవుతున్న వేళ శుభాంశు తల్లి ఆశా భావోద్వేగానికి గురయ్యారు. ఆయన తండ్రి శంభు దయాళ్ స్పందిస్తూ ఇది తన జీవితంలో అత్యంత ఆనందకరమైన రోజు అన్నారు.

ప్రమాదంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

• నాటి ఎమర్జెన్సీ పరిస్థితులు నేడు పునరావృతం • సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
• రాష్ట్రవ్యాప్తంగా 'ఎమర్జెన్సీ నాడు-నేడు' సదస్సులు

ప్రజాశక్తి- యంత్రాంగం

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా 'ఎమర్జెన్సీ నాడు-నేడు' అనే అంశంపై సిపిఎం గుంటూరు జిల్లా కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అధ్యక్షత వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు పునరావృత్తం అవుతున్నాయని చెప్పారు. రాజకీయంగా పదవిని కాపాడుకోవడం, ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో ప్రజల వ్యతిరేకతను తప్పించుకునేందుకు 1975లో ఎమర్జెన్సీని ఇందిరాగాంధీ విధించారని తెలిపారు. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ, సిపిఎం తప్ప అనేక పార్టీలు అప్పట్లో కేంద్ర ప్రభుత్వానికి

గుంటూరు సదస్సులో ప్రసంగిస్తున్న వి శ్రీనివాసరావు, వేదికపై లక్ష్మణరావు తదితరులు

లొంగిపోయాయని గుర్తు చేశారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కూడా అప్పటి కేంద్ర ప్రభుత్వానికి మద్దతు పలికాయన్నారు. అయితే 50 ఏళ్ల తరువాత ఏమీ ఎరగనట్టుగా ఎమర్జెన్సీ ప్రకటించిన రోజును 'రాజ్యాంగ హత్యాదినం'గా మోడీ ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 నుంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా రాష్ట్రాలకు సంబంధించిన హక్కులు, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ, ప్రభుత్వాన్ని విమర్శిస్తే దేశ ద్రోహం కేసులు పెడుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన ఎన్నికల కమిషన్‌ను సైతం మోడీ తన గుప్పిట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. గత 11 ఏళ్ళుగా ఎన్నికల్లో డబ్బు ప్రభావం విపరీతంగా పెరిగిపోయిందని, వామపక్షాలు తప్ప మిగతా అనేక పార్టీలు ఏదో ఒక రూపంలో ఎన్‌డిఎ కూటమికి దాసోహం అంటున్నాయన్నారు. రాజకీయాలను వ్యాపార సాధనంగా మార్చి వేశారని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తారుమారు చేస్తున్నారని చెప్పారు. వామపక్షాలు తప్ప మిగతా అన్ని పార్టీలు కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా బిజెపికి సహకరిస్తున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రసంగిస్తూ.. వ్యక్తి ఆరాధన పెరిగితే నియంతృత్వం పెరుగుతుందన్నారు. ఇందిరాగాంధీ కూడా ఈ కోవలోనే నియంతగా మారి 1975 జూన్ 25న ఎమర్జెన్సీని విధించారని తెలిపారు. 2014 నుంచి దేశంలో కూడా అప్రకటిత అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయన్నారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, కార్యదర్శివర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ... నేడు మిగతా 7లో



సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాస్వామ్యంలో నియంతలకు చోటు లేదు

- అహంభావంతో ఇందిర ఎమర్జెన్సీ విధించారు
- గత ఐదేళ్లలో అంతకన్నా నియంతృత్వ పాలన
- 'సంవిధాన్ హత్య దివస్' సభలో చంద్రబాబు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

ప్రజాస్వామ్యంలో నియంతలకు చోటు లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి యాభై ఏళ్లయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టిడిపి కూటమి సర్కారు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం 'సంవిధాన్ హత్య దివస్' ను నిర్వహించింది. 'రాజ్యాంగానికి చీకటి రోజు' అని తెలుగులో పేర్కొన్నారు. భారత ప్రభుత్వం- రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భాష, సాంస్కృతిక శాఖ ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా ఏర్పాటు చేశారు. తొలుత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి చంద్రబాబు, మంత్రులు, అధికారులు, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ అప్పటి అరాచక, అప్రజాస్వామిక పాలన నేటికీ మానని గాయంగా మిగిలిందని చెప్పారు. సుప్రీం కోర్టు ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని కొనసాగించవచ్చని చెప్పినా తనకు తిరుగులేదని అహంభావంతో నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించారని అన్నారు.ఎందరో నాయకులను అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టారని చెప్పారు. ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పాలన రాష్ట్రంలో గతంలో ఐదేళ్లు వైసిపి హయాంలో చూశామని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తూ అప్పట్లో ఎమర్జెన్సీ విధించారని అన్నారు.అది దేశానికి చీకటి రోజని, భారత రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను కాలరాశారని, బలవంతంగా కుటుంబ నియంత్రణ చేశారని పేర్కొన్నారు. ఆరు సంవత్సరాల క్రితం ప్రజావేదికను సరిగ్గా ఇదే రోజున కూల్చారని, ప్రజా వేదికను కూల్చి ఆరేళ్లయిన సందర్భంగా 'సంవిధాన్ హత్య దివస్'ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజావేదికను కూల్చి గత ప్రభుత్వం విధ్వంసకర పాలనకు తెరతీసిందన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతలకు, విధ్వంసకారులకు స్థానం లేదని ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా చాటి చెప్పారన్నారు. కూల్చివేతల నేతలను ఇంటికి పంపించి పునర్నిర్మాణ బాధ్యతలను తమ భుజస్కంధాలపై ఉంచారని చెప్పారు. రాష్ట్ర ప్రగతి కోసం పట్టుదలతో, కసితో తమ ప్రభుత్వం పని చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, సీనియర్ ఐఎఎస్ అధికారి అజయ్‌జైన్, డాక్టర్ జి సమరం, ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

ఏడాదికి రెండు పరీక్షలు

- సిబిఎస్ఇ పదిలో 'బెటర్‌మెంట్'

న్యూఢిల్లీ : 2026-27 విద్యా సంవత్సరం నుంచి సిబిఎస్ఇ పదో తరగతి విద్యార్థులకూ బెటర్‌మెంట్ పరీక్ష రాసే అవకాశాన్ని కల్పించారు. ఈ మేరకు ఏడాదికి రెండు సార్లు పరీక్షలు రాసే అవకాశానికి సిబిఎస్ఇ అనుమతించింది. ఈ విషయాన్ని సిబిఎస్ఇ ఛైర్మన్ రాహుల్ సింగ్ బుధవారం విలేకరులకు వెల్లడించారు. ఫిబ్రవరిలో నిర్వహించే మొదటి బోర్డు పరీక్ష విద్యార్థులందరికీ తప్పనిసరిని, తరువాత నిర్వహించే పరీక్ష పూర్తిగా ఐచ్ఛికం, అదనపు పరీక్ష అని తెలిపారు. మొదటి బోర్డు పరీక్షలో ఉత్తీర్ణత సాధించి విద్యార్థులందరికీ కూడా సైన్స్, గణితం, సాంఘిక శాస్త్రం, రెండు భాషా పేపర్లల్లో మూడు సబ్జెక్టుల్లో తమ స్కోరును మెరుగుపర్చడానికి రెండో పరీక్ష రాయడానికి అనుమతి లభిస్తుందని చెప్పారు. జాతీయ విద్యా విధానం 2020 సిఫార్సుకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

బుధవారం సమావేశంలో సిబిఎస్ఇ పరీక్షల కంట్రోలర్ డాక్టర్ సంయమ్ భరద్వాజ్ మాట్లాడుతూ మొదటి పరీక్ష ఫలితాలను ఏప్రిల్ నెలలో ప్రకటిస్తామని, రెండో పరీక్షను మేలో నిర్వహిస్తామని తెలిపారు. అలాగే, మొదటి బోర్డు పరీక్షలో ఒక విద్యార్థి మూడు అంతకంటే ఎక్కువ పరీక్షలకు హాజరుకాకపోతే, రెండో బోర్డు పరీక్షకు అనుమతించరని చెప్పారు. ఇలాంటి విద్యార్థులు తరువాత ఏడాది జరిగే ప్రధాన పరీక్షకు మాత్రమే అర్హులని తెలిపారు.

రాష్ట్రంలో అణచివేత

- వైఫల్యాలను పక్కదారి పట్టించేందుకు కేసులు
- వైసిపి విస్తృత సమావేశంలో వైఎస్ జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కూటమి ఏడాది పాలనలో అణచివేత తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు వైసిపి నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా 'రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో' పేరుతో ఐదు వారాలపాటు కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. వైసిపి రాష్ట్ర విస్తృత సమావేశం బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాల యంలో జరిగింది. ఈ సమావేశానికి ఎంపిలు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లా డుతూ.. ప్రభుత్వంపై అతి తక్కువ సమయంలో వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేయాల్సిన సిఎం తన వైఫల్యాలను కప్పిపుచ్చు కునేందుకు ప్రశ్నించిన వారందరిపై కేసులు పెడుతున్నారని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌తోపాటు విపరీత అణచివేత ధోరణులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. పారదర్శకత లేదని అన్నారు. ఏడాది పాలనలో ప్రతి కుటుంబానికి జరిగిన అన్యాయంపై వైసిపి నాయకులు ప్రజలకు వివరించి చెప్పాలని తెలిపారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని చంద్రబాబు, పవన్‌కల్యాన్ ప్రతిజ్ఞ చేశారని, ఎన్ని నిలబెట్టుకున్నారని ప్రశ్నించారు. జూన్ 2024 నుండి ఇస్తామన్న సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రజలు నిలదీసేలా కార్యకర్తలు వారిని చైతన్య పరచాలని సూచించారు. ప్రభుత్వంపై జరిపే నిరసనలు వేర్వేరు స్థాయిల్లో చేయాలని తెలిపారు. ఐదు వారాల్లో జిల్లా నుండి మండల, గ్రామస్థాయికి నిరసన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నాయకత్వానికి హనీమూన్ పీరియడ్ ముగిసిందని, ఇక నుండి యుద్ధం చేయాల్సిందేనని, దీనికోసం అందరినీ కలుపుకు పోవాలని, ప్రజలకు అందు బాటులో ఉండాలని తెలిపారు. వెన్నుపోటుదినం విజయవంతం అయిందని, అందరికీ అభినందనలు తెలియజేశారు.

పెట్టుబడులకు ప్రోత్సాహకాలు

- ఫిక్కీ సమావేశంలో సిఎం చంద్రబాబు
- ధనికులు, పేదల మధ్య అసమానతలు పోవాలి

2

పి-4 కోసం విదేశాల్లో సలహాదారులు

- సమీక్షలో సిఎం

పిజిసెట్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎస్‌వియు క్యాంపస్

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించిన పిజిసెట్ ఫలితాలను ఇన్‌ఛార్జి విసి సిహెచ్ అప్పారావు, పిజి సెట్ కన్వీనర్ పిసి వెంకటేశ్వర్లు బుధవారం విడుదల చేశారు. 31 సబ్జెక్టులకు జూన్ 9 నుంచి 12 వరకు రోజుకు పది సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. పిజిసెట్-2025 కోసం మొత్తం 25,688 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 21,995 మంది పరీక్ష రాశారు. 19,488 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్‌సి అభ్యర్థులు 5258 మంది పరీక్షలకు హాజరు కాగా 5258 మంది, ఎసిటి అభ్యర్థులు 2260 మంది పరీక్షలకు హాజరు కాగా 2260 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం పరిధిలో 18,220 మంది దరఖాస్తు చేసుకోగా 15,740 మంది పరీక్షకు హాజరై 14005 మంది ఉత్తీర్ణత పొందారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో 6800 మంది దరఖాస్తు చేసుకోగా 5764 మంది పరీక్షలకు హాజరై 5019 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇతర రాష్ట్రాల అభ్యర్థులు 668 మంది దరఖాస్తు చేసుకోగా 491 మంది పరీక్షలకు హాజరై 464 మంది ఉత్తీర్ణత సాధించారు.

అమరావతి మలిదశ భూసమీకరణ ఉపసంహరించుకోవాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిలో మరో 44 వేల ఎకరాల భూములు సమీకరించాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

11 సంవత్సరాల క్రితం సమీకరించిన 34 వేలఎకరాల్లో రాజధాని అమరావతి నిర్మాణం పూర్తి చేయకుండా తలపెట్టిన మరోదశ సమీకరణ రాష్ట్ర అభివృద్ధికి, రాజధానిలో భూములు ఇచ్చిన రైతులు, పేదల ప్రయోజనాలకు దోహదపడకపోగా మరింత హాని చేస్తుందని తెలిపారు. లేనిపోని భ్రమలు కల్పించి విస్తరణ పేరుతో కొత్త గ్రామాల్లో ప్రజలను బలవంతంగా ఒప్పించడం సరైంది కాదని పేర్కొన్నారు. గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, పరిశ్రమల అభివృద్ధి, స్పోర్ట్స్ సిటి ఏర్పాటు కోసం ప్రభుత్వం భూసమీకరణ చేయాలనుకుంటోందని, గన్నవరంలో విమానాశ్రయం ఉండగా రాజధానిలో మరో విమానాశ్రయం పెడతామనడం రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు తప్ప అభివృద్ధికి తోడ్పడదని తెలిపారు. పరిశ్రమలు, విద్య, వైద్య సంస్థలు, స్పోర్ట్స్ ఇతర సౌకర్యాల కల్పనకు నవనగరాల్లోనే ప్రణాళికలు ఉన్నాయని పేర్కొన్నారు. వాటిపై దృష్టి పెట్టకుండా మళ్లీ వేల ఎకరాల భూములు సమీకరించడం వాంఛనీయం కాదని విమర్శించారు.

ఈ పేరుతో ప్రజాధనాన్ని వృథా చేయడం తగదని, పరిశ్రమలు రాష్ట్రమంతా వికేంద్రీకరించాలని, ఇప్పటికే లక్షఎకరాలు రిజర్వులో ఎపిఐఐసి దగ్గర ఉన్నా ఒక్క పరిశ్రమా పెట్టలేదని, పైగా రైతుల భూములను బలవంతంగా గుంజుకుంటున్నారని విమర్శించారు. ఇది వ్యవసాయాన్ని, గ్రామీణ ఆర్థికవ్యవస్థను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించి మలిదశ భూముల సమీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండు చేశారు. 11 ఏళ్లలో రాజధాని నిర్మాణం చేయడంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం, గత ప్రస్తుత రాష్ట్రప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని, పాలనకు అవసరమైన రాజధాని భవనాలు పూర్తి చేయకుండా అమలు కాని భారీ ప్రాజెక్టులు చేపట్టి నష్టం చేశారని తెలిపారు. ఇప్పుడు మరలా అదే తప్పు చేస్తున్నారని, 2019 తర్వాత ఐదు సంవత్సరాలు అష్టకష్టాలు పడ్డ రాజధాని ప్రజలను తిరిగి అస్థిర పాలు చేయొద్దని కోరారు. భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన పేదలకు పూలింగు చట్టం ప్రకారం ప్రయోజనాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, నేటికీ ప్లాట్లు సక్రమంగా ఇవ్వలేదని, సౌకర్యాలూ కల్పించలేదని, కనీసం ఉపాధి కూడా చూపించలేదని విమర్శించారు. ఉచిత విద్య, వైద్యం తదితర హామీలు నెరవేరలేదని, గత హామీలు అమలు చేయకుండా మరలా మలిదశ భూసేకరణకూ అవే వాగ్దానాలు చేస్తున్నారని వివరించారు. ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండు చేశారు.

అంబానీ- అదానీ నయా దోస్తానా

- ఇంధన విక్రయాల్లో కీలక ఒప్పందం

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కుబేరులు ముకేష్ అంబానీ, గౌతం అదానీ కలిసికట్టుగా ఓ వ్యాపారం చేయాలని నిర్ణయించారు. పెట్రోల్, డీజిల్‌తో పాటుగా గ్యాస్ వంటి ఇంధనాలు ఒకే చోట విక్రయించడానికి వీలుగా జియో బిపి, అదానీ గ్రూప్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఎంపిక చేసిన బంకుల్లో రెండు సంస్థలు పరస్పర ఇంధన విక్రయాలు చేపట్టనున్నాయి. అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్‌కు చెందిన ఔట్‌లెట్లలో ఇక నుంచి జియో బిపికి చెందిన పెట్రోల్, డీజిల్ ఇంధనలను విక్రయించనున్నారు. జియో-బిపి బంకుల్లో ఎటిజిఎల్ సిఎన్‌జి లభించనుంది.

ఇరు సంస్థల మధ్య భాగస్వామ్యం వినియోగదారులకు తాము అందించే సేవలు మరింత విస్తృతం కానుందని జియో బిపి ఛైర్మన్ సార్థక్ బెహురియా తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన ఇంధనం అందించడమే తమ ఉమ్మడి లక్ష్యమని ఎటిజిఎల్ సిఇఒ సరేష్ పి మంగ్లానీ పేర్కొన్నారు. ఎటిజిఎల్‌కు దేశంలో 650 పైగా సిఎన్‌జి స్టేషన్లు ఉన్నాయి. జియో బిపికి 2,000 పైగా బంకులు ఉన్నాయి. ఇకపై వీటిలో ఇరు సంస్థల ఉత్పత్తులు పరస్పరం లభించనున్నాయి. కాగా.. ఇది భారత వ్యాపార సామ్రాజ్యంలో అత్యంత కీలక ఒప్పందంగా నిలిచిపోనుందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

టీకాలకు దూరంగా 14 లక్షల మంది చిన్నారులు 7

రాజ్యాంగంపై బిజెపి వంచన 7

- దేశంలో ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ అమలు
- ఎమర్జెన్సీపై బిజెపి వ్యాఖ్యలను తప్పుబట్టిన మల్లికార్జున్ ఖర్గే

అణు కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి 7

- స్పష్టం చేసిన : ఇరాన్
- నష్టం తీవ్రమే : ట్రంప్
- పూర్తి అంచనాలు వస్తే కానీ చెప్పలేమన్న ఇంటెలిజెన్స్ వర్గాలు
- అణు కార్యక్రమం వెనకబడుతుందని అంచనా

'ఉక్కు'లో కీలక యూనిట్ల ప్రై'వేటు'

- ఆసక్తి గల సంస్థల కోసం ఇఒఐ నోటీసు
- బడా సంస్థల ప్రవేశానికి కేంద్రం నిర్ణయం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ప్రభుత్వాల తీరు మారడం లేదు. ఒకొక్క విభాగాన్ని ప్రయివేటు కాంట్రాక్టర్ల చేతుల్లో పెట్టేస్తూ స్టీల్‌ప్లాంట్ మొత్తాన్ని మొండి గోడలతో నిలబెట్టే కుట్రలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. ప్రయివేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా నాలుగున్నరేళ్లుగా ఉక్కు కార్మికులు, ఉద్యోగులు, ఈ ప్రాంత ప్రజలు పోరాడుతున్నా కార్మిక వ్యతిరేక చర్యలకే యాజమాన్యాన్ని కేంద్రం పురిగొల్పుతుంది.

తాజాగా ఈనెల 22న స్టీల్‌ప్లాంట్‌లో సింటర్ ప్లాంట్‌లోని మూడు విభాగాల్లో ఒకటి, రా మెటీరియల్ హేండ్లింగ్ ప్లాంట్ (ఆర్ఎంహెచ్‌పి)లపైనా ప్రయివేటు కాంట్రాక్టర్ల ప్రవేశానికి బిడ్‌లను స్టీల్ యాజమాన్యం ఆహ్వానించింది. జులై పది లోగా రా మెటీరియల్ హేండ్లింగ్ ప్లాంట్‌కు, జులై 11లోగా సింటర్ ప్లాంట్‌కు ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ (ఇఒఐ) బిడ్డర్లను ఆహ్వానిస్తూ ఆసక్తి తెలియజేయాలని ఆర్ఐఎన్ఎల్ (స్టీల్ యాజమాన్యం) 32 పేజీల నోటీసును విడుదల చేసింది.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2021 జనవరిలో తీసుకున్న వంద శాతం వైజాగ్ స్టీల్‌ప్లాంట్ వ్యూహాత్మక అమ్మకం, లేదా ప్రయివేటీకరణ కోసం చేసిన నిర్ణయం ప్రకారమే రాష్ట్రంలోని టిడిపి సారథ్యంలోని 'కూటమి' ప్రభుత్వం, ప్లాంట్ యాజమాన్యం నడుచుకుంటున్నాయి. గతంలో గంగవరం పోర్టుపై ఆధారపడి 40 రోజులకు పైగా స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిని (రా మెటీరియల్ గంగవరంలో దిగ్బంధించడం వల్ల) నిలిపేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రయివేట్ వ్యక్తుల పెత్తనం ఉంటే ఏం జరగాలో అదే జరిగింది. ప్లాంట్‌లోని టోటల్ మెయింటెనెన్స్ కాంట్రాక్టు (టిఎంసి) పేరుతో ప్రయివేటు కాంట్రాక్టర్ల ప్రవేశానికి రెండేళ్ల క్రితమే యాజమాన్యం తీసుకున్న నిర్ణయం ఉత్పత్తిని దెబ్బతీసిన అనుభవం ఉన్నా తాజాగా ఆపరేషన్, మెయింటెనెన్స్, క్లీనింగ్ అంతా సింటర్ ప్లాంట్‌లో మూడు విభాగాల్లో ఒక విభాగాన్ని (200 మంది కార్మికులున్నారు) ఇచ్చేసే నిర్ణయం చేశారు. క్రమంగా మిగతావాటిని ప్రయివేటు బిడ్డర్ల ప్రవేశానికి వదిలేసే అవకాశాలున్నాయి. సింటర్ ప్లాంట్‌కు 'ఉక్కు మెటల్' సకాలంలో అందిస్తేనే ఉత్పత్తి సాధ్యం. ప్రయివేటు వ్యక్తుల నిర్లక్ష్యం ప్లాంట్‌లో కళ్లకు కనిపిస్తున్నా యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల కార్మికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. సింటర్ ప్లాంట్‌కు మెటీరియల్ (మెటల్) అందించలేకపోతే బ్లాస్ట్ ఫర్నేస్ (బిఎఫ్) ఆగిపోవాల్సిందే. సింటర్ క్వాలిటీ తగ్గితే బ్రాండ్ ఇమేజ్ కూడా దెబ్బతింటుందని కార్మిక సంఘాలు వాపోతున్నాయి. సింటర్ ప్లాంట్‌లోకి ఐరన్ ఓర్, డస్ట్‌తో కలిపి మెటల్‌ను తీర్చిదిద్దుతారు. గతంలో బయట నుంచి నాసిరకం కోల్‌ను ఉక్కు సిఎండి కొనడం వల్ల అతను సస్పెండ్ అయిపోయిన పరిస్థితి ఉంది.

రా మెటీరియల్ హాండ్లింగ్ ప్లాంట్‌ను కూడా ప్రయివేటుకిచ్చేయాలని ఇఒఐ పిలిచారు. ప్లాంట్‌లోకి రా మెటీరియల్‌ను కన్వేయర్ల ద్వారా పంపిస్తారు. ఇక్కడ 400 మంది పనిచేస్తున్నారు. దీనంతటినీ ప్రయివేటుకివ్వాలని తాజా ఇఒఐ సారాంశం. ఇప్పటికే ఈ విభాగానికి సమయానికి మెటీరియల్ అందడం లేదు. ప్రయివేటు వారు ఎలా ఇస్తారు. ఆస్ట్రేలియా నుంచి కోక్ గానీ, బైలదిల్లా కిరండోల్ నుంచి అలాగే సముద్ర మార్గం, రైలు మార్గం, రైల్వే రేకులు, గంగవరం పోర్టు ద్వారా వచ్చే రా మెటీరియల్ అంతా ఆర్ఎంహెచ్‌కి రావాలి. దీంతో ఇది ప్లాంట్‌లో కీలక గుండెకాయలాంటి యూనిట్‌గా వెలుగొందుతోంది. ప్రయివేటీకరణ వేగవంతం చేసే క్రమంలో కేంద్ర నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతోంది. గతంలో టిఎంసి పేరుతో కాంట్రాక్టుకిచ్చేశారు. ఇది విఫలమైందని యాజమాన్యమే ఒక పక్క చెబుతోంది. తాజాగా పై రెండు విభాగాల్లో చిన్న చిన్న కాంట్రాక్టులు తీసేసి పెద్ద పెద్ద బడా కాంట్రాక్టర్లకు ఇచ్చేయడం, ఉద్యోగులను ఇంటికి పంపించేసి బడా కాంట్రాక్టర్లకు లాభం చేయడం తప్ప మరొకటి కాదు.

మిగిలేది స్టీల్‌ప్లాంట్ బోర్డు మాత్రమే ?

ప్లాంట్ సిబ్బంది, యూనిట్లపై వేటు వేస్తే మిగిలేది ఆర్ఐఎన్ఎల్ బోర్డు మాత్రమే. తాజాగా 1000 మందికి పైగా కొత్త కాంట్రాక్టు వర్కర్లను ప్లాంట్‌లోకి తీసుకున్నారు. ఒకపక్క ఇప్పటికే కార్మికులు ఎక్కువ మంది ఉన్నారని తగ్గించాలని చెబుతూ 1200 మంది ఉద్యోగులకు విఆర్ఎస్ ఇచ్చారు. కాంట్రాక్టు వర్కర్లను 3500 మందిని తొలగించారు. మరి కొత్తవారిని తీసుకోవడంలో నిగూడార్థం ఏమిటి? అన్నది టిడిపి కూటమి పెద్దలే చెప్పాలి. ఈ నెల 27న ప్లాంట్‌లోని మూడవ బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించేందుకు ఢిల్లీ నుంచి స్టీల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పాండ్రిక్ హాజరవుతున్నారు. ఒక పక్క ఉక్కులో విభాగాలను తొలచేస్తూ ఉత్పత్తి ఎలా చేస్తారన్న ప్రశ్న ఉదయిస్తోంది.

ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం

- ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు
- స్వచ్ఛాంధ్రకు ద్రోహం చేసినట్లే : వి శ్రీనివాసరావు
- మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ (వాటర్, పార్కు, మెకానిక్, స్ట్రీట్ లైటింగ్, టౌన్‌ప్లానింగ్) కార్మికుల నిరవధిక సమ్మె బుధవారం ప్రారంభమైంది. సమ్మెలో భాగంగా విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. విజయవాడ నగరంతోపాటు విజయవాడ రూరల్, నందిగామ, కొండపల్లి, ఏలూరు తదితర ప్రాంతాల నుంచి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చారు. తొలి రోజు సమ్మెను విజయవంతం చేశారు. నగరంలోని పారిశుధ్య కార్మికులు పాల్గొని ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జిఒ నెంబర్ 36 ప్రకారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనాలు రూ.21 వేలు, రూ.24,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలు, ఐఆర్ పాలసీ అమలు చేయకుండా కార్మికులను ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం సాను కూలంగా స్పందించి పరిష్కరించకపోతే జూలై 4న 'చలో విజయవాడ' కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.



విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగిన ధర్నాలో నాయకులు కె.ఉమామహేశ్వరరావు, వి.శ్రీనివాసరావు, డి.కాశీనాథ్, ఎన్‌సిహెచ్.శ్రీనివాసరావు తదితరులు

హామీలను విస్మరిస్తే స్వచ్ఛాంధ్రకు ద్రోహం చేసినట్లే - దళిత్ శోషణ్ ముక్తి మంచ్ జాతీయ కన్వీనర్ వి.శ్రీనివాసరావు

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు దళిత్ శోషణ్ ముక్తి మంచ్ జాతీయ కన్వీనర్ వి.శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే స్వచ్ఛాంధ్రకు ద్రోహం చేసినట్లేనని అన్నారు. నగరాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని కేంద్రంలో మోడీ, స్వచ్ఛాంధ్ర విజయవంతమైందని రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నాయని, దీనిలో కార్మికుల శ్రమ ఎంతో ఇమిడి ఉందని పేర్కొన్నారు. అటువంటి కార్మికులకు వేతనాలు, సంక్షేమ పథకాలు అమలు చేయకుండా వారి కడుపులు మాడ్చడమంటే స్వచ్ఛాంధ్రకు అన్యాయం చేయడమేనని తెలిపారు. తక్షణమే ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ శ్రీనివాస్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశ వ్యాప్తంగా జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో వైద్యారోగ్యశాఖలోని రెగ్యులర్ ఉద్యోగులు, హెల్త్ సెక్రటరీలు, వివిధ విభాగాల కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ఆప్కాస్, ఏజెన్సీల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొననున్నట్లు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (యుఎంహెచ్ఇయు) రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబుకు సమ్మె నోటీసులు బుధవారం యూనియన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్షులు కె జగన్మోహనరావు, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను నోటీసులో పేర్కొన్నారు.

క్రీడాకారిణులను వేధించిన కోచ్ అరెస్టు

- 14 రోజుల రిమాండ్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఏలూరులో శాయ్ ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారిణులపై లైంగిక వేధింపులకు పాల్పడిన అథ్లెటిక్స్ కోచ్ వినాయక ప్రసాద్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. కొద్ది రోజుల క్రితం కోచ్ వినాయక ప్రసాద్‌పై క్రీడాకారిణులు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం వినాయక ప్రసాద్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు.

స్టీల్‌ప్లాంట్ విభాగాలను ప్రయివేటుకు అప్పగించడం దుర్మార్గం : సిఐటియు

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో రెండు కీలక విభాగాలను ప్రయివేటుకు అప్పగించడం దుర్మార్గమని సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్ తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారంనాటికి 1595వ రోజుకు చేరాయి. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) కార్యకర్తలు, నాయకులు వర్షంలో గొడుగులు పట్టుకొని దీక్షల్లో కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు కీలక విభాగాలను ప్రయివేటు వారికి అప్పగించడం ద్వారా స్టీల్ ఉత్పత్తికి తీవ్ర అంతరాయంతోపాటు ఖర్చు కూడా అధికమై నష్టాలకు దారితీస్తుందన్నారు. స్టీల్‌ప్లాంటును రక్షిస్తామని గద్దెనెక్కిన పాలకులు దానిని విస్మరించి ప్రయివేటీకరణకు సహకరిస్తున్నారని విమర్శించారు. గడచిన నాలుగేళ్ళుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులపై తీవ్ర నిర్బంధాన్ని, ఆంక్షలు విధించడం సరికాదన్నారు. నిరసన క్రమంలో ఉత్పత్తికి అంతరాయాలు గానీ, శాంతి భద్రతల సమస్యనుగానీ స్టీల్ కార్మిక వర్గం చేయలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గతంలో ఈ పోరాటానికి మద్దతు ఇస్తామని స్పష్టం చేసిన పాలకులు ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

పెట్టుబడులకు ప్రోత్సాహకాలు

- ఫిక్కీ సమావేశంలో సిఎం చంద్రబాబు
- ధనికులు, పేదల మధ్య అసమానతలు పోవాలి
- గత ఐదేళ్ల భూతం మళ్లీ రాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే ఎక్కువ ప్రోత్సాహకాలిస్తామని పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశం బుధవారం విజయవాడలో జరిగింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పాలసీ మేకర్‌గా పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందివ్వడమే తన బాధ్యతని తెలిపారు. పేదలకు, ధనవంతులకు మధ్య అంతరాలను తొలగించాలని సూచించారు. గత ఐదేళ్ల పాలనను పెట్టుబడిదారులు మర్చిపోవాలని, ఆ భూతం మళ్లీ రాదని అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పనిచేస్తోందని వివరించారు. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పితే ఎక్కువ ప్రోత్సాహకాలిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో పెట్టుబడులు పెట్టాలని, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, హైటెక్ ఇండస్ట్రీ, ఏరోస్పేస్ రంగాలకు అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు గూగుల్ వంటి సంస్థలు రానున్నాయన్నారు. విశాఖ కేంద్రంగా విశాఖ-సింగపూర్ మధ్య సీ కేబుల్ వేస్తున్నారని తెలిపారు. అమరావతి చుట్టుపక్కల ఎఐ, క్వాంటం వ్యాలీ, ఇన్నోవేషన్స్ వంటి సంస్థలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. పెట్టుబడుల ద్వారా సంపద సృష్టిస్తే దాన్ని సంక్షేమానికి వినియోగిస్తామని సిఎం అన్నారు. ఒకప్పుడు ఐటితో అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు డేటాతో సంపద సృష్టి జరుగుతోందని అన్నారు. టెక్నాలజీతో అన్ని రంగాల్లోనూ ముందడుగు వేయొచ్చని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎపిని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. నవంబర్ నాటికి పూర్తిస్థాయిలో ఆధార్ అథంటికేషన్ చేపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని కుటుంబాలను జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. 50 అంశాల్లో డేటాను ఉంచుకునేలా ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పారిశ్రామికవేత్తలు, ధనవంతులు ముందుకు రావాలని కోరారు. డిజిటల్ కరెన్సీ రావాలని, రూ.500 నోట్లు రద్దు చేయాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నికల్లో డబ్బు పంపిణీ ఎక్కువగా ఉందని, రాజకీయాలు కలుషితం అవుతున్నాయని పేర్కొన్నారు. దీని ప్రభావం అన్ని వ్యవస్థలమీద పడుతుందన్నారు. అనంతరం పారిశ్రామికవేత్తలతో సిఎం చంద్రబాబు కొద్దిసేపు మాట్లాడారు. ఒలింపిక్స్ నిర్వహించాలనే కోరిక ఇప్పటి వరకూ నెరవేరలేదని, మోడీ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపుతోందని తెలిపారు.

సిఎంతో నాస్కామ్ ప్రతినిధుల భేటీ

ఐటి, సేవల రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను వినియోగించుకునేందుకు, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని నాస్కామ్ ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. బుధవారం ఉండవల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో సిఎంను నాస్కామ్ ప్రతినిధులు కలిశారు. బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు నూతన సాంకేతికతను అందించేందుకు నాస్కామ్ ప్రతినిధులు ఆసక్తి చూపించారు. ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని డేటా రూపొందించామని, దీని ఆధారంగా సేవలు విస్తృతం చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆప్కో ఉద్యోగులకు 2022 పిఆర్‌సి అమలు

- పాలకవర్గం నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆప్కో ఉద్యోగులకు 2022 పిఆర్‌సిని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గం నిర్ణయించింది. సంస్థ ఛైర్మన్, చేనేత, జౌళిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా అధ్యక్షతన పాలక మండలి సమావేశం విజయవాడలోని ఆప్కో కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ.. ఆప్కో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంస్థ ఉన్నతికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తూనే, మరోవైపు ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పిఆర్‌సి అమలు నిర్ణయం వల్ల ఆప్కో శాశ్వత ఉద్యోగులు లబ్ధిపొందుతారన్నారు. మరోవైపు ఉద్యోగుల సంపాదిత సెలవులో ప్రతియేటా 15 రోజుల సెలవును నగదుగా మార్చుకునేందుకు సైతం పాలక మండలి ఆమోదం తెలిపిందన్నారు. ఈ సమావేశంలో చేనేత జౌళిశాఖ కమిషనర్ జి రేఖారాణి, ఆప్కో ఎమ్‌డి విశ్వ మనోహర్, డైరెక్టర్లుగా ఉన్న నాబార్డు ఎజిఎం మిలింద్ చౌసల్కర్, ఆప్కాబ్ సిజిఎం నర్రా వెంకటరత్నం, ఎన్‌సిడిసి రీజినల్ డైరెక్టర్ స్నేహన్న గోస్వామి, వర్చువల్‌గా పరిశ్రమలశాఖ ఉపకార్యదర్శి వీర విజయకుమారి పాల్గొన్నారు.

వేతనాలు పెంచండి

- విఆర్ఎల ఆందోళనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

వేతనాలు పెంచాలంటూ విఆర్ఎ (గ్రామ రెవెన్యూ సహాయకులు)లు ఆందోళనకు దిగారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యాన బుధవారం పలు జిల్లాల్లో ధర్నాలు, ర్యాలీలు చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, నామినీగా పని చేస్తున్న వారిని విఆర్ఎలుగా గుర్తించాలని, నైట్ వాచ్‌మెన్, అటెండర్ పోస్టులు విఆర్ఎలతో భర్తీ చేయాలని, ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలని కోరారు. విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం విశాఖ కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్లారు. కలెక్టరేట్‌లో డిఆర్ఒ బిహెచ్ భవానీశంకర్‌కు వినతి పత్రం అందించారు. శ్రీకాకుళం కలెక్టరేట్ వరకు ర్యాలీగా చేరుకొని నిరసన తెలిపారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టరేట్‌ల వద్ద విఆర్ఎలు ధర్నా చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో ధర్నాలు నిర్వహించారు. న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు.

పి-4 కోసం విదేశాల్లో సలహాదారులు

- సమీక్షలో సిఎం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పేదరిక నిర్మూలన కోసం పి-4 ను మరింత వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రణాళిక శాఖ అధికారులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి-4 కోసం విదేశాల నుంచి కూడా ప్రముఖులను ఆకర్షించాలని సూచించారు. దీనిలో భాగంగా విదేశాల్లో కూడా సలహాదారులను నియమించాలని నిర్ణయించినట్లు చెప్పారు. సమాజంలో ఎంతో మంది వ్యక్తులు, సంస్థలు పేదలకు సాయం చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని, అటువంటి వారందరికీ పి-4ను వేదికగా మార్చాలని చంద్రబాబు సూచించారు. మార్గదర్శకులుగా ఉండాలనుకునేవారిని సంప్రదించాలని, వారిని బంగారు కుటుంబాలతో అనుసంధానం చేసేందుకు మరింత దృష్టి సారించాలని నిర్దేశించారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక కాల్ సెంటర్‌ను కూడా సిద్ధం చేసినట్లు చెప్పారు. మార్గదర్శకులకు సరైన సమాచారాన్ని అందించేందుకు, సలహాలను ఇచ్చేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేయాలని s అధికారులకు సూచించారు. మార్గదర్శకులను బంగారు కుటుంబాలకు అనుసంధానం చేసిన తరువాత ఆ కుటుంబాల గత, ప్రస్తుత పరిస్థితిని అంచనా వేసేందుకు సర్వే కూడా నిర్వహించాలని సూచించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐ, ఇతర సెలబ్రిటీలకు పి-4పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని చంద్రబాబు సూచించారు . ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇప్పటివరకు 19,15,771 బంగారు కుటుంబాలను గుర్తించగా, అందులో 87,395 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

వందమందికి ప్రత్యేక ఆహ్వానం

పి-4ను విజయవంతం చేసేందుకు వంద అత్యుత్తమ కంపెనీలతో స్వయంగా తానే మాట్లాడనున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఆ సంస్థల సిఇఓలు, సిఓఓలు, ఎండి, ఛైర్మన్లతో మాట్లాడతానని చెప్పారు. అలాగే దేశంలో, విదేశాల్లో ఉన్న తెలుగువారితో కూడా స్వయంగా మాట్లాడతానని, వారిని మార్గదర్శకులుగా రావాలంటూ ఆహ్వానిస్తానని కూడా చెప్పారు. దారిద్ర్య రహిత, పి-4 విధానాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు రూపొందించిన లోగోలను ఆయన పరిశీలించారు. మార్చి 30వ తేదీని పి-4 వార్షికోత్సవంగా నిర్వహించనున్నట్లు కూడా చెప్పారు. ఈ సమీక్షలో ప్రణాళిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

వైస్ ఛైర్మన్‌గా కుటుంబరావు

స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్‌గా సి.కుటుంబరావును నియమిస్తూ ప్రణాళిక శాఖ ఉత్తర్వులు జారీచేసింది. అలాగే ఇప్పటివరకు స్మార్ట్ స్వర్ణాంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌గా ఉన్న పేరును స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్‌గా మారుస్తూ మరో ఉత్తర్వులను కూడా జారీ చేశారు. ఈ ఫౌండేషన్ విధి విధానాలను కూడా ఉత్తర్వుల్లో పొందుపరిచారు. ఈ ఫౌండేషన్‌కు ముఖ్యమంత్రి అధ్యక్షునిగా వ్యవహరిస్తారు. కార్యనిర్వాహక ఉపాధ్యక్షునిగా ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి, సభ్యులుగా ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, మానవ వనరులు, పరిశ్రమలు, గృహనిర్మాణ, వైద్య ఆరోగ్యశాఖ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రులతోపాటు, ఆయా శాఖల అధికారులు కూడా ఉంటారు. అలాగే ఫౌండేషన్‌కు కార్యనిర్వాహక కమిటీ, జిల్లా కమిటీ, నియోజకవర్గాల కమిటీలను కూడా ఉత్తర్వుల్లో ప్రకటించారు. ఈ ఫౌండేషన్‌కు నిధులను విరాళాలు, సిఎస్ఆర్ నిధుల సహకారంతో సమీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఫౌండేషన్ నిర్వహణకు వివిధ స్థాయిల్లో 15 మందిని నియమించనున్నట్లు కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సంస్థ రద్దయితే

ఫౌండేషన్ ఏర్పాటు సమయంలోనే ఆ సంస్థ భవిష్యత్తులో రద్దయితే వాటి ఆస్తులు, నిధులను ఇతర సంస్థలకు బదలాయించాలన్న క్లాజ్‌ను కూడా మార్గదర్శకాల్లో చేర్చారు. ఫౌండేషన్ కార్యక్రమాల తరహా విధానాలే అమలు చేసే సంస్థలకు ఇవి బదలాయింపు ఉంటుందని పేర్కొనడం గమనార్హం.

వివాహిత గొంతు కోసిన ఉన్మాది

ప్రజాశక్తి - భీమవరం టౌన్ (పశ్చిమగోదావరి జిల్లా)

తనతో పెళ్లికి నిరాకరిస్తుందని ఒక వివాహిత గొంతును బ్లేడ్‌తో కోసి గాయపర్చిన సంఘటన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన వివాహిత కొంతకాలంగా భీమవరంలోని ఒక వాణిజ్య ఏజెన్సీలో పని చేస్తున్నారు. అదే ఏజెన్సీలో పోలిశెట్టి హేమంత్ కూడా విధులు నిర్వహిస్తున్నారు. వివాహితను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకోవాలని హేమంత్ తరచూ ఆమెను వేధిస్తున్నాడు. తనకు వివాహమైందని చెప్పినా వినకుండా ఆమె వెంట పడేవాడు. ఈ క్రమంలో వివాహిత ఇంటికి హేమంత్ వెళ్లి మరోసారి పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చారు. దానికి ఆమె నిరాకరించడంతో బ్లేడ్‌తో గొంతుపైనా, చేతిపైనా కోశాడు. వివాహిత కేకలు వేయడంతో హేమంత్ అక్కడి నుంచి పరారయ్యాడు. స్థానికులు ఆమెను హుటాహుటీన భీమవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'క్వాంటం' గ్లోబల్ కేంద్రంగా అమరావతి

- ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

క్వాంటం టెక్నాలజీని అత్యంత వేగంగా అందిపుచ్చుకునే తొలి రాష్ట్రంగా రాష్ట్ర తయారవుతుందని ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్.ప్రద్యుమ్న తెలిపారు. క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అమరావతిని మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా 2026 నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో బుధవారం విజయవాడలో టిసిఎస్, ఐబిఎం వంటి ప్రముఖ సంస్థల నిపుణులతో కర్టెన్‌రైజర్ వర్కుషాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ.. సమీప భవిష్యత్‌లో ఊహించనంత వేగంగా క్వాంటం టెక్నాలజీ జనజీవితంలో వచ్చేస్తుందని, కచ్చితత్వంతో వేగంగా ఫలితాలను అందిస్తుందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా చాలా సంస్థలు అత్యంత భద్రమైన క్వాంటం క్రిప్టోగ్రఫీకి మారుతున్నాయని వివరించారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, రక్షణ రంగం, వైద్యారోగ్యం, విద్య రంగాల్లో ఈ టెక్నాలజీ వినియోగంలోకి వచ్చేస్తోందని పేర్కొన్నారు. నెలలు, సంవత్సరాలపాటు పట్టే పరిశోధనా సమయం నిమిషాలు, గంటల్లోకి వచ్చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో ఎక్కువమంది యువత ఐటి నిపుణులుగా ఉన్నందున ఈ టెక్నాలజీని అందిపుచ్చుకునే సత్తా రాష్ట్రానికి ఉందని పేర్కొన్నారు. క్వాంటం వ్యాలీ ఏర్పాటులో దేశం మొత్తం ఎపి, అందులోనూ అమరావతివైపు చూస్తోందని పేర్కొన్నారు. వర్కుషాపునకు అధ్యక్షత వహించిన ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ.. ఈ నెల 30న క్వాంటం టెక్నాలజీపై విజయవాడలో జాతీయస్థాయి వర్కుషాపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వర్కుషాపులో ఐబిఎం, టిసిఎస్, అమెరికన్ కాన్సులేట్ ప్రతినిధులు, నీతి అయోగ్ సహా వివిధ ట్రిపుల్ ఐటి నుండి ప్రొఫెసర్లు, నిపుణులు గ్లోబల్ లీడర్లు హాజరవుతారని అన్నారు. టిసిఎస్ సలహాదారు, నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు ప్రొఫెసర్ అనిల్ ప్రభాకర్ మాట్లాడుతూ.. అన్ని రంగాల్లోనూ క్వాంటం టెక్నాలజీ ఊహించలేనంత ప్రయోజనకారిగా ఉంటుందని పేర్కొన్నారు. ఐబిఎం డైరెక్టర్ అమిత్ సింఘీ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఈ రంగంలో పెట్టుబడులు అనూహ్యంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రాజధాని అమరావతితో క్వాంట్ వ్యాలీ పార్కు ఏర్పాటు ఓ కీలకపరిణామమని తెలిపారు. ఎల్‌టిఐమైండ్‌ట్రీ లీడ్ విజయరావు మాట్లాడుతూ.. లాజిస్టిక్, సప్లయిచైన్, రిస్క్ ఎనాలసిస్, వాతావరణ మార్పులు, క్రిప్టోగ్రఫీ ఆప్టిమైజేషన్ వంటి అంశాలకు క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ విస్తరిస్తోందని పేర్కొన్నారు.

భూ సమీకరణ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ అవసరాలు, ప్రాజెక్టులు, పరిశ్రమల కోసం 2013 భూసేకరణ చట్టం ఉండగా, భూ సమీకరణ చేయడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పేర్కొంది. భూమి కోల్పోయిన సన్నా, చిన్నకారు రైతులకు, భూమిపై ఆధారపడి జీవించే వ్యవసాయ కార్మికులకు సరైన నష్టపరిహారం ఇవ్వకుండా, పునరావాసం ఎగ్గొట్టేందుకే భూ సమీకరణ (ల్యాండ్ పూలింగ్) అని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ సంస్థగా మారి రూ.వేల కోట్ల ప్రజల సొమ్ము దోచుకోవడానికే ఈ విధానాన్ని అనుసరిస్తుందన్నారు. రైతులతోపాటు భూమిపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, ఇతర పేదలకు పునరావాసం, పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గ సమావేశంలో భూ సమీకరణ చేసిన చోట వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.5 వేలు చొప్పున పదేళ్ల పాటు ఇస్తామని ప్రకటించిందని, పెరిగిన ధరలు, మార్కెట్ రేట్లు, భూమి విలువ, జీవన వ్యయాన్ని బట్టి నెలకు రూ.10 వేలు చెల్లించాలని డిమాండ్ చేసింది. కుటుంబంలో 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులను యూనిట్‌గా భావించి ఈ మొత్తాన్ని చెల్లించాలని పేర్కొన్నారు. సోలార్ ప్రాజెక్టుల కోసం భూములు సేకరించిన చోట రైతులతోపాటు వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.30 వేలు ఉపాధి కోసం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దళితులు, ఇతర పేదలకు ఉన్న అసైన్డ్ భూములు తీసుకున్న సమయంలో చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడులను ఖండించాలి

- వామపక్ష పార్టీల పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో ఇతర దేశాలపై దాడులకు దిగుతున్నాయని, ఆధిపత్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని వామపక్ష పార్టీలు పేర్కొన్నాయి. ఇజ్రాయిల్, అమెరికా దాడులను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీలు విజయవాడలోని ధర్నా చౌక్‌లో నిరసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించాయి. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పోయిన అమెరికా ఆధిపత్యాన్ని రాబట్టుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారని, అమెరికా, ఇజ్రాయిల్ తప్ప ప్రపంచంలో ఇతర ఏ దేశం అణుశక్తిని కలిగి ఉండకూడదనే దుర్మార్గమైన విధానంతో వ్యవహరిస్తోందన్నారు. ఇరాన్ ఎటువంటి అణ్వాయుధాలను తయారుచేయడం లేదని ప్రకటించిందని, అణ్వాయుధ నిరోధక ఒప్పందంపై సంతకం చేసిందన్నారు. అమెరికా గూఢాచార వ్యవస్థలు ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేస్తుందని చెప్పదలేదన్నారు. అయినప్పటికీ ఇరాన్‌పై అమెరికా దాడులు చేసి అనేక మందిని పొట్టనబెట్టుకున్నారని తెలిపారు. ఏడాది కాలంగా పాలస్తీనాపై దాడులు చేస్తున్నారని, ఇందుకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు నిరసనలు చేసినట్లు చెప్పారు. మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమెరికా, ఇజ్రాయిల్‌కు కొమ్ముకాస్తున్నదే తప్ప ఇరాన్‌పై దాడిని ఖండించలేదని, తప్పని చెప్పలేదన్నారు. దేశానికి అవసరమైన చమురు ఉత్పత్తులను ఇరాన్ నుండి దిగుమతి చేసుకోవడం వల్లే పెట్రోల్, డీజిల్ ధరలు పెద్దగా పెరగకుండా అదుపులో ఉన్నాయన్నారు. ఈ దిగుమతులు ఆగిపోతే మన ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమవుతుందని తెలిపారు. ఢిల్లీలోని ఇజ్రాయిల్ రాయబార కార్యాలయం వద్ద విద్యార్థుల నిరసన తెలియజేస్తే, వారిని అరెస్టు చేసి అర్ధరాత్రి వరకూ స్టేషన్‌లో ఉంచినట్లు చెప్పారు. అమెరికా ఆయుధ వ్యాపారం చేసుకోవడానికి అన్ని దేశాల మధ్య ఘర్షణ వాతావరణాన్ని కల్పిస్తుందని చెప్పారు. సీజ్‌ఫైర్ జరిగినప్పటికీ ప్రపంచ శాంతి కోసం, యుద్ధోన్మాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజలను కూడగట్టాలని, మోడీపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. సీజ్ ఫైర్ ప్రకటించినా గాజాపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోనూ టిడిపి, జనసేన, వైసిపి యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ముందుకు రావాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. పాలస్తీనా ప్రజలపై మారణ హోమాన్ని ఇజ్రాయిల్, అమెరికా జరుపుతున్నాయని, పాలస్తీనాపై దాడులకు అమెరికా దుర్మార్గపూరిత వైఖరే కారణమన్నారు. ఇరాన్‌పైనా అమెరికానే యుద్ధం చేయించి, మధ్యవర్తిత్వం నిర్వహించినట్లుగా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఈ దాడులను దేశ ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లాడుతూ.. అమెరికా ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేందుకే ఈ యుద్ధాలను చేపట్టిందన్నారు. ఇరాన్ చమురుపై కన్నేసిన అమెరికా ఈ చర్యలకు పాల్పడుతుందని తెలిపారు.

సిపిఐ ఎంఎల్ నాయకులు జాస్తి ప్రసాద్ మాట్లాడుతూ.. సామ్రాజ్యవాద వికృత రూపానికి ఇది నిదర్శనమన్నారు. జల సంధిని మూసేస్తే పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరుగుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఎంసిపిఐ నాయకులు ఖాదర్ బాషా, ఎస్‌యుసిఐ నాయకులు అమర్‌నాథ్, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు హరనాథ్ తదితరులు ఈ సందర్భంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ నగర అధ్యక్షులు జి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, వి ఉమామహేశ్వరరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్ర మాల్యాద్రి, సూర్యారావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పోలారి, ఇతర వామపక్ష పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, చిత్రంలో రామకృష్ణ తదితరులు

అనధికార వడ్డీ వ్యాపారులపై చర్యలు

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి డిమాండ్

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్ (అన్నమయ్య జిల్లా)

రాష్ట్రంలో విచ్చలవిడిగా మారిన అనధికార వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని, వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లో చిక్కుకున్న మహిళలకు రక్షణ కల్పించాలని అఖిల భారత మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి రమాదేవి డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో వడ్డీ వ్యాపారస్థుడైన మాజీ సైనికుడి వేధింపులకు తాళలేక బాధితురాలు మంగళవారం మీడియా ముందుకు వచ్చి తన బాధను చెప్పుకొచ్చింది. ఈ సంఘటనపై బాధితురాలును బుధవారం రమాదేవి పరామర్శించారు. ఆమెకు జరిగిన అన్యాయంపై ఆరా తీశారు. అనంతరం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బాధితురాలితో పాటు ఐద్వా రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. రమాదేవి మాట్లాడుతూ.. మదనపల్లెలో గౌరీ అనే మహిళకు స్థానికంగా ఉంటున్న మాజీ సైనికుడు ఏకాంబరరెడ్డి, ఆదివేని ఆనంద్, అతని భార్య మంజుల, బండి హరినాథ్ తక్కువ మొత్తంలో డబ్బులు ఇచ్చినప్పటికీ వడ్డీ రూపంలో అధికంగా వసూలు చేశారన్నారు. అసలు తీర్చేసినా ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధించడం, డబ్బులు కట్టలేని పక్షంలో వ్యభిచారం చేసి మా డబ్బులు చెల్లించమని పురిగొల్పడం, అనుమానించడం, అంతు చూస్తామని బెదిరించడం విచారకరమన్నారు. ఈ సంఘటనపై సబ్‌కలెక్టర్ స్పందించి సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి ఐద్వా అండగా ఉంటుందని, ఆమెకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు. సమావేశంలో బాధితురాలు గౌరీ, ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

భూముల్లో జెండాలు పాతిన గిరిజనులు

సీతంపేటలో గిరిజనుల భూపోరాటం

ప్రజాశక్తి - విఆర్.పురం (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్.పురం మండలం సీతంపేటలో గిరిజనులు భూ పోరాటం చేశారు. ఎపి ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన మొద్దులగూడేనికి చెందిన గిరిజనులు సుమారు 80 ఎకరాల పరిధిలో బుధవారం జెండాలు పాతారు. ఈ సందర్భంగా ఎపి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి పూనెం ప్రదీప్‌కుమార్ పేద గిరిజన ప్రజల కోసం భూ పోరాటం చేస్తున్నామని తెలిపారు. జెండాలు పాతిన భూములన్నీ స్థానికేతర గిరిజనేతరులకు చెందినవని, ఎన్నో ఏళ్లుగా వారు ఈ ప్రాంతంలో ఉండడంలేదని, పోలవరం ముంపు కారణంగా ఆ భూములకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించిందని, మళ్లీ ఆ భూములను స్థానిక రైతులకు కౌలుకు ఇచ్చి లబ్ధిపొందడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించిన భూములు ప్రభుత్వ భూములుగా పరిగణలోకి వస్తాయని, ఆ భూములను పేద గిరిజనులకు పంచడం న్యాయమనే ఉద్దేశంతో పోరాటం చేస్తున్నామని తెలిపారు. స్థానిక గిరిజనేతరులకు చెందిన సెంటు భూమి జోలికి కూడా తాము వెళ్లబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కారం సుందరయ్య, సోడి మల్లయ్య, పీసా కమిటీ ఉపాధ్యక్షులు కుంజా కన్నయ్య, కార్యదర్శి ముల్లి ముత్తయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

బనకచర్ల కోసం జలహారతి కార్పొరేషన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం స్పెషల్ పర్పస్ వెహికల్(ఎస్‌పివి) ఏర్పాటు చేసింది. దీనికి జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్(జెహెచ్‌సిఎల్) అని పేరు పెట్టింది. ఈ మేరకు జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాదు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.

పోలవరం నుండి బనకచర్ల వరకూ లింకు ప్రాజెక్టు ఏర్పాటు చేయడం ద్వారా సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని వినియోగించుకోవాలనే పేరుతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. దీనికి కేంద్రం నుండి నిధులు సమకూర్చుకోవాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా రుణాల వినియోగం, పనుల నిర్వహణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దీని ప్రధాన కార్యాలయం ఇరిగేషన్ భవనాల సముదాయంలోని రైతు శిక్షణా కేంద్రంగా పేర్కొంది. జలహారతి కార్పొరేషన్ 100 శాతం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ సొంత కంపెనీగా ఉత్తర్వుల్లో పేర్కొంది.

మా స్కూలు మాకు కావాలి

- రోడ్డెక్కిన విద్యార్థులు, తల్లిదండ్రులు

ప్రజాశక్తి - ఏర్పేడు, గూడూరు టౌన్

'ఎవరి అనుమతి తీసుకుని బడిని విలీనం చేశారు.. ఉన్నపళంగా గ్రామంలోని బడిని మూసివేస్తే మా పిల్లలు ఎక్కడికివెళ్లి చదువుకోవాలి' అంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు గళమెత్తారు. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పల్లంపేట దళితవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో వెంకటగిరి - ఏర్పేడు ప్రధాన రహదారిపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం బడుల విలీనం అంటూ 60 మంది పిల్లలు చదువుతున్న ఈ స్కూలును కేవలం 32 మంది చదువుతున్న పల్లం స్కూలులో విలీనం చేయడం దారుణమన్నారు. 1985 నుంచి ఉన్న పల్లంపేట స్కూలు 3,4,5 తరగతులను తీసుకువెళ్లి మూడు కిలోమీటర్ల దూరంలో హైవే రోడ్డుపై ప్రయాణించి వెళ్లి చదువుకోవడం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడడమేనని మండిపడ్డారు. గతంలో 'నాడు-నేడు'లో రూ.లక్షలు వెచ్చించి, అన్ని మౌలిక వసతులతో ఈ స్కూలును పునరుద్ధరించారని, ఎటువంటి మౌలిక వసతులు లేని పల్లం స్కూల్లో విలీనం చేయడం ఏమిటని ప్రశ్నించారు. స్కూల్ డెవలప్‌మెంట్ ఇంచార్జ్ సంతకం, అనుమతి లేకుండా విలీనం చేయడం హేయమైన చర్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు, రైతు సంఘం, కెవిపిఎస్ నాయకులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏర్పేడు - వెంకటగిరి రోడ్డులోని పల్లంపేట వద్ద రహదారిపై బైఠాయించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

నెర్నూరులోనూ నిరసన

గూడూరు మండల పరిధిలోని నెర్నూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 6,7,8 తరగతులను ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరువెంగనాయపల్లి పాఠశాలకు తరలించొద్దు అని పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్ మాట్లాడుతూ... జూన్ 12 నుంచి ఆందోళన చేస్తున్నా అధికార యంత్రాంగంలో చీమకుట్టినట్లు లేదన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎక్కడ చదువుతున్న వాళ్లని అక్కడే చదువుకునేలా చూడాలని కోరారు.

వెలువడినవి



భారతదేశంపై
లెనిన్ ప్రభావం
- ఆనంద్ గుప్తా
రూ. 150/-



గ్రామీణ పేదలకు
సోషల్ డెమోక్రాట్ల లక్ష్యాల గురించి
రైతాంగానికి వివరణ
- వి.ఐ.లెనిన్
రూ. 75/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్,
విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ,
గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

'జిందాల్'భూములను వెనక్కు తీసుకోండి

- రెవెన్యూ మంత్రికి ఇఎఎస్ శర్మ లేఖ

ప్రజాశక్తి-విజయనగరం

విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలంలో జిందాల్ కంపెనీకి 2007-08లో ప్రభుత్వం సేకరించిన 987.50 ఎకరాల భూమిని, ఆ కంపెనీ ప్రైవేట్‌గా కొన్న 180 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకుని, భూమిలేని కుటుంబాలకు సాగు కోసం ఇవ్వాలని కోరుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు కేంద్ర ప్రభుత్వ పూర్వ కార్యదర్శి ఇఎస్ శర్మ లేఖ కోరారు. జిందాల్ కంపెనీ వారికి అల్యూమినియం రిఫైనరీ నిర్మించేందుకు శృంగవరపుకోట మండలం చినకందిపల్లి, కిల్తంపాలెం, మూల బొడ్డవర, ముషిడిపల్లి గ్రామాల్లో ప్రభుత్వం సేకరించిన భూముల విషయంలో, నష్టపరిహారం ఇవ్వడంలో అవకతవకలు జరిగాయని, చాలామంది అనర్హులకు నష్టపరిహారం అందిందని పేర్కొన్నారు. జిందాల్ కంపెనీ కొనుగోలు చేసిన భూముల్లో డి-పట్టా భూములు ఉన్నాయని, అటువంటివి కొనుగోలు చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. నాలా చట్టం కింద వ్యవసాయ భూములను ఇతర ప్రయోజనాల కోసం బదలాయించేందుకు ఎటువంటి అనుమతులూ తీసుకోలేదని తెలిపారు. 18 ఏళ్ల కిందట కేటాయించిన భూములను నేటి వరకు జిందాల్ కంపెనీ పరిశ్రమను నిర్మించేందుకు ఉపయోగించలేదని పేర్కొన్నారు. అల్యూమినియం రిఫైనరీకి బదులుగా ఎంఎస్ఎంఇ, ఇతర పరిశ్రమలు పెట్టడానికి జిందాల్‌కు ప్రభుత్వం అనుమతిచ్చిందని తెలిపారు. రిఫైనరీకి కావాల్సిన ఎనిమిది మిలియన్ గ్యాలన్ల నీటిని గోదావరి (పోలవరం ప్రాజెక్టు) కాలువ నుంచి ఇస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పుడు ఆ కంపెనీ తాటిపూడి రిజర్వాయర్ నుంచి నీటిని ఇవ్వాలని కోరినట్లు వార్తలు వస్తున్నాయని తెలిపారు. నీటిని తరలిస్తే ప్రజా ప్రయోజనాలకు నష్టం కలుగుతుందని పేర్కొన్నారు.

హమాలీల కూలి రేట్లపై చర్చలు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌బిసిఎల్ అండ్ ఐఎంఎఫ్ఎల్ (ఎక్సైజ్) శాఖ గోదాముల్లో పని చేస్తున్న హమాలీలకు దిగుమతి కూలి రేట్లపై మంగళగిరిలోని ఆ శాఖ కమిషనరేట్‌లో మద్యం సంస్థలతో బుధవారం జరిగిన చర్చలు మరోసారి వాయిదా పడ్డాయి. గత కూలి రేట్ల ఒప్పందం ఈ ఏడాది మార్చి 31తో ముగియగా, ఏప్రిల్ నుంచి కొత్త రేట్లు అమల్లోకి రావాల్సి ఉంది. ప్రస్తుతం పెట్టెకు ఇస్తున్న ధరను రూ.2 పెంచాలని సిఐటియు అనుబంధ సంఘం గత మార్చిలోనే నోటీసు ఇవ్వగా, మే నెల 31న జరిగిన చర్చలు విఫలమవ్వగా, తాజాగా బుధవారం రెండో పర్యాయం చర్చలు జరిపారు. ఈ సారి కార్మికులు, సంస్థల మధ్య అంగీకారం కుదరకపోవడంతో మద్యం సంస్థలు అక్టోబరు వరకూ చర్చలు వాయిదా వేయాలని కోరాయి.

జులై 9 సమ్మెలో బేవరేజస్ హమాలీలు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, లేబర్ కోడ్స్ రద్దును డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జులై 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో బేవరేజ్ హమాలీలు పాల్గొంటారని ఎపిఎస్‌బిసిఎల్ అండ్ ఐఎంఎఫ్ఎల్ యూనియన్ గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సమ్మె నోటీసును ఎక్సైజ్‌శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్‌కు బుధవారం అందజేశారు.

సిఆర్ఐ సోలార్‌కు రూ.210 కోట్ల ఆర్డర్లు

న్యూఢిల్లీ : సిఆర్ఐ పంప్స్ అనుబంధ సంస్థ సిఆర్ఐ సోలార్ తనకు రూ.210 కోట్ల విలువ చేసే ఆర్డర్లు లభించినట్లు వెల్లడించింది. వివిధ రాష్ట్రాలకు 6,894 సోలార్ పంపింగ్ సిస్టమ్స్ సరఫరాకు ఒప్పందాలు జరిగాయని పేర్కొంది. ఇవి వ్యవసాయ ఆధారిత ప్రాంతాలలో సుస్థిరమైన నీటిపారుదల మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఒక సంఘటితమైన ప్రయత్నాన్ని సూచిస్తాయని సిఆర్ఐ గ్రూప్ ఛైర్మన్ జి సౌందరరాజన్ పేర్కొన్నారు.

Bank of India
Relationship beyond banking

విజయవాడ జోనల్ ఆఫీస్
నెం. 31-23-1ఎ, పివిఆర్ కాంప్లెక్స్, 1వ అంతస్తు, బిఎస్ఎన్ఎల్ భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ-520004, ఆంధ్రప్రదేశ్, 0866-2467777/2467764

అమ్మకం ప్రకటన (తాకట్టు పెట్టిన బంగారు నగల వేలం)

బ్యాంకు ద్వారా పలుమార్లు తెలియజేయడం/నోటీసులు ఇచ్చినప్పటికీ బ్యాంకుకు దిగువ తెలిపిన రుణగ్రహీతలు వారి బకాయిలను తిరిగి చెల్లించలేదని, దిగువ తెలిపిన బంగారం రుణగ్రహీతలు, వారి న్యాయవారసులు, బంగారు ఆభరణాలు/నగలు/నాణేల వ్యాపారంలో ఉన్న వ్యక్తులు మరియు సాధారణ ప్రజానీకం దృష్టికి తేవడమైనది. **10.07.2025**లోగా వారి సంబంధిత బంగారు రుణ ఖాతాల (ఇప్పటి వరకు వడ్డీ మరియు అన్ని వ్యయాలు, ఛార్జీలు/ ఖర్చులు కలుపుకొని) బకాయిలన్నింటిని వారు చెల్లించుటలో విఫలమైనచో రుణగ్రహీత ఖర్చులతో ఇ-వేలం వెబ్‌సైట్ **http://egold.auctiontiger.net** ద్వారా **11.07.2025 మధ్యాహ్నం 12:00 నుండి సాయంత్రం 5:00 వరకు వారు తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు 'ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే మరియు పున:సంప్రదింపునకు తావులేని ప్రాతిపదికన'** బ్యాంకుచే ఇ-వేలంలో ఉంచబడతాయి. వారి ద్వారా క్లెయిం చేస్తున్న సంబంధిత రుణగ్రహీతలు లేదా వ్యక్తులకు గల ఏదేని అసౌకర్యానికి లేదా నష్టాలకు ఈ బ్యాంక్ ఎలాంటి బాధ్యత వహించదు మరియు ఇందుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు/ఫిర్యాదులు అనుమతించబడవు. తదుపరి అవసరమైనచో ఏ కారణం తెలుపకనే పైన తెలిపిన వేలం షెడ్యూలు తేది మరియు సమయాన్ని మార్పు చేయు లేదా రద్దు చేయు హక్కు బ్యాంకు కలిగి ఉంది.

క్ర. సం	రుణగ్రహీత పేరు	రుణగ్రహీత ఖాతా	మొత్తం గరిష్ట బరువు గ్రా॥లలో	మొత్తం నికర బరువు గ్రా॥లలో	రావలసిన బకాయి మొత్తం	బ్యాంకు ఖాతా వివరములు, ఖాతా పేరు: ఇంటర్మీడియరీ ఇన్‌వర్డ్ ఔట్‌వర్డ్ రెమిటెన్స్ అకౌంట్
బ్రాంచి పేరు: కడప, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: ఫోన్ నెం. 08562-247180, E-mail: cuddapah.andhrapradesh@bankofindia.co.in						
1	శ్రీమతి షేక్ తస్లీమ్	867677610011692	28.50	23.00	రూ. 1,11,021.61	బ్రాంచి పేరు: కడప ఖాతా నెం. 867690200000033 IFSC Code: BKID0008676
బ్రాంచి పేరు: గూడూరు, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: ఫోన్ నెం. 08624-220259, E-mail: gudur.andhrapradesh@bankofindia.co.in						
2	శ్రీ బి గుణ శేఖర్	572277610012693	16.20	14.60	రూ. 71,572.00	బ్రాంచి పేరు: గూడూరు ఖాతా నెం. 572290200000033 IFSC Code: BKID0005722
బ్రాంచి పేరు: జగ్గయ్యపేట, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: ఫోన్ నెం. 08654-224757, E-mail: jaggayyapet.visakhapatnam@bankofindia.co.in						
3	శ్రీ వీరమల్ల కోటేశ్వర రావు	564077610014079	35.10	29.70	రూ. 1,62,781.00	బ్రాంచి పేరు: జగ్గయ్యపేట ఖాతా నెం. 564090200000033 IFSC Code: BKID0005640
బ్రాంచి పేరు: కనిగిరి, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: ఫోన్ నెం. 08402-274445, E-mail: kangiri.andhrapradesh@bankofindia.co.in						
4	శ్రీ ముద్ద ప్రభాకర్	567077610011736	68.50	59.10	రూ. 74,128.30	బ్రాంచి పేరు: కనిగిరి ఖాతా నెం. 567090200000033 IFSC Code: BKID0005670
బ్రాంచి పేరు: మాచర్ల, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: ఫోన్ నెం. 08642-223688, E-mail: macherla.visakhapatnam@bankofindia.co.in						
5	శ్రీమతి పన్నూరి రజిని	561677610010549	33.00	26.20	రూ. 1,22,657.60	బ్రాంచి పేరు: మాచర్ల ఖాతా నెం. 561690200000033 IFSC Code: BKID0005616
బ్రాంచి పేరు: తిరుపతి, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: ఫోన్ నెం. 0877-2220824, E-mail: tirupathi.andhrapradesh@bankofindia.co.in						
6	శ్రీమతి పి జ్ఞాన ప్రసూన	867377610008860	20.50	18.50	రూ. 97,919.00	బ్రాంచి పేరు: తిరుపతి ఖాతా నెం. 867390200000033 IFSC Code: BKID0008673
7		867377610008861	20.50	18.50	రూ. 97,919.00	
8		867377610008964	8.50	7.50	రూ. 39,085.00	

ధరావత్తు మొత్తం: రూ. 10,000/- ఒక్కొక్క బంగారు ప్యాకెట్‌కు **బిడ్డు పెంపుదల ధర: రూ. 500/-**

వేలం యొక్క షరతులు: జ్యువెల్స్/ఆభరణాల నాణ్యతకు బ్యాంక్ బాధ్యత వహించదు. ఆభరణాలు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" వేలం వేయబడతాయి. బంగారం ఆభరణాలను తాకట్టు పెట్టిన వ్యక్తి మరియు గెలుపొందిన బిడ్డరిదే బాధ్యత. విజయవంతమైన బిడ్డర్ బంగారాన్ని విక్రయించిన తేదీ నుండి 2 పని దినాలలోపు పూర్తి బిడ్ మొత్తాన్ని చెల్లించాలి, లేని పక్షంలో బ్యాంకు వేలం విక్రయాన్ని రద్దు చేయవచ్చు. వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం వేలంపాట పోర్టల్‌ను ఉద్దేశించిన బిడ్డర్లు సందర్శించవచ్చు. ఎటువంటి కారణం సూచించకుండా షెడ్యూల్ చేయబడిన వేలాన్ని మార్చడానికి/సవరించడానికి/రద్దు చేసే హక్కు బ్యాంక్‌కి ఉంది. బంగారు ఆభరణాల వేలం తర్వాత ఎలాంటి క్లెయిమ్ తీసుకోబడదు. ఏ దశలోనైనా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను అంగీకరించే/తిరస్కరించే హక్కును బ్యాంక్ కలిగి ఉంది మరియు దాని సంపూర్ణ అభీష్టానుసారం విక్రయానికి సంబంధించిన ఏదైనా షరతును మార్చడం, సవరించడం మరియు రద్దు చేయడం. వేలంలో పాల్గొనడం మరియు బిడ్డింగ్ చేయడం అనేది వేలానికి సంబంధించిన నియమ నిబంధనలను బిడ్డర్ అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది మరియు అన్ని పన్నులు మరియు సుంకాలు మరియు ఇతర అదనపు కారకాల గురించి తెలుసు మరియు మినహాయింపు ఎంప్టర్ సూత్రం వర్తిస్తుంది. వేలం సమయంలో అమలులో ఉన్న ఏవైనా సవరణలతో సహా నిబంధనలు మరియు షరతులను బిడ్డర్ జాగ్రత్తగా పరిశీలించినట్లు కూడా ఇది సూచిస్తుంది. బిడ్ వేసిన తర్వాత ఎటువంటి అభ్యంతరం లేదా ఫిర్యాదు స్వీకరించబడదు. ఏదైనా వ్యత్యాసం ఉన్నట్లయితే నోటీసు యొక్క ఆంగ్ల వెర్షన్ ప్రామాణికమైనదిగా పరిగణించబడుతుంది.

- **సంబంధిత బ్రాంచీలలో బంగారు నగలు/ఆభరణాల యొక్క వేలానికి ముందస్తు తనిఖీ తేదీ & సమయం: 10.07.2025 మధ్యాహ్నం 3:00 నుండి సా. 4:00 గం॥ల వరకు.**
- **అత్యధిక బిడ్డరు బంగారు ఆభరణాల వేలంలో బిడ్ ధరపై 3% జిఎస్‌టి చెల్లించాలి.**
- **బయానా మొత్తాన్ని 10.07.2025 సాయంత్రం 4.00 గంటలకు లేదా అంతకు ముందు చెల్లించాలి మరియు కాబోయే బిడ్డర్లు తమ కెవైసి మరియు బయానా వివరాలను 10.07.2025 తేదీకి ముందుగా సంబంధిత శాఖలకు సమర్పించాలి.**

ఆన్‌లైన్ వేలం 11.07.2025 మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు IST ప్రకారం నిర్వహించబడుతుంది. బిడ్డర్‌ని ఉద్దేశించినవారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌ని సంప్రదించాలి. (ఆక్షన్ టైగర్), సంప్రదించండి 9023724780/ 6351896640 లేదా ఇమెయిల్ egold@auctiontiger.net.

తేది: 25.06.2025, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

యుఎఇకి సంపన్నుల వలస

- 2025లో 1,42,000 మంది..!

న్యూఢిల్లీ : ఈ ఏడాదిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)కి ప్రపంచంలోని 1,42,000 మంది సంపన్నులు వలస వెళ్లే అవకాశం ఉందని హెన్లీ ప్రైవేట్ వెల్త్ మైగ్రేషన్ రిపోర్ట్ 2025 వెల్లడించింది. 2026లో ఈ సంఖ్య ఏకంగా 1,65,000 చేరొచ్చని అంచనా వేసింది. 1 మిలియన్ డాలర్లు (రూ.860 కోట్లు) పైగా నికర ఆదాయాలు కలిగిన సంపన్నులు యుఎఇని ఎంచుకునే అవకాశం ఉందని పేర్కొంది. ఈ ఏడాది భారత్ నుంచి 3,500 మంది సంపన్నులు యుఎఇకి తరలిపోయే అవకాశం ఉందని భావించింది.

మూడేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- మంత్రి పియూష్ గోయల్ అంచనా

న్యూఢిల్లీ : వచ్చే మూడేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ మరింత దూసుకుపోనుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. 2027 నాటికి భారత్ 5 ట్రిలియన్ డాలర్ల (రూ.430 లక్షల కోట్లు) జిడిపి సాధించొచ్చని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం, వ్యాపార సంఘాలు, పరిశ్రమలు సహా 140 కోట్ల మంది భారతీయులు ముందుకు వెళ్తున్నారన్నారు. మర్చంట్స్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎంసిసిఐ) ఏర్పాటు చేసిన ఓ వర్చువల్ సెషన్‌లో మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతూ.. బలమైన స్థూల ఆర్థిక పునాదితో దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థ దృఢంగా ఉందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం అత్యల్పంగా మూడు శాతానికి తగ్గిందన్నారు. భారత్ 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థను అందుకోవడం కోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, వ్యాపార నిర్వహణ ఖర్చులు తగ్గడం, కార్మికులతో తయారీకి ప్రాధాన్యం, ప్రపంచ మార్కెట్‌పై దృష్టి సారించడం వంటి వాటిపై కీలక చర్యలను తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలిగేలా భారత్ తనను తాను మలుచుకుందన్నారు. రాబోయే దశాబ్ద కాలంలో దేశానికి డిజిటల్ మార్కెట్ కీలకమన్నారు. ప్రపంచంలో జపాన్‌ను అధిగమించి భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఇటీవల నీతి ఆయోగ్ తెలిపింది. దేశ స్థూల దేశీయోత్పత్తి 4.19 ట్రిలియన్ డాలర్ల (సుమారు రూ.356 లక్షల కోట్ల)కు చేరుకుంది. జపాన్ కంటే భారత జిడిపి 4.187 బిలియన్ డాలర్లు అధికంగా ఉందని పేర్కొంది. అమెరికా, చైనా, జర్మనీ తరవాత స్థానంలో భారత్ ఉందని వెల్లడించింది.

జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ధరలు పెంపు



న్యూఢిల్లీ : జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా తన వాహన ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. తమ అన్ని రకాల కార్లపై 1.5 శాతం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కొత్త ధరలు జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయని పేర్కొంది. ఈ సంస్థ కోమెట్ ఇవి, విండ్సర్ ఇవి, జడ్ఎస్ ఇవి, ఆస్టర్, హెక్టర్, గ్లోస్టర్ మోడళ్లను విక్రయిస్తోంది. ప్రస్తుతం వీటి ధరల శ్రేణీ రూ.4.99 లక్షల నుంచి రూ.41.07 లక్షలుగా ఉంది.

హిందాల్కో చేతికి యుఎస్ కంపెనీ...!

ముంబయి : ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ తాజాగా అమెరికాకు చెందిన ప్రముఖ స్పెషాలిటీ అల్యూమినియం తయారీదారు అయిన అలూకెమ్ కంపెనీస్ ఇంక్‌లో 100 శాతం ఈక్విటీ వాటాను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. దీన్ని 125 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.1000కోట్లు) వెచ్చించి స్వాధీనం చేసుకోనున్నట్లు వెల్లడించింది. హిందాల్కో అనుబంధ సంస్థ ఆదిత్య హోల్డింగ్స్ ఎల్ఎల్ సి ద్వారా ఈ కొనుగోలు జరుగనుందని పేర్కొంది.

వారంలో మైక్రోసాఫ్ట్‌లో ఉద్వాసనలు

శాన్‌ఫ్రాన్సిస్కో : టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ వచ్చే వారం భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేయడానికి సిద్ధమవుతోందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఈసారి ఎక్స్‌బాక్స్ విభాగంలోని ఉద్యోగులను ఆ సంస్థ లక్ష్యంగా చేసుకొన్నట్లు తెలుస్తోంది. ఇది గడిచిన ఏడాదిన్నరలో మైక్రోసాఫ్ట్ ప్రకటించిన నాలుగో అతిపెద్ద తొలగింపులుగా నిలిచిపోనుందని పేర్కొంది. ముఖ్యంగా 69 బిలియన్ డాలర్లు వెచ్చించి యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను కొనుగోలు చేశాక.. లాభదాయకత, పొదుపు చర్యలపై దృష్టి సారించాలని నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ఇంతక్రితం మేలో ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందాల్లోని 6,000 మంది ఉద్యోగులను రోడ్డున పడేసింది. 2024 జూన్ నాటికి మైక్రోసాఫ్ట్‌లో 2.28 లక్షల మంది ఉద్యోగులున్నారు.

బిఎస్ఎన్ఎల్ సిమ్‌లు ఇక డోర్ డెలివరీ

న్యూఢిల్లీ : ప్రభుత్వ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ తన వినియోగదారులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలను అందించాలని నిర్ణయించుకుంది. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా తాజాగా సిమ్ కార్డుల డోర్ డెలివరీ సేవలను ప్రారంభించింది. సెల్ఫ్ కెవైసి ద్వారా పేరుతో సిమ్ కార్డు పొందొచ్చని ఆ సంస్థ పేర్కొంది. బిఎస్ఎన్ఎల్ పోర్టల్‌లో ఆర్డర్ చేయవచ్చని తెలిపింది. ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే 1800 180 1503కి ఫోన్ చేయాలని సూచించింది.

ఎన్ఆర్ఐలకు యుపిఐ సేవలు

- ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వెల్లడి

హైదరాబాద్ : తమ ప్రవాస భారతీయ (ఎన్ఆర్ఐ) ఖాతాదారులకు ఇప్పుడు తమ అంతర్జాతీయ మొబైల్ నంబర్‌లను ఉపయోగించి యుపిఐ చెల్లింపులు చేయవచ్చని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ తెలిపింది. ఎన్ఆర్ఐలు ఇక బ్యాంక్ మొబైల్ అప్లికేషన్ ద్వారా ఎన్ఆర్ఇ లేదా ఎన్ఆర్ఓ ఖాతాల నుండి ఎలాంటి ఛార్జీలు లేకుండానే యుపిఐ చెల్లింపులను చేయవచ్చని ఆ బ్యాంక్ రిటైల్ లయబిలిటీస్ హెడ్ అశిష్ సింగ్ పేర్కొన్నారు. అమెరికా, బ్రిటన్ సహా 12 దేశాల్లోని తమ ఖాతాదారులు ఈ సేవలను పొందవచ్చన్నారు.

సంపాదకీయం

తొలగని ముప్పు!

సామ్రాజ్యవాదుల రక్తపిపాస, పెట్టుబడి లాభాపేక్ష లేకుండా మానవాళి చరిత్రలో జరిగే యుద్ధాలు దాదాపు అరుదు. ఈ యుద్ధ జ్వాలల్లో సామాన్యులే సమిధలవుతారు. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య చోటుచేసుకున్న తాజా దాడులు కూడా దీనికి మినహాయింపు కాదు. అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ ప్రారంభించిన ఈ యుద్ధం ఇరాన్ ప్రతిస్పందనతో 12 రోజుల పాటు సాగింది. పరోక్ష సాయం నుండి అమెరికా ప్రత్యక్షంగా యుద్ధ రంగంలోకి దిగడంతో ప్రపంచమంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఏం జరుగుతుందోనన్న తీవ్ర ఉత్కంఠ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నోటి వెంట కాల్పుల విరమణ ప్రకటన వెలువడింది. ఆ ప్రకటనకు కొన్ని గంటల ముందు మధ్య ప్రాచ్యంలోని అమెరికా యుద్ధ స్థావరాలపై ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించడం, అగ్ర రాజ్యాధినేత హుటాహుటిన సిట్యుయేషన్ రూమ్‌లోకి తరలి వెళ్లడం గమనార్హం. వారం రోజుల్లో ఇలా సిట్యుయేషన్ రూమ్‌లోకి ఆయన వెళ్లడం అది రెండవ సారి. మొదటి సారి వెళ్లినప్పుడు ఇరాన్‌పై అమెరికా ప్రత్యక్ష యుద్ధానికి దిగింది. బంకర్ బస్టర్ బాంబులతో ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి దిగింది. అమెరికా స్థావరాలే లక్ష్యాలుగా మారిన తరువాత రెండవ సారి సిట్యుయేషన్ రూమ్‌లోకి వెళ్లిన ఆయన శాంతి మంత్రం పఠించారు. ఈ మధ్యలో ఏం జరిగిందో, అగ్రరాజ్య వైఖరిలో వచ్చిన ఈ మార్పుకు కారణం ఏమిటో ఎవరికి వారు ఊహించుకోవాల్సిందే! అయితే, పన్నెండు రోజుల పాటు సాగిన ఈ యుద్ధంలో అటు ఇరాన్‌లోనూ, ఇటు ఇజ్రాయిల్‌లోనూ వందలాదిమంది మరణించారు.

స్వప్నాలు ఛిద్రమై, బతుకులు అస్తవ్యస్తమై రోడ్డున పడ్డ బాధితులు ఎందరో...! ఇంత జరిగిన తరువాత కూడా మానవాళికి ముప్పు తొలగిందా అంటే లేదనే సమాధానం! సామ్రాజ్యవాదపు బరితెగింపే దీనికి కారణం.

అణుబూచిని కారణంగా చూపి ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడులను ప్రారంభించింది. ఈ దాడులకు మద్దతిచ్చిన అమెరికా చివరకు ప్రత్యక్షంగానూ దాడులకు తెగబడింది. నిజానికి ఇరాన్ అణు ఆయుధ నిరోధక ఒప్పందం (ఎన్‌పిటి)పై సంతకం చేసిన దేశం. అంతర్జాతీయ తనిఖీలను కూడా అంగీకరించిన దేశం. అంతేకాదు, ఐదు అణ్వాయుధ దేశాలతో పాటు జర్మనీతో కలిపి (పి5+1) సంయుక్త సమగ్ర కార్యాచరణకు ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఒకరిపై ఒకరు అణు దాడులు చేసుకోకూడదని, అణు సామర్థ్యాన్ని శాంతియుత కార్యక్రమాలకు మాత్రమే వినియోగించుకోవాలన్నది ఈ ఒప్పంద సారాంశం. ట్రంప్ తొలి విడత పాలనలో ఈ ఒప్పందం నుండి అమెరికా బయటకు వచ్చేసింది. అదే సమయంలో ఇజ్రాయిల్‌కు పూర్తిస్థాయిలో అండగా నిలిచింది. ఇజ్రాయిల్ కూడా అణ్వాయుధాలు తయారు చేస్తున్నప్పటికీ ఎన్‌పిటిపై సంతకం చేయలేదు. తన అణ్వాయుధాల గుట్టును వెల్లడించలేదు. అమెరికా అండతో చెలరేగిపోతోంది. 2023 అక్టోబర్ నుండి ఇప్పటి వరకు ఇజ్రాయిల్ మధ్య ప్రాచ్యంలోని వివిధ దేశాలపై 42 వేల దాడులు చేసినట్లు ఒక అధ్యయనం వెల్లడించింది. పాలస్తీనా, లెబనాన్, సిరియా, ఇరాన్, యెమన్‌లపై సాగిన ఈ దాడుల్లో 55 వేల మంది మరణించారు. ఇలా ప్రాణాలు కోల్పోయిన వారిలో పాలస్తీనాకు చెందిన వారే 50 వేల మందికి పైగా ఉన్నారు. సామ్రాజ్యవాద రక్కసి నెత్తుటి దాహాన్ని అర్థం చేసుకోవడానికి ఈ గణాంకాలు చాలు కదా!

అమెరికా, ఇజ్రాయిల్ దాడుల తరువాత కూడా తన అణు సామర్థ్యం చెక్కు చెదరలేదని, ఆ రంగంలో తన కృషిని కొనసాగిస్తానని ఇరాన్ ప్రకటించింది. అమెరికా సాయంతోనే చెలరేగుతున్న ఉక్రెయిన్‌తో యుద్ధంలో మునిగి ఉన్న రష్యా తనపై నాటో దేశాలు దాడి చేస్తే ప్రతిగా అణ్వాయుధాలను ప్రయోగించడం మినహా మరో మార్గం లేదని ఇప్పటికే ప్రకటించింది. ఈ ప్రకటన తరువాత కూడా ఉక్రెయిన్‌కు సాయాన్ని అందించడంతో పాటు, నాటో దేశాలపై అమెరికా ఒత్తిడి కొనసాగుతోంది. అమెరికాతో సహా అనేక దేశాలు సంక్షోభంలో చిక్కుకుంటున్నాయి. వరుసగా చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు పొంచి వున్న ముప్పునే సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సుహృద్భావాన్ని పెంపొందించేందుకు కృషి ప్రారంభం కావాలి. అణ్వాయుధ నిరోధక ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి. లేని పక్షంలో ప్రపంచం మరో పెను ముప్పును ఎదుర్కోక తప్పదు.

మహనీయుల మాట

ప్రజల చైతన్యంలో మనం నాటిన
విత్తనాలు మొలకెత్తకుండా
ఎల్లకాలం ఉండబోవు.
చరిత్ర మనది.
ప్రజలే చరిత్ర నిర్మాతలు.
- సాల్వడార్ అలెండీ,
అమెరికా కుట్రలకు బలైన
చిలీ అధ్యక్షుడు, కమ్యూనిస్టు నేత.

ఎమర్జెన్సీ : అణచివేత..ప్రతిఘటనల యుగం..

సందర్భం

ఎం.ఎ. బేబి

యాభయ్యేళ్ల క్రితం దేశంలో అంతర్గత అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అప్పుడు నేను స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.ఎఫ్.ఐ) కేరళ రాష్ట్ర అధ్యక్షుడిగా, కొల్లంలోని శ్రీనారాయణ కాలేజీలో పొలిటికల్ సైన్స్ విద్యార్థిగా ఉన్నాను. అత్యవసర పరిస్థితి ప్రకటించిన దాదాపు వారం రోజుల్లోనే, త్రివేండ్రం లోని ప్రభుత్వ సచివాలయం ఎదుట 'అరేబియా సముద్రంలో ఎమర్జెన్సీ' అనే నినాదాలతో నిరసన చేపట్టాం. వెంటనే మమ్మల్ని అరెస్టు చేశారు. ఆ చీకటి రోజుల్లో లాకప్‌లో భౌతిక దాడులు సర్వసాధారణం. అది ముగిసిన తరువాత డిఫెన్స్ ఆఫ్ ఇండియా చట్టం కింద జైలులో వేశారు.

ఆ సమయంలో కామ్రేడ్ ఎ.కె.గోపాలన్, ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ వంటి ప్రముఖ నాయకులను కూడా అరెస్టు చేశారు. అయితే ప్రజలలో వ్యతిరేకత పెరుగుతుందన్న భయంతో త్వరలోనే వారిని విడుదల చేశారు. చాలా మంది కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఎం) నేతలను మాత్రం మెయింటెనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్ (మీసా), డిఫెన్స్ ఆఫ్ ఇండియా చట్టం కింద జైళ్లలో పెట్టారు. వారిలో అప్పటి, ఇప్పటి పొలిట్‌బ్యూరో సభ్యులు చాలా మందే ఉన్నారు.

ఎమర్జెన్సీ ప్రకటించక ముందే, పశ్చిమ బెంగాల్‌లో 1972 నుండి కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ధార్థ శంకర్ రాయ్ పాలనలో అర్ధ ఫాసిస్ట్ పాలన సాగుతోంది. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ ప్రభుత్వానికి ఫాసిస్టు ధోరణులు వ్యక్తమైన మాట నిజమే. దాన్ని చాలా మంది ఫాసిస్టు చర్యగా గట్టిగా ఖండించినదీ సత్యమే. కామ్రేడ్ ఎ.కె.గోపాలన్ (ఎ.కె.జి) ఇందిరా గాంధీని 'మహిళా హిట్లర్'గా అభివర్ణించిన విషయం మరువలేనిది. అయితే, అది నిజానికి పూర్తి స్థాయి ఫాసిజం కాదు. అది కొన్ని ఫాసిస్టు లక్షణాలు కలిగిన అత్యంత నిరంకుశ పాలన.

ఈ రాజకీయ నేపథ్యంలోనే కామ్రేడ్ ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ ప్రముఖ మార్క్సిస్టు సిద్ధాంతవేత్త. జార్జి డిమిట్రోవ్ రచించిన 'ఫాసిజానికి వ్యతిరేకంగా ఐక్య సంఘటన' అనే సిద్ధాంత గ్రంథాన్ని మలయాళంలో ప్రచురించేందుకు సిద్ధపడ్డారు. దీనికి తానే స్వయంగా పెద్ద ఉపోద్ఘాతాన్ని కూడా రాశారు. ఈ డిమిట్రోవ్ సిద్ధాంత పత్రం...ఫాసిజం అంటే ఏమిటి, దాన్ని ఎదిరించేందుకు ఎలా విస్తృత ఐక్యవేదికను నిర్మించాలనే అంశాలపై ప్రధానంగా చర్చించింది. 1935లో, లెనిన్ నేతృత్వంలో ఏర్పాటైన మూడవ ఇంటర్నేషనల్ (కమ్యూనిస్టు ఇంటర్నేషనల్) ఏడవ మహాసభలో, ముస్సోలినీ (ఇటలీ), హిట్లర్ (జర్మనీ) లతో పాటు ఇతర దేశాల్లో అప్పుడప్పుడే ఉద్భవిస్తున్న కొత్త ప్రమాదకర విధానాన్ని సమగ్రంగా విశ్లేషించారు. ఆ మహాసభలోని చర్చలను, ముఖ్యంగా డిమిట్రోవ్ చేసిన ప్రభావ వంతమైన ముగింపు ప్రసంగాన్ని సారాంశంగా అందించిన పత్రమిది.

డిమిట్రోవ్ ఫాసిజాన్ని 'ఫైనాన్స్ క్యాపిటల్ యొక్క అత్యంత అభివృద్ధి నిరోధక, తీవ్ర ఛాందసవాద, తీవ్ర సామ్రాజ్యవాద శక్తుల బహిరంగ భయానక నియంతృత్వ పాలన (టెర్రరిస్ట్ డిక్టేటర్‌షిప్)' గా నిర్వచించారు. అయితే, ఫాసిజాన్ని పూర్తిగా విశ్లేషించే సాధారణ నిర్వచనం ఏదీ లేదని డిమిట్రోవ్ చెప్పారు. 'ఏదైనా నిర్వచనం ఎంత సరిగ్గా ఉన్నప్పటికీ, ప్రతి దేశంలో ఫాసిజం ఎలా అభివృద్ధి చెందుతున్నది, దాని ప్రత్యేక లక్షణాలు ఏమిటి, దాని వేర్వేరు రూపాలు, దశలను అధ్యయనం చేయడం, వాటిని పరిగణనలోకి తీసుకోవడం అవసరం. ప్రతి దేశంలోనూ అక్కడి ప్రత్యేక పరిస్థితులను, ఫాసిజానికి సంబంధించిన జాతీయ లక్షణాలను విశ్లేషించి, దానికి తగ్గ విధానాలను, పోరాట రూపాలను రూపొందించుకోవాలి" అని డిమిట్రోవ్ స్పష్టం చేశారు.

రాజ్యాధికారాన్ని ఫాసిజం స్వాధీనం చేసుకోవడమంటే ఒక బూర్జువా ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా మరో బూర్జువా ప్రభుత్వం రావడం వంటిది కాదు. అది ఒక పాలక వర్గ ప్రభుత్వ రూపాన్ని మరొక రూపానికి మార్చడం. అంటే, బూర్జువా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్థానంలో బహిరంగ భయానకమైన నియంతృత్వాన్ని ప్రతిష్టించడమే.

1972లో మదురైలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తొమ్మిదవ అఖిల భారత మహాసభలో, భారత ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న తీవ్రమైన సమస్యలు, 1971 ఎన్నికల సమయంలో 'గరీబీ హటావో' వంటి హామీలు నెరవేర్చడంలో విఫలమైనందువల్ల ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి వ్యాపిస్తోందని స్పష్టంగా పేర్కొన్నారు. ఆ మహాసభలో ఆమోదించిన రాజకీయ తీర్మానంలో, ఇందిరా గాంధీ ప్రభుత్వం వేగంగా ఒక నిర్బంధపు నిరంకుశ పాలనగా మారిపోతోందని హెచ్చరించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలోని ఆ చీకటి రోజులను ప్రమాదాలను ముందు నుండే సిపిఎం పసిగట్టి, తీవ్రంగా ఎదిరించింది. అదే సమయంలో ఇతరులు కొందరు దానికి మద్దతుగా నిలిచిన విషాద సత్యాన్ని కూడా మరచిపోకూడదు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత యువత తమ శక్తిని వినియోగించవద్దన్నది హెడ్గేవార్, గోల్వాల్కర్‌లు అప్పట్లో ఇచ్చిన పిలుపు. సావర్కర్ బ్రిటిష్ వలస పాలకులకు అరడజను క్షమాభిక్ష పత్రాలు రాయడం వంటి ఆర్ఎస్ఎస్ పంథా, అత్యవసర పరిస్థితి సమయంలోనూ అదే తరహాలో కొనసాగింది. అత్యవసర పరిస్థితి సమయంలో ఆర్.ఎస్.ఎస్ సర్‌సంఘ్ చాలక్‌గా ఉన్న మధుకర్ దత్తాత్రేయ దేవరస్ ఇందిరా గాంధీకి క్షమాపణా పత్రాలు రాశారు. ఆయన రచించిన 'హిందూ సంఘటన ఔర్ సత్తావాది రాజనీతి' అనే పుస్తకానికి ఈ పత్రాల ప్రతులను అనుబంధాలుగా జత చేశారు.

1975 ఆగస్టు 22 తేదీన రాసిన ఉత్తరంలో "జాతిని ఉద్దేశించి మీరు చేసిన ప్రసంగం సమయానుకూలంగా, సందర్భోచితంగా ఉంది" అని ఇందిరా గాంధీని ప్రశంసిస్తూ దేవరస్ ప్రారంభించారు. అనంతరం, "దయచేసి దీనిని పరిగణనలోకి తీసుకుని ఆర్.ఎస్.ఎస్ పై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయండి. మీరు అంగీకరిస్తే మీతో ప్రత్యక్షంగా భేటీ కావడం నాకు ఆనందంగా ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. 1975 నవంబర్ 10వ తేదీన రాసిన మరో ఉత్తరంలో, అప్పటి ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాల నుంచి ఆర్.ఎస్.ఎస్ ను విడదీసే ప్రయత్నం చేశారు. "జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమ సందర్భంలో ఆర్ఎస్ఎస్ పేరు చేర్చారు. గుజరాత్ ఉద్యమం, బీహార్ ఉద్యమాలతో కూడా ప్రభుత్వం కారణం లేకుండానే ఆర్.ఎస్.ఎస్ ను కలిపి చేర్చింది... నిజానికి సంఘ్‌కు ఈ ఉద్యమాలతో ఎలాంటి సంబంధం లేదు" అని ఆయన రాశారు. తిరిగి చివరలో, "లక్షలాది ఆర్ఎస్ఎస్ కార్యకర్తల నిస్వార్థ శ్రమను ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల కోసం వినియోగించుకోవచ్చు" అని పేర్కొంటూ ఆర్.ఎస్.ఎస్ పై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలన్న వినతితో ముగించారు.

ఈ లేఖ యొక్క తక్షణ ఫలితంగా అత్యవసర పరిస్థితి ప్రకటించిన తొలి వార్షికోత్సవం సందర్భంగా, 1976 జూన్ 25న ప్రస్తుత బిజెపికి తొలి రూపమైన భారతీయ జనసంఘ్ (బి.జె.ఎస్) ఉత్తరప్రదేశ్ శాఖ ప్రభుత్వం పట్ల సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఇకపై ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనబోమని ప్రకటించింది. మరింత ఆసక్తికరమైన విషయం ఏమంటే అప్పటి నివేదికల ప్రకారం, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌ల లోని జనసంఘ్‌కు చెందిన 34 మంది కీలక నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అత్యవసర పరిస్థితి సమయంలో ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐ.బి) డిప్యూటీ చీఫ్‌గా పనిచేసిన టివి రాజేశ్వర్, తన 'ఇండియా: ది క్రూషియల్ ఇయర్స్' అనే పుస్తకంలో, దేవరస్ అప్పటి ప్రధాని కార్యాలయంతో నేరుగా సంబంధాలు పెట్టుకున్నట్టు, క్రమశిక్షణ, నియమాల అమలు పేరిట ఇందిరా గాంధీ తీసుకున్న చర్యలకు బలంగా మద్దతును వ్యక్తం చేసినట్లు రాశారు. ముఖ్యంగా ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రత్యేకించి ముస్లింలలో బలవంతంగా అమలు చేయడాన్ని దేవరస్ ప్రశంసించినట్లు రాజేశ్వర్ పేర్కొన్నారు.

యాభై ఏళ్ల కిందటి ఎమర్జెన్సీ మనకు నేర్పిన గొప్ప పాఠమేమిటంటే, ప్రజలదే పరమాధికారం (పీపుల్ ఆర్ సుప్రీమ్). వారిని అణచివేసే వారు ఎంతటి శక్తిమంతులైనా, ఎంత గొప్ప వ్యక్తులైనా, అణచి వేయడానికి ఎటువంటి అధికార వ్యవస్థను ఉపయోగించినా ప్రజలు భరించరు. తిరస్కరిస్తారు. తిరగబడతారు. అదే సమయంలో ప్రజల పక్షాన, ప్రజలతో కలిసి సాగించాల్సిన పోరాటాన్ని పట్టుదలగా, ముందుకు తీసుకుపోవాల్సిన అవసరాన్ని కూడా ఇది మనకు గుర్తు చేస్తుంది.

'ది హిందూ' పత్రికలో 2000 జూన్ 13న ప్రచురితమైన 'ది అన్ లెరన్డ్ లెసన్స్ ఆఫ్ ఎమర్జెన్సీ' అనే వ్యాసంలో సీనియర్ బిజెపి నేత సుబ్రమణ్య స్వామి, అత్యవసర పరిస్థితి సమయంలో ఆర్.ఎస్.ఎస్ నేతలు పోషించిన సందేహాస్పద పాత్రను మరింత బహిర్గతం చేశారు. ఆయన చెప్పినదాని ప్రకారం, అటల్ బిహారి వాజ్‌పేయి జైలులో ఉన్నది కేవలం కొన్ని రోజులే. మిగతా కాలం పెరోల్‌పై బయటే ఉన్నారు. ఇందిరా గాంధీతో ఒప్పందం చేసుకుని, ఇకపై ఏ ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనబోనని హామీ ఇచ్చి విడుదల అయ్యారని స్వామి పేర్కొన్నారు. 'పెరోల్ మీద బయట ఉన్న సమయంలో ప్రభుత్వం చెప్పిందల్లా వాజ్‌పేయి చేశారు' అని స్వామి వ్యాఖ్యానించారు.

అంతేకాదు, 1976 నవంబర్‌లో సీనియర్ ఆర్.ఎస్.ఎస్ నాయకుడు మాధవరావు మూళే ప్రతిఘటన ప్రయత్నాలను ఆపమని తనకు సలహా ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఎందుకంటే 'జనవరి చివరిలో సంతకం చేయాల్సిన లొంగుబాటు పత్రాన్ని ఆర్.ఎస్.ఎస్ ఖరారు చేసింది' అని మాధవరావు చెప్పినట్లు స్వామి రాశారు. అంటే, ఆ చీకటి రోజుల్లో తమవారు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారంటూ ప్రస్తుత ఆర్.ఎస్.ఎస్, బిజెపి నేతలు చెప్పుకుంటున్న దానిలో ఏమాత్రం నిజం లేదని, నిజానికి అప్పట్లో పాలకుల ముందు తలవంచారని సుబ్రమణ్యస్వామి వెల్లడించినదాన్ని బట్టి విదితమవుతోంది.

అత్యవసర పరిస్థితి ప్రకటించడం అన్నది హఠాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదు. అప్పట్లో జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో 'సంపూర్ణ విప్లవం' నినాదం దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో రోడ్ల మీదకు వచ్చి ఆ ఉద్యమానికి మద్దతు పలికారు. దీంతో ఇందిరా గాంధీ, కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేత బాట పట్టింది.

1974లో జరిగిన రైల్వే సమ్మె కేంద్ర ప్రభుత్వాన్ని కుదిపివేసింది. ఆ సమ్మెను అణచడానికి ప్రభుత్వం అవలంబించిన అరాచక, దౌర్జన్యపూరిత చర్యలు దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు రేపాయి. గుజరాత్‌లో ప్రజల ఆగ్రహాన్ని తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోగా, ఎన్నికలు మాత్రం నిర్వహించలేదు. దీనిని వ్యతిరేకిస్తూ మొరార్జీ దేశాయ్ నిరాహార దీక్షకు దిగారు. చివరికి తట్టుకోలేక ఇందిరా గాంధీ గుజరాత్‌లో ఎన్నికలు ప్రకటించాల్సిన పరిస్థితి వచ్చింది.

1975 జూన్ 12న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితం, అలహాబాద్ హైకోర్టు తీర్పు ఒకే రోజు వెలువడ్డాయి. ఈ రెండింటిలోనూ ఇందిరా గాంధీ, కాంగ్రెస్ పార్టీకి దారుణ పరాభవమే ఎదురైంది. అలహాబాద్ హైకోర్టు తీర్పు...ప్రధాని ఇందిరా గాంధీ ఎన్నికల్లో అక్రమాలు చేశారని తేల్చి, ఆమెను ఆరు సంవత్సరాల పాటు ఎన్నికలలో పోటీ చేయరాదని, ఏ ప్రజా ప్రతినిధిగానూ కొనసాగడానికి వీలు లేదని నిషేధించింది. ఇందిరా గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించి బేషరతుగా స్టేను కోరారు. అయితే, జస్టిస్ కృష్ణయ్యర్ ఆమెకు అవమానకరమైన షరతులతో మాత్రమే స్టే ఇచ్చారు. దీనితో, అధికారం కోల్పోకుండా ఉండాలంటే అత్యవసర పరిస్థితి ప్రకటించడం మినహా మరో మార్గం లేని పరిస్థితి ఏర్పడింది. ఇది కేవలం నియంతృత్వ చర్య మాత్రమే కాదు. తగిన ప్రక్రియను పాటించకుండా తీసుకున్న నిర్ణయం కూడా. అప్పటి ప్రధానమంత్రి తన సొంత మంత్రివర్గాన్ని కూడా సంప్రదించకుండానే అత్యవసర పరిస్థితిని ప్రకటించినట్లు షా కమిషన్ విచారణలో తేలింది.

'ప్రజాస్వామ్య భవనంలో' 'నిరంకుశత్వానికి కూడా స్థలం ఉంటుంద'ని అంటారు. ఆధునిక బుర్జువా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో వ్యక్తి స్వేచ్ఛ, సమావేశ స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ వంటివన్నీ చట్టబద్ధంగా కనిపిస్తాయి. కానీ, ప్రజల ఉద్యమాల ద్వారా దోపిడి వ్యవస్థను తొలగించి సమానత్వ ఆధారిత వ్యవస్థను స్థాపించే అవకాశాలు కనిపిస్తే ఆ హక్కులన్నీ అణచివేస్తారు. అప్పుడే బూర్జువా ప్రజాస్వామ్యపు కాంతివంతమైన ముసుగుకు లోపల వున్న నిరంకుశత్వపు ధోరణుల అసలు రూపం బట్టబయలవుతుంది. 50 ఏళ్ల క్రితం అంతర్గత అత్యవసర పరిస్థితిలో అదే చూశాం. ఇప్పుడు మోడీ ప్రభుత్వ హయాంలో అప్రకటిత అత్యవసర పరిస్థితుల్లోనూ మనం చూస్తున్నది అదే!

1977 ఎన్నికలలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా అత్యంత నిర్ణయాత్మకంగా స్పందించినవారు భారతదేశంలోని సాధారణ ప్రజలు. ముఖ్యంగా మన జనాభాలోని పేద, గ్రామీణ ప్రజలు. వాస్తవానికి, అత్యవసర పరిస్థితి సమయంలో విధించిన కొన్ని షరతులను సడలించడం ద్వారా మాత్రమే ఎన్నికలు జరిగాయి (ఎమర్జెన్సీని పూర్తిగా ఎత్తివేయలేదు). ఇందిరా గాంధీ, కాంగ్రెస్ భారత ప్రజల చేతిలో అవమానకరమైన ఓటమిని చవిచూసిన తర్వాతే అసలు అత్యవసర పరిస్థితి ఎత్తివేయబడింది.

యాభై ఏళ్ల కిందటి ఎమర్జెన్సీ మనకు నేర్పిన గొప్ప పాఠమేమిటంటే, ప్రజలదే పరమాధికారం (పీపుల్ ఆర్ సుప్రీమ్). వారిని అణచివేసే వారు ఎంతటి శక్తిమంతులైనా, ఎంత గొప్ప వ్యక్తులైనా, అణచి వేయడానికి ఎటువంటి అధికార వ్యవస్థను ఉపయోగించినా ప్రజలు భరించరు. తిరస్కరిస్తారు. తిరగబడతారు. అదే సమయంలో ప్రజల పక్షాన, ప్రజలతో కలిసి సాగించాల్సిన పోరాటాన్ని పట్టుదలగా, ముందుకు తీసుకుపోవాల్సిన అవసరాన్ని కూడా ఇది మనకు గుర్తు చేస్తుంది.

/ వ్యాసకర్త సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి /

సోలార్ పవర్ పేరుతో రైతుల భూములు పందేరం!

సమస్య

వై.కేశవరావు

నేడు సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఏర్పడింది. బొగ్గు, గ్యాస్ ఆధారిత ఉత్పత్తి కన్నా సూర్యరశ్మి, గాలి నుండి విద్యుత్ ఉత్పత్తి చౌకగాను, లాభసాటిగాను ఉండడంతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఏర్పడింది. టాటా పవర్ సిస్టమ్స్, అదానీ సోలార్ వంటి 8 కార్పొరేట్ కంపెనీలు ప్యానెల్స్ పరికరాలు తయారీ రంగంలో, విద్యుత్ ఉత్పత్తి రంగంలో ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కంపెనీలకు పలు రకాల రాయితీలు ఇస్తున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ప్రకటించింది. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం జీవో నెంబర్ 37లో సోలార్ పవర్ ప్లాంట్‌కు 30 ఏళ్ల లీజుకు భూమి ఇచ్చే విధానాన్ని ప్రకటించింది. రైతుల భూమికి ఏటా రూ.31,000 ప్రభుత్వ భూమి అయితే రూ.15,000 కౌలు చెల్లించాలి. ప్రతి రెండు సంవత్సరాలకు 5 శాతం కౌలు పెంచాలి. రాయలసీమ జిల్లాల రైతులకు లాభదాయకమని ప్రచారం చేస్తూ పలు కంపెనీలకు గ్రామాలవారీగా కేటాయిస్తుంది.

ఇప్పటికే రాష్ట్రంలో పెంటగాన్, రివ్యూ వ్యోమన్, ఆక్మే, రిన్యూ విక్రమ్ వంటి సంస్థలు రైతులతో అగ్రిమెంట్లు చేసుకున్నాయి. 30 సంవత్సరాలకు రూ.30 వేలు కౌలు, రెండు సంవత్సరాలకు 5 శాతం కౌలు పెంపు ప్రకారం తీసుకుంటున్నారు. కొంతమంది రైతుల భూములు అతి చౌకగా కొనేస్తున్నారు. ఈ భూములపై బ్యాంకులలోను ప్రైవేటు వ్యక్తుల వద్ద ఉన్న అప్పులన్నీ చెల్లించి అప్పగించాలి. ఈ భూమిపై రైతు 30 ఏళ్ల పాటు ఏ విధమైన లావాదేవీలూ నడపరాదు. ఈ భూములపై కంపెనీలు బ్యాంకులలో తనఖా పెట్టి దీర్ఘకాలిక రుణాలు తీసుకోవడానికి హక్కు పొందుతారు. ఈ భూములను మరొకరికి లీజుకు ఇవ్వడానికి హక్కు కలిగి ఉంటారు. ఈ భూములలో సోలార్ ప్యానళ్లతో పాటు వివిధ రకాల కట్టడాలు నిర్మించుకునే హక్కులు పొందుతారు. భూమి యజమాని ఇన్‌కమ్‌టాక్స్‌గాని ఇతరత్రాగాని ప్రభుత్వ సంస్థకు చెల్లించాల్సి ఉంటే వాటిని మినహాయించి కౌలు చెల్లిస్తారు.

ఒకసారి రైతు చేతి నుండి కంపెనీ చేతికి వెళ్ళిన భూమి... 30 సంవత్సరాల తర్వాత...ఆ భూమి స్వరూపం, స్వభావం ఎలా ఉంటుందో ఊహించలేము. 30 ఏళ్ల అనంతరం ఆ భూమి తిరిగి సజావుగా రైతుకు వస్తుందని చెప్పలేము. సోలార్ ప్యానెల్ వ్యర్థాలతో భూమి స్వభావం ఎలా ఉంటుందో కూడా తెలియదు. సరిహద్దులు చెరిగిపోతాయి. రహదారులు, సాగునీటి కాలువలు తొలగిపోతాయి. నేడు ఆక్వా కల్చర్ ప్రాంతంలో పేదల భూములు పెద్ద పెద్ద చెరువులలో కలిసిపోయిన చోట తిరిగి ఆ భూమిని విడగొట్టుకోవడం అవసరాలకు అమ్ముకోవడం దుర్లభమైంది. ఎంతోకొంత ధరకు యజమానికి అప్పగించడం తప్ప మార్గం లేదు. ఆక్వా సాగు నుండి పంట భూములుగా మార్చుకోవడానికి మూడు నాలుగు సంవత్సరాలు లీషింగ్ చేయాల్సి వచ్చింది. అయినా ఆ భూముల యథాతథ స్థితి పొందలేదు.

భూములు తిరిగి వస్తాయా?

ఒకసారి రైతు చేతి నుండి కంపెనీ చేతికి వెళ్ళిన భూమి...30 సంవత్సరాల తర్వాత...ఆ భూమి స్వరూపం, స్వభావం ఎలా ఉంటుందో ఊహించలేము. 30 ఏళ్ల అనంతరం ఆ భూమి తిరిగి సజావుగా రైతుకు వస్తుందని చెప్పలేము. సోలార్ ప్యానెల్ వ్యర్థాలతో భూమి స్వభావం ఎలా ఉంటుందో కూడా తెలియదు. సరిహద్దులు చెరిగిపోతాయి. రహదారులు, సాగునీటి కాలువలు తొలగిపోతాయి. నేడు ఆక్వా కల్చర్ ప్రాంతంలో పేదల భూములు పెద్ద పెద్ద చెరువులలో కలిసిపోయిన చోట తిరిగి ఆ భూమిని విడగొట్టుకోవడం అవసరాలకు అమ్ముకోవడం దుర్లభమైంది. ఎంతోకొంత ధరకు యజమానికి అప్పగించడం తప్ప మార్గం లేదు. ఆక్వా సాగు నుండి పంట భూములుగా మార్చుకోవడానికి మూడు నాలుగు సంవత్సరాలు లీషింగ్ చేయాల్సి వచ్చింది. అయినా ఆ భూముల యథాతథ స్థితి పొందలేదు. పాతిక సంవత్సరాలకు పూర్వమే కుప్పంలో ఇజ్రాయిల్ కంపెనీకి అప్పగించిన భూములు తిరిగి రైతుకు చేరడానికి దశాబ్దం పైగా పట్టిన అనుభవం ఉన్నది.

కంపెనీలకు వరప్రసాదం

సోలార్ కంపెనీల పత్రాలను పరిశీలిస్తే అనేక ఆసక్తికర విషయాలు ఉన్నాయి. రోజుకు 2 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్ ఏర్పాటుకు 5 నుండి 6 ఎకరాల భూమి అవసరం. ప్లాంట్ ఏర్పాటుకు 9 నుండి 12 కోట్లు అవుతుందని కంపెనీలు డాక్యుమెంట్లు తెలియజేస్తున్నాయి. ఈ పెట్టుబడిలో 80 శాతం నుండి 90 శాతం వరకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి. షేరు లక్ష రూపాయలు చొప్పున కోట్లు పోగు చేస్తున్నారు. రోజుకు 8 వేల నుండి 9 వేల యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ఒక ఏడాదికి రూ. 1.5 నుండి రూ. 2 కోట్లు నికర ఆదాయం వస్తుంది. 4 నుండి 6 సంవత్సరాలలో పెట్టిన పెట్టుబడులు యావత్తు వెనక్కి వస్తాయి. ఆపైన 20-25 సంవత్సరాలు నిర్వహణ ఖర్చులు తప్ప ఇంధన ఖర్చులు కానీ, ఇతర ఖర్చులు గాని లేవు. సోలార్ విద్యుత్ కంపెనీలకు ట్రాన్స్‌మిషన్ సమస్య లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ఇటీవలే రెగ్యులేటరీ కమిషన్ యాక్సిస్ పవర్ కంపెనీ నుండి యూనిట్‌కు రూ.4.62 పైసలకు అగ్రిమెంట్ చేసుకుంది. కంపెనీల డాక్యుమెంట్ల ప్రకారం 40 నుండి 50 కోట్ల ఆదాయం వస్తుంది. అదే ప్లాంటులో సోలార్ ప్యానళ్లతో పాటు విండ్ మిల్స్ కూడా ఏర్పాటు చేయవచ్చు. దీనిని హైబ్రిడ్ పవర్ సిస్టమ్ అంటారు. హైబ్రిడ్ పవర్ ప్లాంట్లు మరింత లాభాలు పోగేస్తాయి. 2 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్ వల్ల కంపెనీకి ఒక ఎకరాపై వచ్చే ఆదాయం రూ.8 కోట్లు. రైతుకు ఒక ఎకరానికి 30 సంవత్సరాలలో చెల్లించేది కేవలం రూ.13 లక్షలు మాత్రమే.

రాష్ట్ర ప్రభుత్వ విధానాలు

రాష్ట్ర ప్రభుత్వం సోలార్ పథకం రైతులకు లాభదాయకమని, రైతుల

భూములు ఇవ్వాలని అధికారులు, నాయకులు ప్రచారం చేస్తున్నారు. మరొకవైపు గోదావరి-బనకచర్ల సాగునీటి పథకం మూడేళ్లలో పూర్తి చేస్తామని రాయలసీమలో ప్రతి ఎకరానికి సాగునీరు ఇస్తామని చెప్తుంది. రాబోయే కాలంలో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ 'ఫుడ్ పార్క్' ఏర్పాటు చేస్తామని చెప్తున్నది. ప్రతి రైతుకు డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్స్ సబ్సిడీపై ఇస్తామని చెప్తున్నది. ప్రభుత్వం చెప్పేది ఏది నమ్మాలో తెలియడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం 11 లక్షల ఎకరాలు పరిశ్రమకు ఇవ్వాలని, పరిశ్రమ అధిపతులు ఎక్కడ అడిగితే అక్కడ ఇవ్వాలని అధికారులను ఆదేశించింది.

ప్రత్యామ్నాయం లేదా?

చౌక విద్యుత్ ఉత్పత్తికి, పరిశ్రమలు స్థాపించడానికి ఎవరూ వ్యతిరేకం కాదు. చిక్కంతా ప్రభుత్వ విధానాలలోనే. నేడు ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్తులో మూడవ వంతు చైనాలో ఉత్పత్తి అవుతుంది. 2035 నాటికి ప్రపంచ సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో 50 శాతానికి చేరాలని ప్రణాళిక ప్రకటించింది. చైనాలో ఏ ఒక్క రైతు నుండి భూమి తీసుకోవడం లేదు. రాళ్ల గుట్టలుగా ఉన్న కొండలు, ఇసుక ఎడారులను సౌర విద్యుత్ కేంద్రాలుగా మారుస్తుంది. మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు భూములను అప్పగించడమే పనిగా పెట్టుకున్నాయి.

రైతాంగం తమ భూములను కాపాడుకొనేందుకు పోరాటమే మార్గం.

/ వ్యాసకర్త రైతుసంఘం సీనియర్ నాయకులు /

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. M/s సీతారామ ట్రేడర్స్, శ్రీశైలం రోడ్, మాచర్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522426 (ఋణగ్రహీత).
2. శ్రీ గోగిరెడ్డి శివారెడ్డి, తండ్రి: లక్ష్మారెడ్డి, హెచ్.నెం. 5-94/2, సుబ్బారెడ్డిపాలెం గ్రామం, నాగులవరం, మాచర్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522426 (ఋణగ్రహీత).
3. శ్రీ అల్లు రామ బ్రహ్మ రెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి, హెచ్.నెం. 5-91/1, సుబ్బారెడ్డిపాలెం గ్రామం, నాగులవరం, మాచర్ల, ఆంధ్రప్రదేశ్ 522426 (ఋణగ్రహీత).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s సీతారామ ట్రేడర్స్, పార్టనర్స్: గోగిరెడ్డి శివారెడ్డి & అల్లు రామ బ్రహ్మ రెడ్డి (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 32,20,000/- (అక్షరాల ముప్పై రెండు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 16.06.2023 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 18.10.2023 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు వార్తాపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 25.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 29,42,529.36/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల నలభై రెండు వేల ఐదు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, మాచర్ల మండలం, సొసైటీ కాలనీ, సాయిబాబా గుడి దగ్గర, సమీప డి.నెం. 14-2-243, ఆర్.యస్. నెం. 1350/బి లో 220 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీ గోగిరెడ్డి శివారెడ్డి, తండ్రి: లక్ష్మా రెడ్డి పేరున గలదు. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్ :శ్రీ గోగిరెడ్డి శివారెడ్డి, తండ్రి: లక్ష్మా రెడ్డి.

తేది: 25.06.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

మరువాడ వద్ద ఏనుగులు హల్‌చల్

ప్రజాశక్తి -వంగర

విజయనగరం జిల్లా వంగర మండలంలోని పాత మరువాడ సమీపంలోని కొండ ప్రక్కన గజరాజుల గుంపు బుధవారం హల్ చల్ చేశాయి. తెర్లాం మండలం మీదుగా వచ్చిన గజరాజులు మండలంలోని మరువాడ కొండ ప్రాంతానికి ప్రవేశించాయి. తొమ్మిది ఏనుగులు ప్రధాన రోడ్డు పక్కన ఉన్న కొండ ప్రాంతంలో సంచరించడంతో ప్రయాణికులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడ్డారు. గతంలో వచ్చిన ఈ గజరాజుల గుంపు మండలంలోని శ్రీహరిపురం, నీలయ్యవలస, బాగంపేట సంగాం, శివ్వాం తదితర గ్రామాల్లో సంచరించి చెరకు, వరి , మొక్కజొన్న పంటలను ధ్వంసం చేశాయి. పశువులపై దాడి చేశాయి. తాజాగా ఇప్పుడు మండలంలోకి ప్రవేశించాయి. ఇవి ఎటువైపు ప్రయాణించి ఎటువంటి నష్టం కలిగిస్తాయోనని మండల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ఏనుగులను అటవీ ప్రాంతానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు. సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ హరి రమణరావు రెవెన్యూ సిబ్బందితో గ్రామంలో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఏనుగులను చూసేందుకు అవి సంచరిస్తున్న ప్రాంతానికి పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకోవడంతో వంగర పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని బందోబస్తు నిర్వహించారు.

'మురుగునీటి శుద్ధి'ని పరిశీలించిన 'చెప్కో' బృందం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగరంలో భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ నుంచి తిరుపతికి వచ్చిన కేంద్ర ప్రభుత్వ ప్రజారోగ్య, పర్యావరణ ఇంజనీరింగ్ సంస్థ (చెప్కో) అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్యతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అమృత్‌లో భాగంగా యుజిడి నెట్వర్క్ ప్రధాన పైప్‌లైన్, మెయిన్ లైన్ సమస్యలను పరిష్కరించేందుకు చెప్కో విభాగం అడ్వైజరీ కమిటీ సభ్యులైన చౌరాసియా, అమిత్ లు తిరుపతికి చేరుకున్నారు. బుధవారం ఉదయం భూగర్భ డ్రైనేజీ యుజిడి నెట్వర్క్ ప్రధాన సమస్యగా ఉన్న రేణిగుంట రోడ్డులో భూమిలోకి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రధాన పైప్‌లైన్ చాలా కాలం క్రితం ఏర్పాటు చేశారని, ప్రధానంగా ఉన్న సమస్యలను, తదితర విషయాలను కమిషనర్ అడ్వైజరీ కమిటీ బృందానికి వివరించారు. అనంతరం సభ్యులు నెట్వర్క్ ప్రొబ్లం ఉన్న అన్ని ప్రాంతాల్లో పరిశీలించి సమస్య పరిష్కారం కొరకు చేయాల్సిన ఏర్పాట్లపై నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. అలాగే తూకివాకం వద్ద నున్న మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. నగరం నుండి మురుగునీరు వస్తున్న విధానం, శుద్ధి చేయడం, పరీక్షలు చేసిన అనంతరం నీటిని తిరిగి వినియోగించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ మురుగునీటి శుద్ధి విధానాన్ని ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. ఇక్కడ శుద్ధి చేసిన నీటిని రెండు విధాలుగా వినియోగిస్తామని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని కొంత భాగం ల్యాంకో ఫ్యాక్టరీ కి, కొంత నీటిని చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. కమిటీ సభ్యులు రైతులతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు.

RBL BANK
ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్
కంట్రోలింగ్ ఆఫీసు: వన్ ఇండియా బుల్స్ సెంటర్, టవర్ 2బి, 6వ అంతస్తు, 841, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి-400013.
నేషనల్ ఆపరేషన్ సెంటర్: టెక్నిప్లెక్స్-1, 9వ అంతస్తు, ఆఫ్ వీర్ సావర్కర్ ఫ్లైఓవర్, గోరేగావ్ (వెస్ట్), ముంబయి-400062
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: ఆర్‌బిఎస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం.6-3-865, గ్రౌండ్ ఫ్లోర్, మైహోమ్ జూపల్లి, గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా, గ్రీన్ ల్యాండ్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) కింద సెక్యూరిటైజేషన్ నోటీసు

మేము, ఆర్‌బిఎస్ బ్యాంక్ లిమిటెడ్ దిగువవున్న కాలమ్ నెం.2లో పేర్కొన్న దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్, మీ ఖాతా అసలు మరియు వడ్డీ చెల్లింపు/తిరిగిచెల్లింపు చేయడంలో మీరు చేసిన డిఫాల్ట్‌ల కారణంగా మా ఖాతాలలో నాన్-పర్ఫార్మింగ్ ఖాతాగా వర్గీకరించబడిందని మీకు తెలియజేస్తున్నాము. ఇప్పుడు మీరు ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్‌కు మొత్తం బకాయిలు మరియు దానిపై మరింత వడ్డీతో చెల్లించాలి. మా పదే పదే డిమాండ్లు ఉన్నప్పటికీ, మీరు మీ ఖాతా(ల)లో ఉన్న మొత్తా(ల)ను చెల్లించలేదు మరియు మీరు మీ బాధ్యతలను తీర్చలేదు. అందువలన, నోటీసు తేది నుండి 60 రోజుల లోపు పైన పేర్కొన్న మొత్తాలను మరియు వర్తించే అదనపు వడ్డీతో పాటు, ఒప్పంద రేట్లు, ఖర్చులు, ఛార్జీలు, ఇతర పైకంతో పూర్తిగా చెల్లించాలని డిమాండ్‌చేస్తూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద మేము నోటీసు జారీచేశాము.

క్ర. సం.	రుణగ్రహీత పేరు, రుణ మొత్తం మరియు రుణ ఖాతా నెం.	తనఖాపెట్టిన ఆస్తి వివరణ	ఎన్‌పిఏ తేది & బాకీపడిన మొత్తం
1	1) శ్రీమతి చింతపల్లి స్వాతి (రుణగ్రహీత &తనఖాదారు), డి.నెం.2-73ఏ, ఎస్‌సి కాలనీ, అముదాలపల్లి, ఉంగుటూరు, ఉంగుటూరు మండలం, విజయవాడ, కృష్ణా-521312, ఆంధ్రప్రదేశ్, ఇండియా. ఇక్కడ కుడా: రక్షిత్ ఆటోమొబైల్స్, షాప్ నెం.2, 48-13-41/9, ఆయుష్ హాస్పిటల్ రోడ్, శ్రీ రామచంద్ర నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520004. 2) శ్రీ చింతపల్లి హరీష్ బాబు (సహ-రుణగ్రహీత), డి.నెం.2-73ఏ, ఎస్‌సి కాలనీ, అముదాలపల్లి, ఉంగుటూరు, ఉంగుటూరు మండలం, విజయవాడ, కృష్ణా-521312, ఆంధ్రప్రదేశ్, ఇండియా. Loan Account No.: 809006599934	ఆస్తి యొక్క షెడ్యూల్: సర్వే నెం.254, డోర్ నెం.23-1-122, అసెస్‌మెంట్ నెం.1143032941, గుండిమెడ గ్రామం, గుంటూరు జిల్లా పరిధి, మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు టౌన్ సర్వే కాదు, గుంటూరు జిల్లా పరిధిలోని ఇంటితో ఆర్‌సిసి బిల్డింగ్‌తోపాటుగా 274.2 చ.గ.లు లేదా 229.22 చ.మీ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: కాట్రగడ్డ రామ్ మోహన్ రావు ఆస్తి, దక్షిణం: సముద్రాల విజయ్ కుమార్ మరియు ఉమ్మడి దారి మార్గం, పడమర: గద్దె విజయలక్ష్మి ఆస్తి, ఉత్తరం: కాట్రగడ్డ సత్యనారాయణ ఆస్తి.	ఎన్‌పిఏ తేదీ: 04.06.2025 పూర్తి మొత్తం: 13.06.2025 నాటికి బకాయిలు మొత్తం రూ.31,46,634.80 డిమాండ్ నోటీసు తేదీ: 13.06.2025

ఇప్పుడు ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి మీ బకాయిలను పూర్తిగా తీర్చడానికి నిబంధనల ప్రకారం అందించిన పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులోని విషయాలను ఇందుమూలంగా ప్రచురిస్తున్నారు, విఫలంచెందితే, మేము ఎటువంటి సూచన లేకుండా, పేర్కొన్న చట్టం కింద ఇవ్వబడిన ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకోవడం ద్వారా మీరు మాకు అనుకూలంగా సృష్టించిన కింది సెక్యూరిటీని అమలు చేయడానికి మేము నిర్బంధించబడతాము. రుణగ్రహీత మరియు పేర్కొన్న ఆర్థిక చట్టం కింద హామీదారులకు వ్యతిరేకంగా ఆర్‌బిబ్యాంక్‌కు అందుబాటులో ఉన్నహక్కులు మరియు పరిష్కారాలకు పక్షపాతం లేకుండా ఈ ప్రచురణ చేయబడిందని దయచేసి గమనించండి. పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(13)ప్రకారం, మీరు పైన పేర్కొన్న సెక్యూరిటీని డిస్పోజింగ్ లేదా లావాదేవీలు లేదా పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయడం నుండి నిరోధించబడ్డారని/నిషేధించబడ్డారని కూడా మీరు గమనించాలి.

ప్రదేశం: విజయవాడ, తేదీ: 26.06.2025 అధీకృత అధికారి, ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్.

బతికుండగానే చంపేశారు..!

- స్థలం కోసం నకిలీ రిజిస్ట్రేషన్
- తాడిపత్రిలో వృద్ధురాలి ఫిర్యాదు

ప్రజాశక్తి-తాడిపత్రి

లక్ష్మీదేవి

ఐదు సెంట్ల స్థలాన్ని కాజేసేందుకు బతికున్న వృద్ధురాలిని రికార్డుల పరంగా చంపేశారు. తమను ఎవరుడుగు తారులే అన్న దీమాతో అన్ని చోట్లా తప్పుడు పత్రాలు సృష్టించి ఏకంగా స్థలాన్ని వారిపై రాయించుకున్నారు. బాధిత వృద్ధురాలు స్థలంపై వాకబు చేయడంతో ఈ నకిలీ రిజిస్ట్రేషన్ వ్యవహారం గట్టురట్టు అయ్యింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్లో నకిలీ రిజిస్ట్రేషన్ వ్యవహారంపై కేసు నమోదు అయ్యింది. తాడిపత్రిలో వెలుగు చూసిన ఈ నకిలీ బాగోతానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

తాడిపత్రి సమీపంలోని నందలపాడులో నివాసం ఉంటున్న వృద్ధురాలు నక్కలోళ్ల లక్ష్మీదేవికి ఐదు సెంట్ల భూమి ఉంది. ఈ భూమి తనను పోషిస్తున్న వారికి తన తర్వాత చెందేలా వీలునామా రాశారు. వృద్ధురాలి అమాయకత్వాన్ని ఆసరా చేసుకున్న కొందరు మోసగాళ్లు ఆమె మరణించిందని, ఆ వృద్ధురాలు తమ కుటుంబ సభ్యురాలని తప్పుడు పత్రాలు చూపించి ఆ స్థలాన్ని మరొకరికి విక్రయించారు. దీనికి సంబంధించి కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ కూడా చేయించారు. తాడిపత్రిలో రిజిస్ట్రేషన్ చేయిస్తే ఈ వ్యవహారం బయట పడుతుందని భావించి అనంతపురం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఈ తతంగాన్ని నడిపారు. అయితే ఇటీవల ఈ స్థలంపై ప్రయివేటు కంపెనీలో రుణం పొందేందుకు వృద్ధురాలు ప్రయత్నించగా తన స్థలం ఇతరులపై రిజిస్ట్రేషన్ అయినట్లు తెలిసింది. వెంటనే ఆమె కుటుంబ సభ్యులతో కలిసి అనంతపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులను కలిశారు. తాను బతికుండగానే చనిపోయినట్లు ఎలా రిజిస్ట్రేషన్ చేశారంటూ సబ్‌రిజిస్ట్రార్ రమణారావును నిలదీశారు. సమస్య పెద్దది కావడంతో దీనిని సరిదిద్దేందుకు సబ్‌రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ పత్రాలను రద్దు చేస్తామని ఆమెకు తెలిపారు. అయితే ఎన్ని రోజులు గడిచినా నకిలీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయలేదు. దీంతో బాధిత వృద్ధురాలు జిల్లా గ్రీవెన్స్‌కు వెళ్లి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు దీనిపై మండల రెవెన్యూ అధికారులు విచారణ చేసినా సమస్యను పరిష్కరించలేకపోయారు. చేసేదేమీ లేక వృద్ధురాలు ఏఎస్పీ రోహిత్ కుమార్‌ను కలిసి తన గోడును వెళ్లబోసుకుంది. వెంటనే నకిలీ రిజిస్ట్రేషన్‌పై కేసు నమోదు చేయాలంటూ తాడిపత్రి పట్టణ పోలీసులను ఎఎస్‌పి ఆదేశించారు. వృద్ధురాలి ఫిర్యాదు మేరకు 318(4), 340(2), 61(2) సెక్షన్ల కింద నమోదు అయ్యాయి.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ('సెక్యూర్డ్ క్రెడిటర్', దాని వారసులు మరియు అసైన్డ్‌లను కలిగి ఉంటుంది) మరియు క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారు(లు) ('రుణగ్రహీతలు', దీనిలో అతని/ఆమె/వారి సంబంధిత వారసులు, అసైన్డ్‌లు మరియు వారసులు ఉన్నారు) మధ్య కుదిరిన రుణ ఒప్పందం ప్రకారం గృహ రుణ సౌకర్యం మంజూరు చేయబడింది.
దిగువ సంతకందారు సెక్యూర్డు క్రెడిటార్ (' అధీకృత అధికారి') యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ('రూల్స్') యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా ప్రత్యేకంగా నోటీసులో పేర్కొన్నట్లు మరియు రుణ ఒప్పందం అనుసరించి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారు(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారు(లు) డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెంది మరియు నిర్లక్ష్యంగా కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ఆస్తుల యొక్క లాంఛనప్రాయ స్వాధీనతా తేదితోపాటుగా వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర సం.	రుణగ్రహీత(ల) పేరు/ రుణ ఖాతా నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	లక్ష్మీ శ్రీనివాస్ కిలారి/ శ్రీ వత్సల గుమ్మడి/ LBVJW00001229277	షెడ్యూల్: కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, వుయ్యూరు రెవెన్యూ మండలం, వుయ్యూరు సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, వుయ్యూరు పొలిమేరలు గండిగుంట గ్రామ పంచాయతీ ఏరియా, వుయ్యూరు గ్రామం, పై పేరా 5లో పేర్కొన్నట్లుగా, వుయ్యూరు గ్రామం రీసర్వే నెం.589/1లోని ఎక 0.60 సెంట్లకులోగల 5వ సంపూర్ణ హక్కులు ఉత్తరం వైపుకు ఎక 0.29 సెంట్లు మీకు విక్రయించబడింది 532 చదరపు లింకులు పల్లం భూమి మరియు దాని సరిహద్దులు: తూర్పు: చోడవరపు చంద్రశేఖర్ రావు కుమారుని భూమి, దక్షిణం: ఈ నెంబరులోని భూమిని గోగినేని వెంకట సుబ్బయ్యకు విక్రయించారు, పడమర: వుయ్యూరు నుండి ఇందుపల్లి రోడ్డు, ఉత్తరం: చోడవరపు రత్నం మరియు కొనరపు వెంకట్‌రావుకు చెందిన కొంత భూమి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య ఎక0-29 సెంట్లు 532 చదరపు లింకుల తరి భూమి (పల్లం) 0.120 హెక్టార్లకు సమానం, అన్ని సౌలభ్య హక్కులను కలిగిఉన్న తరి భూమిని అమ్మి మీకు అప్పగించారు/ లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ: 23.06.2025	06.01.2025 Rs. 49,52,051.92/-	వుయ్యూరు

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారు(లు) మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8&9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: 26 జూన్, 2025, ప్రదేశం: వుయ్యూరు అధీకృత అధికారి, సెక్యూర్డు క్రెడిటార్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీత: M/s ఆర్ యస్ నేచురల్ ఆయిల్స్ అండ్ ఫుడ్స్, ప్రొప్రయిటర్: శ్రీ రంపతోటి రాజేష్, తండ్రి: శ్రీ ఆర్ నాగేశ్వరరావు, డోర్ నెం. 8-22-20/2, సీతారామ్‌నగర్, 3వ లైన్, గుంటూరు-522 001. ప్రత్యామ్నాయ చిరునామా: 1. శ్రీ రంపతోటి రాజేష్, తండ్రి: శ్రీ ఆర్ నాగేశ్వరరావు, డోర్ నెం. 15-14-100/C, 5వ లైన్, ఆర్‌టిసి కాలనీ, గుంటూరు-522001. మరియు డోర్ నెం. 14-121, అంగలకుదురు పోస్ట్, చావవారిపాలెం గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా-522 211. హామీదారు: శ్రీ రంపతోటి నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ పోతురాజు, డోర్ నెం. 15-14-100/C, 5వ లైన్, ఆర్‌టిసి కాలనీ, గుంటూరు-522001. ప్రత్యామ్నాయ చిరునామా: డోర్ నెం. 14-121, అంగలకుదురు పోస్ట్, చావవారిపాలెం గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా-522 211.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s ఆర్‌యస్ నేచురల్ ఆయిల్స్ అండ్ ఫుడ్స్, తనఖదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 21,54,251/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల యాభై నాలుగు వేల రెండు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 02.11.2022 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 10.01.2023 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు) వార్తాపత్రికలలో తేది 12.01.2023న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 21.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 31,10,286.29/- (అక్షరాల ముప్పై ఒక లక్ష పదివేల రెండు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, తక్కెళ్లపాడు గ్రామం, న్యూ గుంటూరు మున్సిపల్ పరిధి, డి.నెం. 4, ప్లాట్ నెం. 113 లో 240 చ॥గ॥ల లేదా 266.66 చ॥మీ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలంలో ఎపియస్‌ఆర్‌టిసి యస్‌సి & యస్‌టి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సోసైటి. హద్దులు డీడ్ ప్రకారం.
టైటిల్ హోల్డర్ : శ్రీ రంపతోటి రాజేష్, తండ్రి: శ్రీ రంపతోటి నాగేశ్వరరావు.

తేది: 21.06.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

AXIS BANK LIMITED
రీటైల్ లెండింగ్ మరియు చెల్లింపు గ్రూపు (లోకల్ ఆఫీస్/శాఖ) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డో.నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (3)తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే, మీ అభ్యర్థన పై దిగువ పేర్కొన్న వ్యక్తి(లు) బ్యాంకు పేరున ఇంట్రస్ట్ చూపి దాని ద్వారా వివిధ ఆస్తుల పై ఆర్థిక సహాయం రూపేన సమయానుసారం వివిధ రుణ సదుపాయాలు మంజూరు పొందినారు. బ్యాంకు పేరునా సెక్యూరిటీ ఇంటరెస్ట్ చూపి టైటిల్ డీడ్స్ డిపాజిట్ రూపంలో తాకట్టు పెట్టిన ఆస్తు(లు) వివరాలు క్రింద వివరించబడినవి. బ్యాంకు వారికి బాకీ మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్-పర్ఫమింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. సంబంధిత ఖాతాలలో పేర్కొనబడిన డిమాండ్ నోటీసుల తేదీల ప్రకారం బ్యాంకుకు బాకీపడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపబడిన కాని తపాలా శాఖ చేత వెనుకకు పంపించబడినది, కావున ఈ నోటీసు జారీచేయబడుతుంది.

క్ర సం.	దరఖాస్తుదారులు/సహ దరఖాస్తుదారులు/ హామీదారులు పేర్లు/ అకౌంట్ నం.	బకాయి మొత్తం రూ.లో	సమానంగా తనఖాని అందించే ఆస్తులు
2	1. శ్రీ.కాసా విజయ భాస్కర్, తండ్రి. కాసా కబ్బయ్య, ఫ్లాట్ నం.301, శ్రీ లక్ష్మి నిలయం, 1వ లైన్, శ్రీ లక్ష్మీ నగర్, మెయిన్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522304. ఇక్కడ కూడా : శ్రీ కాసా విజయ భాస్కర్, తండ్రి. కాసా కబ్బయ్య, ఫ్లాట్ నం.510, నాలుగవ అంతస్తు, 3వ బ్లాక్, డో.నం.496, డో.నం.10.210 వద్ద, ప్రైమ్ ఆర్కెడ్, ప్లాటినం కంట్రీ, గోరంట్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034. 2. శ్రీమతి. కనక దుర్గా భార్గవి యతిరాజుల, భర్త. కాసా విజయ భాస్కర్, ఫ్లాట్ నం.301, శ్రీ లక్ష్మీ నిలయం, గోరంట్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522304. ఇక్కడ కూడా : శ్రీమతి. కనక దుర్గా భార్గవి యతిరాజుల, భర్త. కాసా విజయ భాస్కర్, డో.నం.3-31ఎ, ఫ్లాట్ నం.ఎఫ్‌ఎఫ్-1, బృందావన్ రెసిడెన్సీ, వేమినేని రామస్వామి వీధి, రామావరప్పాడు, మెయిన్ రోడ్డు వద్ద, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521108. డిమాండ్ నోటీసు తేది : 19.05.2025 ఎన్‌పిఎ తేది : 05.05.2025	14.05.2025 నాటికి ఉన్న బకాయి మొత్తం రూ. 34,79,759.02/- (ముప్పై నాలుగు లక్షల డెభై తొమ్మిది వేల ఏడు వందల యాభై తొమ్మిది రూపాయల రెండు పైసలు మాత్రమే) తో కలిపి వడ్డీ ఒప్పంద రేటు వద్ద తదుపరి వర్తించని వడ్డీ.	షెడ్యూల్- ఎ : గుంటూరు జిల్లా, కొరిటేపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ గోరంట్ల గ్రామం యొక్క బేరింగ్ డో.నం.496, ఎ.లు. 5.54 సెంట్లు. ఐదు బ్లాకులు కలిగిఉన్న ప్లాటినం కంట్రీ పరిధి 14615.83 చ.గ.లు. ఉన్న హద్దులు : (1వ బ్లాక్) : తూర్పు : గమిని తాతారావుకు చెందిన ఆస్తి 33 అ.లు. వెడల్పు రోడ్డు ఇతరుల సైట్ మరియు 30 అ.లు. రోడ్డు, దక్షిణం: చలువాది వీరయ్యకు చెందిన ఆస్తి, పడమర : చలువాది రాఘవయ్యకు చెందిన ఆస్తి, ఉత్తరం : జల్లేపల్లి కోటయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి. ఈ సరిహద్దుల సైట్ పరిధి 14615.83 చ.గ.లు. లేదా 12220.73 చ.మీ.లు. తో కలిపి అన్నీ సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలు మొదలైనవి. "ప్రైమ్ ఆర్కెడ్" పేరుగా 3వ బ్లాక్ 2615.16 చ.గ.లు. ఖాళీ సైట్ ఉన్న హద్దులు : తూర్పు : ప్లీసెంట్ ఆర్కెడ్ పేరుగా 4వ బ్లాక్ ఆస్తి, దక్షిణం: విక్రేత మరియు ఇతరుల ద్వారా విడుదలైన 33 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : చలువాది రాఘవయ్యకు చెందిన ఆస్తి, ఉత్తరం : జల్లేపల్లి కోటయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి. ఈ సరిహద్దుల పరిధి 2615.16 చ.గ.లు. లేదా 2186.62 మీ.లు. షెడ్యూల్-బి : సైట్ అవిభక్త, పేర్కొనబడని మరియు విడదీయలేని వాటా కొలత 48.88 చ.గ.లు. లేదా 40.868 చ.మీ.లు. సైట్ మొత్తం వాటా పరిధి మరియు ప్రైమ్ ఆర్కెడ్ యొక్క నాలుగవ అంతస్తులో ఒక ఫ్లాట్ నం.510తో పాటు ప్లింత్ ఏరియా 1200 చ.అ.లు. సాధారణ మరియు కార్ పార్కింగ్ ఏరియాలు, పై సైట్ వాటా నిర్మాణం మరియు పేర్కొన్న ఫ్లాట్ ఉన్న హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, మరియు ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం.508 మధ్య లిఫ్ట్, పడమర : ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం.509 మధ్య కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టుస్కై.
3	1. శ్రీ.తిర్వార్తి వెంకటలక్ష్మి నరసింహాచారి, తండ్రి. తిప్పార్తి నరసింహాచారి, డో.నం.7-85, శ్రీరామ్ నగర్, 12 రోడ్డు, శనివారపుపేట, బెంగుళూరు బేకరీ ప్రక్కన, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534003. ఇక్కడ కూడా : తిర్వార్తి వెంకట లక్ష్మి నరసింహాచారి (మేనేజర్), కేరాఫ్. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డో.నం.2-35, గ్రౌండ్ ఫ్లోర్, పాత పోస్ట్ ఆఫీస్ ఎదురు, రాజోలు, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533242. ఇక్కడ కూడా : శ్రీ తిర్వార్తి వెంకటలక్ష్మి నరసింహాచారి, తండ్రి. తిప్పార్తి నరసింహాచారి, డో.నం.19-109, ఎస్‌టి కాలనీ, పిడుగురాళ్ల సిటీ, ఆంజనేయస్వామి గుడి ప్రక్కన, పిడుగురాళ్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522413. 2. శ్రీ.తిప్పార్తి నరసింహాచారి, తండ్రి. తిప్పార్తి లక్ష్మీ నరసయ్య చారి, డో.నం.19-109, ఎస్‌టి కాలనీ, పిడుగురాళ్ల సిటీ, ఆంజనేయస్వామి గుడి ప్రక్కన, పిడుగురాళ్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522413. డిమాండ్ నోటీసు తేది : 26.05.2025 ఎన్‌పిఎ తేది: 02.05.2025	20.05.2025 నాటికి ఉన్న మొత్తం బకాయి రూ.13,82,339.76/- (పదమూడు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయల డెభై ఆరు పైసలు మాత్రమే) తో కలిపి వడ్డీ యొక్క ఒప్పందం రేటు వద్ద వర్తించని తదుపరి వడ్డీ.	గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల ఎస్‌ఆర్‌ఓ పరిధి, పిడుగురాళ్ల వద్ద ఉన్న డో.నం.247/బిలో పరిధి 144 చ.గ.లు. బయట ఎ.లు. 0.83 సెంట్లు. మరియు హద్దులు : తూర్పు : కార్యనిర్వాహకుల (కండెల బిక్షలు సైట్) మిగిలిన సైట్- 93 లిం.లు., దక్షిణం : పురం వెంకట రఘుపతిరావు- 32 లిం.లు., పడమర : జగన్నాథం రాములు ఆస్తి- 93 లిం.లు., ఉత్తరం : బజారు- 32 లిం.లు.
4	1. అబ్దుల్ ముజీబ్ మహ్మద్, తండ్రి. హాఫీజ్ మహ్మద్, డో.నం.25-108, వార్డు నం.6, సమత హాస్పిటల్, ఆర్ఆర్ పేట, కిసాన్ భవన్ ఎదురు, నూజివీడు, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521201. ఇక్కడ కూడా : అబ్దుల్ ముజీబ్ మహమ్మద్, తండ్రి.హాఫీజ్ మహమ్మద్, గ్రేస్ ఫార్మా లిమిటెడ్., డో. నెం.1-4-63ఎ, మరియు 63, గ్రౌండ్ మరియు 1వ అంతస్తు, ఆర్‌టిసి వర్క్‌షాప్ రోడ్, నవత పక్కన, భవానీపురం, విజయవాడ - 520012. 2. హాఫీజ్ మహమ్మద్, తండ్రి. మూసా మహమ్మద్, డో.నం.25-108, వార్డు నం.6, సమతా హాస్పిటల్, ఆర్ఆర్ పేట, కిసాన్ భవనం ఎదురు, నూజవీడు, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521201. డిమాండ్ నోటీసు తేది : 30.05.2025 ఎన్‌పిఎ తేది: 04.07.2023	30.05.2025 నాటికి ఉన్న మొత్తం బకాయి రూ.9,16,593/- (తొమ్మిది లక్షల పదహారు వేల ఐదు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) తో కలిపి వడ్డీ యొక్క ఒప్పందం రేటు వద్ద వర్తించని తదుపరి వడ్డీ.	కృష్ణాజిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రార్, నూజివీడు మండలం, నూజివీడు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, డో.నం.24-48, ఆర్.ఎస్.నం.408/1, 408/2, ప్లాన్ ఆమోదించిన ఎల్.పి.నం.11/08/ఆర్ మరియు ప్లాట్ నం.10 సైట్ పరిధి 220 చ.గ.లు. లేదా 183.95 చ.మీ.లు. హద్దులు : తూర్పు : ప్లాట్ నం.11, దక్షిణం: 40 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నం.9, ఉత్తరం : ప్లాట్ నం.2. పై సరిహద్దుల ఖాళీ సైట్ పరిధి 220 చ.గ.లు. తో అన్నీ సౌలభ్య హక్కులు.
5	1. మెసెర్స్. సాయి శ్రీ కాటన్ ట్రేడర్స్, దీని ప్రొప్రైటర్. కల్లి రామచంద్రారెడ్డి ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.4-5-29/38/4/ఎ1, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్డు, విద్యానగర్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002. ఇక్కడ కూడా : సాయి శ్రీ కాటన్ ట్రేడర్స్, దీని ప్రొప్రైటర్. కల్లి రామచంద్రారెడ్డి ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.63/3, ఎస్‌కెఆర్ ఎస్టేట్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522003. 2. శ్రీ.కల్లి రామచంద్రారెడ్డి, డో.నం.4-5-29/38/4ఎ1, సాయిబాబా గుడి వద్ద, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్డు, విద్యానగర్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002. ఇక్కడ కూడా : శ్రీ.కల్లి రామచంద్రారెడ్డి ఫ్లాట్ నెం. 401, డోర్ నెం. 4-22-64, వార్డ్ నెం.12, ముత్యాలరెడ్డి నగర్, కొరిటెపాడు గ్రామం, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -522007. 3. శ్రీమతి. కల్లి ఇందిరాదేవి, భర్త. కల్లి రామచంద్రారెడ్డి, డో.నం.4-5-29/38/4ఎ1, సాయిబాబా గుడి వద్ద, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్డు, విద్యానగర్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002. ఇక్కడ కూడా : శ్రీమతి. కల్లి ఇందిరాదేవి, భర్త. కల్లి రామచంద్రారెడ్డి, డో.నం.11-945/23, మేరీస్ హాస్టల్ ఎదురు, 1వ లైన్ ఎక్స్‌టెన్షన్, విద్యానగర్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002. ఇక్కడ కూడా : శ్రీమతి. కల్లి ఇందిరా దేవి, భర్త. కల్లి రామచంద్రారెడ్డి, ఫ్లాట్ నం.401, డో.నం.4-22-64, వార్డు నం.12, ముత్యాలరెడ్డి నగర్, కొరిటెపాడు గ్రామం, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522007. డిమాండ్ నోటీసు తేది : 12.06.2025 ఎన్‌పిఎ తేది : 29.11.2020	లోన్ అకౌంట్ నం. 915030026921826 క్రింద రూ.1,02,81,275.42/- (ఒక కోటీ రెండు లక్షల ఎనభై ఒక్క వేల రెండు వందల డెభై ఐదు రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) 31.11.2020 నాటికి మరియు ఉన్న బకాయి మొత్తం (30.11.2020 వరకు మొత్తంతో కలిపి వడ్డీ) మరియు లోన్ అకౌంట్ నం. 920060048298646 క్రింద రూ.5,27,127/- (ఐదు లక్షల ఇరవై ఏడు వేల ఒక వందా ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) 19.08.2022 నాటికి ఉన్న బకాయి మొత్తం (30.11.2020 వరకు వడ్డీతో కలిపి మొత్తం) అగ్రిగేటింగ్‌కు రూ.1,08,08,402.42/- (ఒక కోటీ ఎనిమిది లక్షల ఎనిమిది వేల నాలుగు వందల రెండు రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే)	ఫిర్మ్ రెండూ ప్రస్తుత మరియు భవిష్యత్తు మరియు చరాస్తుల మొత్తం కరెంట్ అసెట్స్ హైపొథికేషన్. ఆస్తి-1 : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, కొరిటేపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, ముత్యాలరెడ్డి నగర్ ఏరియా, కొరిటేపాడు గ్రామం, "అనూష రెసిడెన్సీ" అపార్టుమెంట్ యొక్క డో.నం.162, కవర్‌చేయబడిన పరిధి 396.6/9 చ.గ.లు. ఉన్న హద్దులు : (డో.నం.4-22-64) తూర్పు : ఎమ్.అప్పిరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి 79.3 అ.లు., దక్షిణం: 30 అ.లు. వెడల్పు రోడ్డు 45.1.1/2 అ.లు., పడమర : నాదెండ్ల వసుదేవరరావుకు చెందిన సైట్ 79.3 అ.లు., ఉత్తరం : మేకల శివాజీ మరియు ఇతరుల ఆస్తి 45.1.1/2 అ.లు. ఈ సరిహద్దుల సైట్ కవర్‌చేయబడిన పరిధి 396.6/9 చ.గ.లు. లేదా 331.71 చ.మీ.లు. మరియు అన్నీ సౌలభ్య హక్కులతో కలిపి మరియు ఉపకరణాలు మొదలైనవి., షెడ్యూల్-బి : అవిభక్త, పేర్కొనబడని మరియు విడదీయలేని వాటా కొలత (అనగా) 1/10వ వాటా 39.66 చ.గ.లు. (లేదా) 33.15 చ.మీ.లు. సైట్ బయట మొత్తం 396.6/9 చ.గ.లు. లేదా 331.71 చ.మీ.లు. మరియు "అనూష రెసిడెన్సీ" యొక్క మూడవ అంతస్తులో ఒక ఫ్లాట్ బేరింగ్ ఫ్లాట్ నం.401 తో ప్లింత్ ఏరియా 1200 చ.అ.లు. (సాధారణ ఏరియాతో కలిపి మరియు కార్ పార్కింగ్ ఏరియా) పైన పేర్కొన్న సైట్ వాటా కొరకు మొత్తం నిర్మాణం కేటాయించబడినది. ఉన్న హద్దులు: తూర్పు : ఓపెన్ టుస్కై, దక్షిణం: ఓపెన్ టుస్కై, పడమర : ఓపెన్ టుస్కై, ఉత్తరం :కామన్ కారిడార్, ఈ సరిహద్దుల సదరు "అనూష రెసిడెన్సీ" యొక్క స్టిల్ట్, గ్రౌండ్, ఒకటవ మరియు రెండవ అంతస్తు మూడవ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ బేరింగ్ నం.401, మరియు స్టిల్ట్ అంతస్తులో ఒక కారు పార్కింగ్ ప్రాంతాన్ని కేటాయించడంతో సహా, ఈ కాంప్లెక్స్ యొక్క అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులను మరియు ఈజీమెంట్‌లు మరియు ఉపకరణాల హక్కులను ఆస్వాదించడంతో సహా. ఆస్తి-2 : గుంటూర ఉజిల్లా, పెదకాకాని ఉపజిల్లా, అగత్తవరప్పాడు గ్రామపంచాయతీ ఏరియా, అగత్తవరప్పాడు గ్రామం, డో.నం.108/ఎ, కవర్‌చేయబడిన పరిధి ఎ.లు. 3.04 సెంట్లు. మరియు బయట పరిధి ఎ.లు. 1.00 సెంట్లు. వి.జి.టి. ఉడా లే అవుట్ ప్రకారం బేరింగ్ ఎల్.పి.నం.5/2004 మరియు దీని బయట పరిధి 219 చ.గ.లు. బేరింగ్ ప్లాట్ నం.23, ఖాళీ సైట్ ఉన్న హద్దులు : తూర్పు : 40 అ.లు. వెడల్పు రోడ్డు-67 అ.లు., దక్షిణం : విక్రేతల ద్వారా షేక్ ముజీఫర్‌కు అమ్మబడిన ప్లాట్ బేరింగ్ నం.22 34 అ.లు., పడమర : ప్లాట్ బేరింగ్ నం.29 మరియు 30 -33 అ.లు. ఉత్తరం : ప్లాట్ బేరింగ్ నం.24- 59 అ.లు. ఈ సరిహద్దుల కవర్‌చేయబడిన పరిధి 219 చ.గ.లు. లేదా 183.11 చ.మీ.లు. ఖాళీ సైట్ మాత్రమే. ఆస్తి -3 : గుంటూరు జిల్లా, గుంటూరు ఉ పజిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీ ఏరియా, గోరంట్ల గ్రామం, డో.నం.363, తో ప్లాటుగా చేయబడిన స్థలం పరిధి ఎ.లు. 4.77 సెంట్లు. మరియు ప్లాట్ నం.39 సైట్ హద్దులు : తూర్పు : ప్లాట్ నం.45- 33 అ.లు., దక్షిణం : ప్లాట్ నం.40- 60 అ.లు., పడమర : 33 అ.లు. రోడ్డు- 33 అ.లు., ఉత్తరం : విక్రేత ద్వారా పప్పుల శ్రీనివాసరెడ్డికి అమ్మబడిన ప్లాట్ నం.38- 60 అ.లు. ఈ సరిహద్దుల కవర్‌చేయబడిన పరిధి 220 చ.గ.లు. లేదా 183.94 చ.మీ.లు. ఖాళీ సైట్ మాత్రమే.

పైన పేర్కొన్న వ్యక్తులైన మీరు SARFAESI చట్టం యొక్క విభాగము 13(2) క్రింద ఈ నోటీసులోని నియమాలలో పై పేర్కొన్నట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెన్షియల్ ఖర్చులు, ఖర్చులతో పాటు మీరు పైన పేర్కొనిన మొత్తంను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలం చెందినచో, SARFAESI చట్టం యొక్క విభాగము 13(4) క్రింద వివరించిన అన్ని హక్కుల ద్వారా బ్యాంకు తదుపరి చర్యలు తీసుకొనును. చట్టం క్రింద ఏదేని అవసరమైన సదరు ఇతర చర్యలు లేదా చట్టపరమైన ప్రక్రియలు ఇతర చర్యలు ప్రారంభించుటకు బ్యాంకు అధికారులతో ఈ నోటీసు ఇవ్వడమైనది.

తేది : 26.06.2025, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN : L65110TN2014PLC097792
రిజిష్టర్డు ఆఫీసు:- కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 | Fax: +91 44 4564 4022
IDFC FIRST Bank

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) నుండి దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ రుణాలు పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు రుణాలకుగాను హామీగా వారి సదరు ఆస్తులు తాకట్టుపెట్టబడినవి. సదరు రుణ ఒప్పందాల నియమాలను పాటించుటలో వారు విఫలంచెందినందున, ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం వారి రుణాలు ఇరెగులర్‌గా మారినందున ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు వారిచే ఉన్న బకాయి మొత్తాలు దిగువ పట్టికలో మరింత వివరంగా జారీచేయబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాల పై తదుపరి వడ్డీ కూడా వర్తించబడుతుంది మరియు దానిని సదరు తేదీల నుండి వర్తించుతూ కాంట్రాక్చువల్ రేటు ప్రకారం చార్జ్‌చేయబడుతుంది.

క్ర. సం.	రుణ ఖాతా నం.	రుణం విధానం	రుణగ్రహీతల మరియు సహ-రుణగ్రహీత పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) ప్రకటనల ప్రకారం బకాయి మొత్తాలు
1	107452125	ఆస్తి పై రుణం	1. తునుగుంట్ల నాగ వెంకట నవీన్ కుమార్, 2. తునుగుంట్ల మాధవి కృష్ణ.	04.06.2025	INR 29,13,187.63/-

ఆస్తి చిరునామా: రాజరాజేశ్వరిపేట్, కంసాలిపేట, విజయవాడ గ్రామ భాగం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-520010 వద్దగల ఆర్.ఎస్.నం.74/2తో డోర్ నం.19-7-10 వద్ద నిర్మించిన భాగ్యలక్ష్మి ఎంక్లేవ్ యొక్క పూర్తి విస్తీర్ణం 3274.07 లో వాటాగా విడదీయలేని& సూచించజాలని భాగంగా 32చ.గ.లు మరియు అన్ని ఈజిమెంటరీ హక్కులతోపాటు అన్ని ఉమ్మడి& ఉమ్మడి హక్కులు, ఉమ్మడి ఏరియాలో వసతులు, సదుపాయాలుతోపాటు సదరు ఫ్లాట్ యొక్క ఫిక్షర్స్& ఫిటింగ్స్‌తో 100చ.అ.ల టూవీలర్ & కార్ పార్కింగ్ ఏరియా, 150చ.అ.ల ఉమ్మడి ఏరియా, 610చ.అ.ల విస్తీర్ణంతో ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ వద్ద ఫ్లాట్ నం.106 యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్ & మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నం. 105 ఆస్తి, దక్షిణం: ఓపెన్ టు స్కై, పూర్తి ల్యాండ్ సరిహద్దులు: తూర్పు: 30అ.ల వెడల్పు రోడ్డు, పడమర: యజమానుల/ మెంట జ్ఞాన వెంకట కృష్ణ కిషోర్ & ఇతరుల ల్యాండ్ ఆస్తి. ఉత్తరం: షేక్ బాషా & ఇతరుల ఆస్తి, దక్షిణం: డొంక.

ఇందుమూలంగా మిమ్ములను కోరబడునది ఏమనగా, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు పై పట్టికలో వివరించినట్లుగా, కాంట్రాక్చువల్ రేటున దానిపై తదుపరి వడ్డీతో వారి సదరు తేదీ నుండి మరియు ఇతర ఖర్చులు మరియు చార్జీలతో మొ॥వాటితో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా పేర్కొనబడినది, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు బకాయి వున్న మొత్తాల రియలైజేషన్‌కు ఇందు పై పేర్కొనబడిన తాకట్టుపెట్టిన ఆస్తులపై షార్ఫసీ యాక్ట్, యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద చర్యలను తీసుకొనుట ప్రారంభించారు. తదుపరి మీరు అమ్మకం/లీజు లేదా ఇతర విధానాల ద్వారా కాని సదరు సెక్యూర్డ్ అసెట్స్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద నిషేదింపబడినారు.

సం/-
అధీకృత అధికారి,
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు
తేది: 26.06.2025
ప్రదేశం: కృష్ణా. అం.ప్ర.

ఇండియా వేదికతోనే మోడీని గద్దె దించగలం

- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్‌డిఎ కూటమికి ఇండియా వేదికే ప్రత్యామ్నాయమని, ఈ కూటమి పటిష్టతతోనే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడం సాధ్యమవుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ తెలిపారు. రాష్ట్రంలోనూ ఇండియా వేదిక బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని, అందుకోసం ప్రజా సమస్యలపై సమిష్టిగా పోరాడాలని కోరారు. సిపిఐ రాష్ట్ర సమితి సమావేశం విజయవాడలోని దాసరి భవన్‌లో రెండో రోజైన బుధవారం కొనసాగింది. ఈ సమావేశానికి కె శివారెడ్డి అధ్యక్షత వహించారు. ఆగస్టు 23 నుంచి 25 వరకూ ఒంగోలులో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన కరపత్రాన్ని ఈ సందర్భంగా నారాయణ విడుదల చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న యుద్ధంలో అమెరికా ఆధిపత్యం కొనసాగిస్తోందని, దీనిపై ఇంత వరకూ కేంద్ర ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయలేదన్నారు. రాబోయే రోజుల్లో కమ్యూనిస్టు ఉద్యమ పంథాను మార్చాల్సిన అవసరముందని చెప్పారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. కూటమి ఏడాది పాలనలో ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలుపై స్పందన కొరవడిందన్నారు. సూపర్ సిక్స్‌తోపాటు మిగిలిన హామీలపై కదలిక లేదని, వాటిపై ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. సిఎం చంద్రబాబు పూర్తిగా ప్రైవేటీకరణపై దృష్టి పెట్టారని, ఇది సరైన విధానం కాదని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జెవి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శివర్గ, కార్యవర్గ, సమితి సభ్యులు పాల్గొన్నారు.

పర్యటనలపై ఆత్మవిమర్శ చేసుకో..

- జగన్‌కు ఆలపాటి హితవు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ సిఎం వైఎస్ జగన్ తెనాలి, పొదిలి, సత్తెనపల్లి ప్రాంతాల్లో ఎందుకు పర్యటించారో ఆత్మవిమర్శ చేసుకోవాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ ఏ విధంగా రాష్ట్రాన్ని పరిపాలించారనే అంశానికి ఇదే నిదర్శనమన్నారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణ చేయడాన్ని తప్పుబట్టారు. వెళ్లే దారిలో కారు కింద పడి ఒక వ్యక్తి చనిపోతే కనీసం పట్టించుకోకుండా, అతన్ని పక్కకు నెట్టేసి ముందుకు సాగిన జగన్‌కు మానవత్వం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రౌడీ మూకల్ని, గంజాయి బ్యాచ్‌లను పరామర్శించడంపై ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలన్నారు.

కొమ్మినేనిపై తుళ్లూరు కేసే ప్రధానం

ప్రజాశక్తి-అమరావతి

సాక్షి టివి చర్చలో అమరావతి ప్రాంత మహిళలను కించపర్చుతూ వ్యాఖ్యలు చేశారనే కేసులో చర్చ నిర్వహించిన సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు (2వ నిందితుడు)పై తుళ్లూరు పోలీసులు పెట్టిన కేసును మాత్రమే ప్రధాన కేసుగా పరిగణించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వేర్వేరు పిఎస్‌లలో నమోదైన కేసులను సిఆర్‌పిసి సెక్షన్ 162 కింద స్టేట్మెంట్లుగా పరిగణించాలంది. ఈ మేరకు పోలీసులకు జస్టిస్ ఎన్ హరినాథ్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. బహుళ ఎఫ్‌ఐఆర్‌లను నమోదు చేయడాన్ని కొమ్మినేని సవాల్ చేసిన కేసులో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.

కృష్ణంరాజు వ్యాఖ్యల వీడియోలను సమర్పించండి

- పోలీసులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

రాజధాని అమరావతి ప్రాంత మహిళల పట్ల జర్నలిస్ట్ కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యల వీడియోలను అందజేయాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. ఆ వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు తనను అన్యాయంగా అరెస్టు చేశారని, బెయిల్ ఇవ్వాలంటూ కృష్ణంరాజు వేసిన బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ వై లక్ష్మణరావు బుధవారం విచారించారు.

పేర్ని నాని, రజిని పిటిషన్‌లపై విచారణ

ప్రజాశక్తి-అమరావతి

మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాహనం ఢీకొని సింగయ్య అనే వ్యక్తి మరణించారనే కేసును కొట్టేయాలని ఆ పార్టీ నేతలు పేర్ని నాని, విడదల రజిని వేసిన వ్యాజ్యాలను హైకోర్టు బుధవారం విచారించింది. పిటిషనర్లపై ఉన్న కేసుల వివరాలు అందజేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఇదే కేసులో నిందితులుగా ఉన్న వైఎస్ జగన్, వైవి సుబ్బారెడ్డి, జగన్ పిఎ కె నాగేశ్వరరెడ్డి తరపున న్యాయవాది వాదిస్తూ, రాజకీయ కారణాలతో కేసు పెట్టారన్నారు. ప్రమాదానికి డ్రైవర్ బాధ్యుడని, కారులో ఉన్న వారంతా బాధ్యులు ఎలా అవుతారని ప్రశ్నించారు. వీటిపై గురువారం విచారణ జరుపుతామని జస్టిస్ వై లక్ష్మణరావు ప్రకటించారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై పిల్స్ విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి ఘటనపై దర్యాప్తును సిబిఐకి ఇవ్వాలని, జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలనే పిల్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ప్రణతి వాదిస్తూ,. కేసు దర్యాప్తు ముగిసిందని చెప్పారు. ప్రవీణ్ బ్యాంక్ లావాదేవీలు పరిశీలిస్తే దారిలో మూడు చోట్ల మద్యం సేవించినట్లు తేలిందన్నారు. ప్రవీణ్ మరణంపై కుటుంబ సభ్యులు ఎవరూ అనుమానాలు వ్యక్తం చేయలేదన్నారు. కోర్టు ఆదేశించిన విధంగా రూ.5 లక్షలు జమ చేసేందుకు పిటిషనర్ పత్రికా సమావేశం నిర్వహించి విరాళాలు ఇవ్వాలని కోరారని చెప్పారు. క్యూఆర్ కోడ్ కూడా విడుదల చేశారన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, ప్రవీణ్ మృతిపై సందేహాలు ఉన్నయన్న పిటిషనర్ వద్ద ఉన్న ఆధారాలు ఏమిటో చెప్పాలంది. విరాళాల ఇవ్వాలనే విషయంలోకి వెళ్లబోమని చెప్పింది. పిల్ విచారణ చేయాలంటే పిటిషనర్ రూ.5 లక్షలను హైకోర్టులో డిపాజిట్ చేయాలని, అయితే పిటిషనర్ కోరిన విధంగా రూ.5 లక్షలు జమ చేసేందుకు సమయం ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశాలిచ్చింది. పాస్టర్ ప్రవీణ్ మృతి కేసును సిబిఐకి అప్పగించాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎపాల్ పిల్ దాఖలు చేశారు. సిటింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాలంటూ మాజీ ఎంపి హర్షకుమార్ వేరుగా పిల్ వేశారు. ఢిల్లీ ఎయిమ్స్ ఫోరెన్సిక్ నిపుణులతో రీపోస్టుమార్టమ్ నిర్వహించేలా ఉత్తర్వులివ్వాలని కూడా కోరారు. దీనిపై డివిజన్ బెంచ్ స్పందిస్తూ, సదుద్దేశంతో పిల్ వేశామని నిరూపణకు రూ.5 లక్షలు జమచేయాలని కెఎ పాల్, హర్షకుమార్‌లను ఆదేశించింది. రూ.5 లక్షలు జమ చేసేందుకు వారం రోజుల గడువు కావాలని హర్షకుమార్ న్యాయవాది కోరారు. పార్టీ ఇన్ పర్సన్‌గా వాదిస్తున్న పాల్, పిల్‌ను వాపస్ తీసుకునేందుకు అనుమతి కోరగా, అందుకు హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వినతిపై తర్వాత నిర్ణయం వెల్లడిస్తామంది.

పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ (కృష్ణా జిల్లా)

డిగ్రీలు ప్రదానం చేస్తున్న గవర్నర్, చిత్రంలో నారా లోకేష్ తదితరులు

కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విద్యార్థులకు ఉద్బోధించారు. కృష్ణా జిల్లా రుద్రవరం గ్రామంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో 6, 7, 8వ స్నాతకోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో, ఎక్కడ మానవుడు సగర్వంగా తల ఎత్తుకొని తిరుగుతాడో, ఎక్కడ విజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో, ఎక్కడ ప్రపంచం ముక్కలై ఇరుకు గోడల మధ్య మగ్గుతుందో.. వంటి మాటలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. కష్ణా విశ్వవిద్యాలయం చారిత్రాత్మక, సాంస్కృతిక నగరం మచిలీపట్నంలో ఉండటం, త్వరలో రాబోయే ఓడరేవు నూతన రాజధాని అమరావతితో అనుసంధానించబడిన పోర్టుగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో యూజీ, పీజీ, డిగ్రీ ప్రోగ్రామ్‌ల కోసం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి పాఠ్య ప్రణాళికను పునఃరూపకల్పన చేసిందని, ఎన్ఇపి-2020 మార్గదర్శకాల ప్రకారం డబుల్ మేజర్, బహుళ ప్రవేశ, బహుళ నిష్క్రమణల మైనర్‌లతో 4 సంవత్సరాల యూజీ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీలలో కొత్త కోర్సులతో పాఠ్యాంశాలను సవరించడానికి, తరగతి గదికి కంపెనీకి మధ్య అంతరాన్ని తగ్గించడానికి నైపుణ్యం పెంచడం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 21 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 62 పిహెచ్‌డి, ఇద్దరు ఎంఫిల్ స్కాలర్లు, 300 మంది పిజి విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. అదేవిధంగా 6వ స్నాతకోత్సవానికి ఎన్ఎస్ఎల్ గ్రూప్ చైర్మన్ మండవ ప్రభాకర్‌రావు, 7వ స్నాతకోత్సవానికి ట్రాన్సేషన్ మెడిసిన్ విభాగం, అలబామా విశ్వవిద్యాలయం, అమెరికా ప్రొఫెసర్ రవి కుమార్, 8వ స్నాతకోత్సవానికి గ్రీన్కో సంస్థ వ్యవస్థాపకుడు అనిల్ కుమార్ చలమలశెట్టిలకు గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేశారు. వర్సిటీ ఉపకులపతి కె రాంజీ స్నాతకోత్సవ ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎపిఎస్‌ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

నదీ జలాల్లో హక్కుల కోసం పోరాడాలి

ఆలోచనాపరుల వేదికలో పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి - విజయవాడ

మీడియాతో మాట్లాడుతున్న ఎ.బి.వెంకటేశ్వరరావు

కృష్ణా - గోదావరి నదీ జలాల్లో రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాడాలని, గోదావరి - బనకచర్ల పథకాన్ని విరమించుకోవాలని, ప్రాజెక్టులు ప్రజల కోసం నిర్మించాలని పలువురు ప్రముఖులు తెలిపారు. పోలవరం (గోదావరి) - సోమశిల (పెన్నా)లను అనుసంధానం చేయాలని కోరారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆలోచనాపరుల వేదిక నిర్వహించిన మీడియా సమావేశంలో రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు, నీటి పారుదల శాఖ రిటైర్డ్ ఇంజనీర్ కంభంపాటి పాపారావు, రైతే సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవానీప్రసాద్, నీటి పారుదల రంగ విశ్లేషకులు టి.లక్ష్మీనారాయణ మాట్లాడారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని, కేవలం కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులకు లబ్ధి చేకూర్చేందుకు దీనిని చేపట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో బచావత్ ట్రిబ్యునల్, ఆ తర్వాత వచ్చిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఉమ్మడి రాష్ట్రానికి 800 టిఎంసిల (పునరుత్పత్తి జలాలతో కలిపి 811) కృష్ణా నికర జలాలను కేటాయించాయని, రాష్ట్రం విడిపోక ముందు వీటిలో 512 టిఎంసిలు ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులకు, 299 టిఎంసిలు తెలంగాణాలో ఉన్న ప్రాజెక్టులకు వినియోగంలో ఉండేవని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత, ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు ఉన్న ఆ జాబితాను మొదటి అపెక్స్ కౌన్సిల్ (కేంద్ర జలశక్తి మంత్రి, ఇద్దరు ముఖ్యమంత్రుల) సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. నాటి ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, కెసిఆర్ మినిట్స్‌పై సంతకాలు చేశారని, తర్వాత కాలంలో దాన్ని తాత్కాలిక ఒప్పందమని కెసిఆర్ వక్రీకరించే ప్రయత్నం చేస్తూ వచ్చారని పేర్కొన్నారు. రాజకీయ కారణాలతో కేంద్ర ప్రభుత్వం... తెలంగాణ లేవనెత్తిన నీటి వివాదంపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ గడువు పొడిగించిందని, ఇప్పుడది రెండు రాష్ట్రాల మధ్య వివాదానికి పరిష్కారం చూపే ప్రయత్నంలో ఉందని తెలిపారు. గోదావరి జలాలపై ట్రిబ్యునల్ అవార్డు మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1480 టిఎంసిలు వచ్చాయని, వీటి వినియోగంలో రెండు రాష్ట్రాల మధ్య విస్పష్టమైన విభజన లేదని, అందువల్ల ఆంధ్ర, తెలంగాణల మధ్య తలెత్తిన ఈ సమస్యను కూడా శాశ్వతంగా పరిష్కరించుకోవాల్సి ఉందని తెలిపారు.

473 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యం సీజ్

ప్రజాశక్తి -గాజువాక (విశాఖపట్నం)

షిప్పింగ్ కంపెనీలో పట్టుబడిన లారీ

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీహరి బుధవారం అడ్డుకున్నారు. వేర్వేరు చోట్ల 473 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రజా పంపిణీ ద్వారా పేదలకు అందాల్సిన బియ్యం పోర్టు ఏరియా ద్వారా అక్రమంగా రవాణా జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. వివిధ కంటైనర్ ఫ్రైట్స్ స్టేషన్లో తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా ఈ నెల 23న చినములగాడలో శ్రావణి షిప్పింగ్ సర్వీసెస్‌లో మూడు లారీలతో 115 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని గుర్తించారు. స్పాంజ్ ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మరో లారీలో ఉంచిన 35 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 24న షీలానగర్ టోల్‌గేటు వద్ద తనిఖీలు నిర్వహించగా 156 మెట్రిక్ టన్నుల అనుమానిత బియ్యంగా గుర్తించారు. మహారాష్ట్ర నాగపూర్‌కు చెందిన శ్రీరామ్ ఫుడ్ ఇండస్ట్రీ ద్వారా ఆరు కంటైనర్లలో ఈ బియ్యం సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. పంచవటి టోల్‌గేట్ వద్ద ఛత్తీస్‌గఢ్ నుంచి 4 లారీల ద్వారా సరఫరా అవుతున్న మరో 167 మెట్రిక్ టన్నుల అనుమానిత బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం మొత్తం నమూనాలను అధికారులు ల్యాబ్‌కు పంపారు. ప్రస్తుతం డ్రైవర్లు నిగేష్ శ్రీవాత్సవ, నందకుమార్ సాహూ, గణేష్ కూల్, కూల్దార్ యాదవ్‌పై బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు.

పొగాకు రైతు ఆత్మహత్యాయత్నం

- గుంటూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన
- స్థానికులు గుర్తించి ప్రభుత్వాస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి - నంద్యాల

పొగాకు రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గుంటూరు రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... నంద్యాల జిల్లా మిడుతూరు మండలం చౌట్కూరు గ్రామానికి చెందిన రామకృష్ణ చౌట్కూరు గ్రామంలో సొంత పొలం ఆరు ఎకరాలు, ఆంజనేయస్వామి దేవాలయానికి చెందిన మాన్యం భూమి 16 ఎకరాలను కౌలుకు తీసుకొని పొగాకు సాగు చేశారు. పంట సాగు చేసే ముందు జిపిఐ, అలయన్స్ వన్ కంపెనీలు పంట కొనుగోలుకు ఒప్పందం చేసుకున్నాయి. పంట సాగు, కౌలు చెల్లించేందుకు సుమారు రూ.30 లక్షల వరకు అప్పులు చేశాడు. గత నాలుగు సంవత్సరాల నుండి పంట సాగులో నష్టాలు రావడంతో అప్పులపాలయ్యారు. ఈ ఏడాది అప్పులన్నీ తీర్చివేయచ్చని 22 ఎకరాల్లో పంటను సాగు చేశారు. పంట దిగుబడి ఆశించిన స్థాయిలో వచ్చింది. అగ్రిమెంట్ చేసుకున్న జిపిఐ, అలయన్స్ కంపెనీలు సకాలంలో మొత్తం పొగాకును కొనుగోలు చేయలేదు. పంటను కొనాలని కంపెనీల ప్రతినిధుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదు. అప్పులు ఇచ్చిన వారు తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఈ క్రమంలో గుంటూరులో చదువుతున్న తన కుమారుడిని చూసేందుకు వచ్చారు. అప్పులు తీర్చే మార్గంలేక రైల్వేస్టేషన్ సమీపంలో పురుగుల మందు తాగారు. స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

పిల్ డిస్మిస్

ప్రజాశక్తి-అమరావతి

పోలీసులు కస్టోడియల్ టార్చర్ చేశారని తెనాలికి చెందిన జాన్ విక్టర్ ఇతర యువకుల అభియోగాలపై జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలన్న పిల్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఇదే తరహాలో విక్టర్, అతని తండ్రి హైకోర్టులో రిట్ వేశారని గుర్తు చేసింది. ఇదే వ్యవహారంపై పిల్ అవసరం లేదని చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శాంతి కుమార్ వేసిన పిల్‌ను కొట్టేసింది.

జగన్ బల ప్రదర్శనలను నిషేధించాలి : వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మీడియాతో మాట్లాడుతున్న షర్మిల

పరామర్శల పేరుతో రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేస్తోన్న బల ప్రదర్శనలను నిషేధించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. గుంటూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిసారి బలప్రదర్శనలు చేస్తున్నా పోలీసు అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని ఆమె విమర్శించారు. సత్తనపల్లి పర్యటనకు అనుమతిలేదని, ఆంక్షలు ఉన్నాయని ప్రకటించిన పోలీసులు తాడేపల్లిలో 50 వాహనాలతో జగన్ బయలుదేరితే ఎందుకు అడ్డుకోలేదన్నారు. జగన్ పర్యటనలో జరిగిన ఘటనలకు పోలీసు శాఖ వైఫల్యం ఉందన్నారు. కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీల వాళ్లు ప్రజా సమస్యలపై ఉద్యమిస్తే వెంటనే హౌస్ అరెస్టులు చేస్తారని, జగన్‌తోపాటు వైసిపి నాయకుల విషయంలో ఎందుకు అలా చేయడంలేదని ప్రశ్నించారు. పోలీసు అధికారులను కూడా జగన్ మేనేజ్ చేస్తున్నారని, డబ్బులు ఇచ్చి తన వైపునకు తిప్పుకుంటున్నారని ఆమె విమర్శించారు. టిడిపి కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఏడాదిలో రూ.లక్ష 50 వేల కోట్లు అప్పు చేశారన్నారు. రూ.17 వేల కోట్లు విద్యుత్ భారం మోపారని, ఈ ఏడాది ఏ పంటకు గిట్టుబాటు ధర రాలేదన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవలో కోతలు విధించారని తెలిపారు. ఉచిత బస్, మహిళకు మహాశక్తి పథకం, నిరుద్యోగ భృతి అమలు కావడంలేదని, కొత్తగా పెన్షన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. కేంద్రంలో బిజెపికి కూటమి పార్టీలతోపాటు జగన్ కూడా మద్దతు ఇస్తున్నారని, అందువల్లే రాష్ట్రం అభివృద్ధి చెందడంలేదని తెలిపారు.

పొగాకు కొనుగోళ్లపై ప్రభుత్వ అసత్య ప్రచారం

- రూ.273 కోట్లు ఎవరి ఖాతాల్లో వేశారో వెల్లడించాలి
- ఎపి రైతుసంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేసి రూ.273 కోట్లు రైతుల ఖాతాల్లో వేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి, ఇద్దరు టిడిపి ఎమ్మెల్యేలు చేసిన ప్రకటనపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఏ జిల్లాలో ఎంతమంది రైతుల నుండి ఎన్ని క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేశారో, ఏ రైతులకు ఎంత మొత్తం వారి ఖాతాల్లో జమ చేశారో వెల్లడించాలని డిమాండ్ చేసింది. అసత్య ప్రకటనలతో పొగాకు రైతులను ప్రభుత్వం మోసం చేయడం మానుకోవాలని హితవు పలికింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు నెలలుగా పొగాకు రైతులు తాము పండించిన పంటను పొగాకు కంపెనీలు కొనుగోలు చేయటం లేదని, కొన్నా తక్కువ ధర ఇస్తున్నారని, ప్రభుత్వం జోక్యం చేసుకొని కంపెనీలను కట్టడి చేసి, పొగాకును కొనుగోలు చేసేలా, గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని రైతులు, రైతు సంఘాల ఆందోళనలు కొనసాగుతున్నాయి. 'మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని, రూ.350 కోట్లు కేటాయించామని మంత్రి ఈ నెల మొదట్లో చెప్పారు. ఇప్పటి వరకు అన్ని కేంద్రాల్లో కలిసి 50 వేల కిలోలు సైతం కొనుగోలు చేయలేదు. మరి రూ.273 కోట్లు ఎవరి ఖాతాల్లో వేశారో వెల్లడించాలి. పొగాకు పండించిన అన్ని జిల్లాల్లో మార్క్‌ఫెడ్ కేంద్రాలు తెరిచి ప్రతిరోజూ కనీసం 500 క్వింటాళ్లు కొనుగోలు చేయాలి. ఇప్పటికే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిర్లక్ష్యం చేస్తే ఇటువంటి దుర్ఘటనలు మరెన్ని చూడాల్సి వస్తుందో తెలియదు. మాయ మాటలతో రైతులను మోసం చేయటం మానుకొని పొగాకు కొనుగోలుపై దృష్టి పెట్టాలి' అని ప్రభుత్వాన్ని కోరారు.

అనుమతుల్లేని ఫుడ్ స్టాల్స్ తీసేయాలని పిల్

ప్రజాశక్తి-అమరావతి

విశాఖపట్నం పాత జైలు రోడ్డులో జివిఎంసి అనుమతులు లేకుండా నడుపుతున్న ఫుడ్ స్టాల్స్‌ను తీసేయాలనే పిల్‌ను బుధవారం హైకోర్టు విచారించి ప్రతివాదులైన పురపాలకశాఖ మఖ్యకార్యదర్శి, జివిఎంసి కమిషనర్, విశాఖ కలెక్టర్, విఎంఆర్‌డిఎ కమిషనర్‌కు నోటీసులిచ్చింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్‌బెంచ్ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. అనధికారికంగా నిర్వహిస్తున్న నైట్ఫుడ్ కోర్టును నిర్వహిస్తున్నా, జివిఎంసి కమిషనర్ చర్యలు తీసుకోవడం లేదంటూ జనసేన నేత, కార్పొరేటర్ పివిఎల్ఎన్ మూర్తి యాదవ్ వేసిన పిల్ తరపున సీనియర్ న్యాయవాది కెఎస్ మూర్తి వాదించారు.

ఐఎల్‌టిడి యాజమాన్యంతో చర్చలు ఫలప్రదం

- ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి కంపెనీ వర్కర్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇండియన్ లీఫ్ టుబాకో డివిజన్ (ఐఎల్‌టిడి) చీరాల బ్రాంచ్ కార్మికుల సమస్యలపై యాజమాన్యానికి, ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి కంపెనీ వర్కర్స్‌కు మధ్య కార్మికశాఖ అధికారుల సమక్షంలో బుధవారం జరిగిన చర్చలు ఫలప్రదమయ్యాయి. గత మూడు నెలలుగా సిఐటియు అనుబంధ సంఘమైన ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి కంపెనీ వర్కర్స్ కార్మికుల సమస్యలపై పలుమార్లు యాజమాన్యానికి వినతిపత్రాలు అందజేసింది. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కార్మికశాఖ ఉన్నతాధికారులను కలిసి క్యాజువల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఫలితంగా కార్మికశాఖ అధికారులు యాజమాన్యం, కార్మికుల ఫెడరేషన్‌తో చర్చలు జరపడానికి నోటీసు అందించింది. దీంతో గుంటూరులోని జెసిఎల్ కార్యాలయంలో కార్మికుల సమస్యలపై చర్చలు జరగ్గా, 120 మంది క్యాజువల్స్‌ను క్లాస్ బిగా వరుస క్రమంలో తీసుకునేందుకు, బదిలీ బోర్డు వేయడానికి కెవైసి పేరుతో ఆపిన కార్మికులను విధుల్లోకి తీసుకునేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఎరియర్స్ ఇవ్వలేమని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించండని యాజమాన్యం చెప్పడాన్ని యూనియన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చర్చల్లో ఐటిసి లిమిటెడ్ ఎబిడి గుంటూరు ఇఆర్ఎం టి.ఎ పవన్ కుమార్, జెసిఎల్ బాలు నాయక్, ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోసాల సుధాకర్, కె ధనలక్ష్మి, కోశాధికారి పఠాన్ కాలేషా, రాష్ట్ర నాయకులు శామ్యూల్ రాజు, కొట్లు సూర్యనారాయణ, నాగేశ్వరరావు, పోతురాజు, వసంతరావు, నీలాంబరం, నాగరాజు, తిరుమలరావు, బాలజీ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
ఆర్.సి.నెం.06/ఎ.టి.ఓ./2025-26, నిట్ నెం.34 నుండి 35, తేది : 23.06.2025
కార్యపాలక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, బాపట్ల పరిధిలోని వివిధ నియోజక వర్గములలో 2 అభివృద్ధి పనులకు **అంచనా విలువ:** రూ.25.15 లక్షలకు వివిధ నిధుల ద్వారా మంజూరు చేయబడినవి. టెండర్లు ది.26.06.2025 నుండి **https://www.tender.apeprocurement.gov.in** లో చూడగలరు. ఫోన్ : 9951005578
సం/- కార్యపాలక ఇంజనీరు, పి.ఆర్.ఐ/పి.ఐ.యు డివిజన్, బాపట్ల
DIPRNo: 16815/CL/ADVT/1/1/2021-22

ADITYA BIRLA CAPITAL
రక్షిత పెట్టుబడి ఆర్థిక సలహా
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: ఇండియన్ రాయన్ కాంపౌండు, వెరవాయి, గుజరాత్-362266.
బ్రాంచి చిరునామా: 3వ అంతస్తు, కానూరు బాపయ్య కన్‌స్ట్రక్షన్స్ & లీజింగ్ బిల్డింగ్స్ (కెబిసిఎల్), డోర్ నం.40-1-52సి, ఆచార్యరంగ నగర్, కెఎఫ్‌సి ప్రక్కన, ఎంజి రోడ్, బెంజ్ సర్కిల్, విజయవాడ-520010.
అనుబంధం-4
స్వాధీనతా ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1))
ఏదైతే, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ ల మధ్య విలీనం అనుసరించి, స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ తేది: 11.03.2024 ఆధారంగా, 24.03.2025న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్-అహ్మదాబాద్ వారిచే జారీచేసిన ఆదేశంలో రికార్డుచేయబడినది, అమాల్గమేషన్ కంపెనీగా ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు బదిలీచేయుటకు దిగువ షెడ్యూలులో పేర్కొన్న తాకట్టు ఆస్తులకు సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా అన్ని సార్ఫసీ చర్యలను ప్రారంభించబడినవి.
దానిఅనుసరించి, క్రింది సంతకందారు ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పుడు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **19.03.2025** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, **శ్రీ రాంబాబు మల్లవల్లి, శ్రీమతి వెంకట రమణ మల్లవల్లి, & మెసర్స్ వెంకట రమణ ఫ్యాన్సీ & జెనరల్ స్టోర్స్** రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ తాకట్టుదారులు/హామీదారులు గా సదరు డిమాండ్ నోటీసు తేది నుండి చెల్లించు / రియలైజేషన్ తేదీ వరకు తదుపరి వడ్డీ & ఇతర చార్జీలుతోపాటు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **17.03.2025** నాటికిగల **రూ. 38,98,361.90 పై.లు (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల తొంబై ఎనిమిది వేల మూడు వందల అరవై ఒకటి మరియు తొంబై పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ తాకట్టుదారు తదుపరి వడ్డీ & ఇతర చార్జీలతోసహా పూర్తి మొత్తాన్ని చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **23 జూన్, 2025న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.**
ప్రత్యేకించి రుణగ్రహీత & సహ-రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ కు **రూ. 38,98,361.90 పై.లు (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల తొంబై ఎనిమిది వేల మూడు వందల అరవై ఒకటి మరియు తొంబై పైసలు మాత్రమే)** లను మరియు దానిపై వడ్డీని చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్దవహించవలసిందిగా కోరబడుచున్నది.
షెడ్యూలు
కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా-రిజిస్ట్రీ విజయవాడ, పంచాయతి విజయవాడ, తాడెపల్లి గ్రామం యొక్క ఆర్ఎస్ నం.166-2ఎ లో 243చ.గ.లు (203-17చ.మీ.లు) విస్తీర్ణపు సైటుతో ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: ఆర్ & బి రోడ్, దక్షిణం: వెండర్స్‌చేత వదిలిన 20 లింకుల రోడ్డు, పడమర: వెండర్స్‌చేత వదిలిన 30 లింకుల రోడ్డు, ఉత్తరం: మొగల్ జబ్బార్ బేగ్‌కు విక్రయించిన ఆస్తి.
ప్రదేశం: విజయవాడ,
తేది: 26.06.2025,
LAN: ABFLVJWLAP0000116103
సం/- అధీకృత అధికారి,
(ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్)
(Mobile : 9686701466

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073,
ఫోన్: 040-23755686/23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128
స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన
స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.
రుణదాతకు మార్టిగేజి చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్,** అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే"** మరియు **"యదాతథం"** ప్రాతిపదికపై **30.07.2025** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.
బ్రాంచ్: విజయవాడ మెయిన్ బ్రాంచ్- (0866-2562239 (జి), 2569098 (బిఎం), 8978664059 (బిఎం), 8790319531 (ఎబిఎం),
ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు యొక్క పేర్లు & చిరునామా, స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: 1) మెస్సర్స్ ఉషోదయ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, ప్రతినిధిగా దాని భాగస్వాములు: (ఎ) శ్రీమతి తోట విజయలక్ష్మీ, (బి) శ్రీమతి ఉదయగిరి భాగ్యశ్రీ, (సి) శ్రీమతి ఇస్సాకు ధనుమజేశ్వరి, (డి) శ్రీమతి సూరకత్తుల అనురాధ, డి.నెం. 26-3-105, పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520003, **2) శ్రీమతి తోట విజయలక్ష్మీ, భర్త శ్రీ తోట శ్రీనివాస రావ్,** డి.నెం. 3-2006-8, పెదన గ్రా॥, కృష్ణా జిల్లా-521366, **3) శ్రీమతి ఉదయగిరి భాగ్యశ్రీ, భర్త శ్రీ మహేష్,** డి.నెం. 4-113, భావినేని స్ట్రీట్, పెనమలూరు గ్రా॥, విజయవాడ-520001. **4) శ్రీమతి ఇస్సాకు ధనుమజేశ్వరి, భర్త శ్రీ బాలాజీ,** డి.నెం. 4-28/4-9-11, టెనార్‌పేట, నందిపాటి జీవరత్నం స్ట్రీట్, విజయవాడ-520001, **5) శ్రీమతి సూరకత్తుల అనురాధ, భర్త శ్రీ ఎస్. నాగు,** డి.నెం. 5-6-3-7/2, వన్ టౌన్, పోతిన రాజగోపాల్ రావ్ స్ట్రీట్, విజయవాడ-520001, **6) శ్రీ తోట శ్రీనివాస రావ్, తండ్రి శ్రీ సూర్య ప్రసాద్,** డి.నెం. 3-2006-8, పెదన గ్రా॥, కృష్ణా జిల్లా-521366, **7) శ్రీ సూరకత్తుల నాగు తండ్రి శ్రీ కృష్ణ,** డి.నెం. 5-6-3-7/2, వన్ టౌన్, పోతిన రాజగోపాలరావ్ స్ట్రీట్, విజయవాడ-520001, **8) శ్రీ ఉదయగిరి మహేష్, తండ్రి శ్రీ బాబూజీ,** డి.నెం. 4-113, భవినేని స్ట్రీట్, పెనమలూరు గ్రా॥, విజయవాడ-520001 మరియు **9) శ్రీమతి ఉదయగిరి లక్ష్మీ, భర్త లేట్ బాబ్జి ఉదయగిరి,** డి.నెం. 3/208/10, పెదన గ్రా॥, కృష్ణా జిల్లా-521366. **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 05.12.2024. బకాయి మొత్తం: రూ. 33,98,637.52 (రూపాయలు ముప్పై మూడు లక్షల తొంభై ఎనిమిది వేల ఆరు వందల ముప్పై ఏడు మరియు పైసలు యాభై రెండు మాత్రమే) ఈ క్రింది విధంగా**

స్వభావం & ఖాతా నెం.	రావలసిన బకాయి మొత్తం (రూ.)	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
PSOD ఖాతా నెం. 7917000600201701	రూ. 25,60,306.70	01.06.2025
PSTL ఖాతా నెం. 7917001800034801	రూ. 8,38,330.82	11.06.2025
మొత్తం	రూ. 33,98,637.52	

స్థిరాస్తి యొక్క వివరణ:
శ్రీ బాబ్జి ఉదయగిరి (ప్రస్తుతం మరణించినారు) కి చెందిన ఆస్తి. కృష్ణా జిల్లా, పెదన మండలం, పెదన, కాపులవీధి వద్ద ఆర్.ఎస్. నెం. 614/15లో 171.25 చ॥గ॥ల విస్తీర్ణము గల డోర్ నెం. 3-224-8 ఆవరణలోని నివాస ఖాళీ స్థలం యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు:**
ఐటం 1: ఈ స్థలం 140 చ॥గ॥ల విస్తీర్ణము కలిగి ఉంది: తూర్పు: క్రింద తెలిపిన ఐటం 2-31.6 చ॥అ॥లు, **పడమర:** వేణు నాగేశ్వర రావ్ మరియు ఇతరుల ఉమ్మడి దారి-33.3 చ॥అ॥లు, **ఉత్తరం:** ఉదయగిరి సుభాషిని మరియు ఇతరుల స్థలం - 39.0 చ॥అ॥లు మరియు **దక్షిణం:** తోట రంగయ్య యొక్క స్థలం -39.0 చ॥అ॥లు.
ఐటం 2: మొత్తం 125 చ॥గ॥లలో 31.25 చ॥గ॥లు: ఉదయగిరి బాబ్జి & ఇతరులకు చెందిన ఉమ్మడి దారి 125 చ॥గ॥లు, తూర్పు: నిమ్మగడ్డ కోటేశ్వర రావ్ యొక్క స్థలం -125.0 చ॥అ॥లు, **పడమర:** పైన తెలిపిన ఐటం నెం. 1 - 125.0 చ॥అ॥లు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు -9.0 చ॥అ॥లలు మరియు **దక్షిణం:** తోట రంగయ్య మరియు ఇతరుల యొక్క స్థలం - 9.00 చ॥అ॥లు. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.2572 & 81.1509.**
రిజర్వు ధర: రూ. 9,80,000.00 (రూపాయలు తొమ్మిది లక్షల ఎనబై వేలు మాత్రమే)
ధరావత్తు: రూ. 98,000.00 (రూపాయలు తొంభై ఎనిమిది వేలు మాత్రమే)
(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు). (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద ఋణగ్రహీత/హామీదారులకు దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది). అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ అనగా www.karnatakabank.com లో "mortgaged assets for sale/Mega E Auction" హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము **30.07.2025న ఉ. 11.00 గం॥ల నుండి ఉ. 11.20 ని॥ల వరకు** www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును మెస్సర్స్ ఆర్క ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 29.07.2025న) ఆన్‌లైన్ ద్వారా మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్, 7-1-28/1/ఎ/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, సికింద్రాబాద్, తెలంగాణ-500016, వెబ్‌సైట్: www.auctionbazaar.com. సంప్రదించవలసిన మొబైల్ నెం.లు. 9603716999, 9581498999, 8370969696, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.
తేది: 21.06.2025,
ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

రైల్వే చార్జీల పెంపు ప్రతిపాదనలపై స్టాలిన్ ఆందోళన

- కేంద్రం పునరాలోచించాలని విజ్ఞప్తి

చెన్నై : రైల్వే చార్జీల పెంపు ప్రతిపాదనలపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై పునరాలోచించాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అలాగే రైళ్ళలో ఎసి కోచ్‌లను పెంచడం కోసం జనరల్ బోగీల సంఖ్యను తగ్గించవద్దని ఆయన ప్రధాని నరేంద్ర మోడీని, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. వెల్లూరు, తిరుపత్తూరు జిల్లాల్లో అధికార కార్యక్రమాలకు హాజరయ్యేందుకు బుధవారం ఉదయం స్టాలిన్ చెన్నై సెంట్రల్ నుండి కాట్పాడికి రైలులో ప్రయాణించారు. రైల్వే స్టేషన్‌లో ప్రజలతో మాట్లాడినట్లు చెప్పారు. చార్జీలు పెరుగుతాయనేసరికి ప్రజల్లో భయం పట్టుకుందని అన్నారు. అలాగే జనరల్ కోచ్‌ల తగ్గింపు పట్ల కూడా వారు ఆందోళన చెందుతున్నారన్నారు. పేదలు, మధ్యతరగతి వారికి రైల్వేలు అంటే కేవలం రవాణాసాధనమే కాదని, వారి రోజువారీ జీవితాల్లో ఒకఅంతర్భాగమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ఇప్పటికే ద్రవ్యోల్బణం, గ్యాస్ ధరల పెంపుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మళ్ళీ ఈ చార్జీల మోత వద్దని, వారిపై భారం వద్దని ఆయన కేంద్రాన్ని కోరారు. భారతీయ రైల్వే అంటే ఒక సర్వీస్ కాదని, ఒక కుటుంబమని ఆయన వ్యాఖ్యానించారు.

టీకాలకు దూరంగా

14 లక్షల మంది చిన్నారులు

లాన్సెట్ నివేదిక

న్యూఢిల్లీ : దేశంలో చిన్నారులకు వ్యాక్సినేషన్ విషయంలో ఎంతో పురోగతి సాధిస్తున్నామని చెప్పుకుంటున్నా.. ఇంకా 14 లక్షల మందికి పైగా చిన్నారులకు ఎలాంటి టీకాలు అందలేదు. ది లాన్సెట్ జనరల్‌లో ప్రచురించిన నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. వ్యాక్సిన్‌ల అంతరం భారత్‌లో ఆందోళనకర పరిస్థితికి దారితీయనుందని నివేదిక తెలిపింది. 'గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ స్టడీ వ్యాక్సిన్ కవరేజ్ కొలాబరేటర్స్' అనే విశ్లేషణ అధారంగా లాన్సెట్ ఈ నివేదికను ప్రచురించింది. ఈ విశ్లేషణ ఆధారంగా భారత్‌లో 2023లో 1.44 మిలియన్లు (14,50,000మంది) చిన్నారులకు వ్యాక్సిన్లు వేయలేదని నివేదిక తేల్చింది. వీరిని జీరో డోస్‌లో చేర్చినట్లు తెలిపింది.

ప్రపంచవ్యాప్తంగా రోగనిరోధకత యత్నాల్లో తీవ్రమైన స్తబ్దత నెలకొందని, ముఖ్యంగా భారత్, ఇతర దక్షిణాసియా దేశాలలో టీకాలకు దూరంగ ఉన్న లక్షలాది మంది చిన్నారులు ప్రాణాంతకమైన, నివారించగల వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని హెచ్చరించింది.

1980 -2023 మధ్య వ్యాక్సిన్‌లను పరిమితిని విస్తరించడంలో గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ., 2010 నుండి ఈ వేగం గణనీయంగా తగ్గిందని అధ్యయనం కనుగొంది. 2023 నాటికి, ప్రపంచవ్యాప్తంగా కోటి 50 లక్షలకు పైగా (15.7మిలియన్ల) మంది చిన్నారులు తమ జీవితంలో మొదటి సంవత్సరంలో (డిఫ్తీరియా, టెటనస్, పెర్టుసిస్) డిటిపి వ్యాక్సిన్ మోతాదులను తీసుకోలేదని అంచనా వేసింది. దీనిలో భారత్ వాటా గణనీయంగా ఉంది. 2010 మరియు 2019 మధ్య 204 దేశాలలో 100 దేశాలలో మీజిల్స్ (తట్టు) వ్యాక్సిన్ కవరేజీ తగ్గింది. అయితే 36 అధిక ఆదాయ దేశాల్లో 21 దేశాలు డిటిపి, మీజిల్స్, పోలియో, క్షయ వ్యాధులకు కనీసం ఒక్క వ్యాక్సిన్ డోస్‌ల కవరేజ్‌లో క్షీణతను

ఎదుర్కొన్నాయి. కోటి 50 లక్షల టీకాలు వేయని పిల్లల్లో సగానికి పైగా చిన్నారులు కేవలం ఎనిమిది దేశాల్లో నివసిస్తున్నారు. నైజీరియా తర్వాత 14 లక్షల జీరో డోస్ పిల్లలతో భారత్ రెండో స్థానంలో ఉంది. జీరో డోస్ చిన్నారుల్లో దక్షిణాసియా ప్రాంతం 13శాతం మందిని కలిగి ఉంది. ఇది దక్షిణాసియాలో సంక్షోభం తీవ్రతను నివేదిక హైలెట్ చేస్తోంది. అలాగే, అధిక ఆదాయం ఉన్న దేశాల్లోనూ వివిధ వ్యాధుల టీకాల్లో ఒక మోతాదుకు చిన్నారులు దూరంగా ఉంటున్నారు.

వ్యాక్సినేషన్లల్లో ఇప్పటికే ఉన్న సవాళ్లను కొవిడ్ మహమ్మారి తీవ్రతరం చేసిందని నివేదిక తేల్చింది. 2020 నుండి ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన్ కవరేజ్ రేట్లు గణనీయంగా తగ్గాయని, 2020-2023 మధ్య ప్రపంచవ్యాప్తంగా సుమారు 15.6 మిలియన్ల మంది పిల్లలు డిటిపి వ్యాక్సిన్, మీజిల్స్ పూర్తి మూడు మోతాదులను తీసుకోలేకపోయారని అధ్యయనం తెలిపింది.

భారత్ వంటి వైవిధ్యభరితమైన దేశంలో సున్నితమైన టీకా కార్యక్రమాలు అవసరమని నివేదిక తెలిపింది.

వ్యాక్సినేషన్లలో పెరుగుతున్న అంతరం 2030 నాటికి ప్రపంచ రోగనిరోధక లక్ష్యాలను చేరుకోలేమనే స్పష్టమైన హెచ్చరికగా ఈ నివేదికను తీసుకోవాలని ఆరోగ్య రంగ నిపుణులు అంటున్నారు.

అమెరికా, ఇజ్రాయిల్ చర్యలను కేంద్రం వ్యతిరేకించాలి

- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. అరుణ్ కుమార్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధపూరిత దాడి చర్యలను కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఇరాన్‌పై అమెరికా బాంబు దాడి, ఇజ్రాయిల్-అమెరికా సంకీర్ణ యుద్ధానికి వ్యతిరేకంగా బుధవారం నాడిక్కడ జంతర్ మంతర్‌లో వామపక్ష పార్టీలు నిరసన నిర్వహించాయి. ప్లకార్డులు చేబూని అమెరికా, ఇజ్రాయిల్ అమానవీయ చర్యలకు, యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాల హోరెత్తించారు. ఈ సమయంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు అరుణ్ కుమార్ సహా వామపక్ష నాయకులను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. రోడ్డుపై కూర్చొని కార్యకర్తలు ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఆందోళనను ఉద్దేశించి అరుణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యుద్ధానికి వ్యతిరేకంగా వైఖరి తీసుకోవడానికి సిద్ధంగా లేదని అన్నారు. 50 ఏళ్ల క్రితం దేశంలో జరిగిన అమానవీయత గురించి మాట్లాడే అర్హత మోడీకి, అమిత్ షాకు లేదని అన్నారు. మానవత్వం గురించి మాట్లాడే ముందు, పాలస్తీనా, ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరిక యుద్ధాన్ని వ్యతిరేకించడానికి మనం సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ సక్సేనా, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యురాలు మెమునా మొల్లా, ఆశాశర్మ, సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్, ఆర్‌ఎస్‌పి, ఫార్వర్డ్ బ్లాక్, సిజిపిఐ పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత్‌తో చర్చలకు సిద్ధం : పాక్ ప్రధాని

ఇస్లామాబాద్ : అపరిష్కృతంగా వున్న సమస్యలన్నీ పరిష్కరించుకోవడానికి భారత్‌తో అర్థవంతమైన చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా వున్నామని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పారు. జమ్మూ కాశ్మీర్, జలాలు, వాణిజ్యం, ఉగ్రవాదం సహా అన్ని సమస్యలపై భారత్‌తో చర్చలు జరుపుతామని పాక్ ప్రధాని చెప్పినట్లు రేడియో పాకిస్తాన్ పేర్కొంది. మంగళవారం సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో భారత్, 1960ల నాటి సింధు జలాల ఒప్పందాన్ని రద్దుచేసింది. పాక్‌తో అన్ని రకాల వాణిజ్యాన్ని నిలుపుచేసింది. భారత్‌తో ఇటీవల ఉద్రిక్తతల నేపథ్యంలో సౌదీ అందించినమద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారని రేడియో పాకిస్తాన్ పేర్కొంది. గత నెల ఆరంభంలో కూడా ఇరాన్, అజర్‌బైజాన్‌ల్లో పర్యటించే సమయంలో పాక్ ప్రధాని ఇదే విషయమై వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో శాంతి చర్చలు జరిపేందుకు తాము సంసిద్ధంగా వున్నామని చెప్పారు. అయితే ఉగ్రవాదంపై, అలాగే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను వెనక్కి తిరిగి ఇచ్చే అంశంపైనే పాక్‌తో చర్చలు జరుపుతామని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది.

ట్రంప్‌నకు నోబెల్ బహుమతి కోసం

అమెరికా నుంచి అధికారికంగా ప్రతిపాదన

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్‌నకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని కోరుతూ ఆ దేశం అధికారికంగా ప్రతిపాదన చేసింది. అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు బడ్డీ కార్టర్ ఈ మేరకు నార్వేలోని నోబెల్ కమిటీకి ఓ లేఖను పంపించారు. "అసాధ్యమనుకున్న సంక్షోభాల్లో కూడా వేగంగా ఒప్పందాలు చేయించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారు. ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య శాంతి ఒప్పందం కుదర్చడంలో పాత్ర ఉంది. ఆయన నాయకత్వాన్ని నోబెల్ ప్రైజ్‌తో గుర్తించాలి" అని కోరారు. సాధారణంగా నోబెల్ శాంతి బహుమతికి ఆయా దేశాల జాతీయ పార్లమెంట్ సభ్యులు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, ఇతరులు నామినేషన్లను సమర్పించవచ్చు. మరోవైపు నోబెల్ శాంతి బహుమతి తనను వరించకపోవచ్చని ఇటీవల కాలంలో ట్రంప్ తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఆయన సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్టు చేస్తూ "నేను ఏం చేసినా.. నాకు నోబెల్ ప్రైజ్ రాదు. భారత్-పాక్ మధ్య యుద్ధం ఆపినా.. సెర్బియా - కొసావో మధ్య పోరాటాన్ని నిలిపినా బహుమతి లభించదు" అని విచారం వ్యక్తం చేశారు.

యుపిలో ఇంటర్నేషనల్ పొటాటో సెంటర్

- ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా కేంద్ర మంత్రివర్గం తీర్మానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలోని సింగ్నాలో ఇంటర్నేషనల్ పొటాటో సెంటర్ (సిఐపి) దక్షిణాసియా ప్రాంతీయ కేంద్రం ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బుధవారం నాడిక్కడ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గం సమావేశం జరిగింది. ఈ క్యాబినెట్ భేటీ అనంతరం నేషనల్ మీడియా సెంటర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లో సిఐపికి కేంద్రం రూ. 111.5 కోట్లు కేటాయించిందని, ఆహారం, పోషకాహార భద్రత, రైతుల ఆదాయం, ఉపాధి కల్పనను పెంచడం దీని ప్రధాన ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగాళాదుంప ఉత్పత్తి చేస్తున్న దేశం భారత్ కాగా, దేశంలో ఉత్తరప్రదేశ్ ముందు వరుసలో ఉందని అన్నారు. పొటాటో సెంటర్ ఏర్పాటుతో బంగాళాదుంప ఉత్పత్తి, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, రవాణా, మార్కెటింగ్, విలువ గొలుసులో గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే, యుపిలో ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. యుపిలోని గౌతమ్ బుద్ధనగర్‌లో రూ.417 కోట్లతో ఈఎంసి క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అలాగే, పుణే మెట్రో రైలు ప్రాజెక్టు దశ-2ను మంత్రివర్గం ఆమోదించిందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లు 12.75 కిలో మీటర్ల విస్తరించి ఉంటాయని, 13 స్టేషన్లు ఉంటాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.3,626.24 కోట్లని, ఈ వ్యయాన్ని కేంద్ర, మహారాష్ట్ర ప్రభుత్వం సమానంగా భరిస్తాయని తెలిపారు. చాందినీ చౌక్, బవ్ధాన్, కోత్రుడ్, ఖరడి, వాఘోలి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న శివారు ప్రాంతాలను కలుపుతాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును నాలుగేళ్ల లోపు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

అదేవిధంగా జార్ఖండ్‌లోని ఝరియా బొగ్గు గనుల నిర్వాసితుల పునరావాసానికి (ఝరియా మాస్టర్ ప్లాన్) రూ. 5,940.47 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. నిర్వాసిత కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం కోసం నైపుణ్య శిక్షణ, స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

కాగా, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా కేంద్ర మంత్రి వర్గం తీర్మానాన్ని ఆమోదించినట్లు కూడా మంత్రి తెలిపారు. ఎమర్జెన్సీ బాధితులకు నివాళిగా మంత్రివర్గం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించినట్లు చెప్పారు. శుభాంశు శుక్లాతో కూడిన యాక్సియం-4 మిషన్ విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతించింది. దేశంలో విధించిన అత్యవసర పరిస్థితికి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన తీర్మానాన్ని చదివి వినిపించారు. 'అత్యవసర పరిస్థితిపై పోరాడిన లెక్కలేనన్ని మంది త్యాగాలను గుర్తుంచుకోవాలని నిర్ణయించింది. రాజ్యాంగాన్ని హత్య చేసే ప్రయత్నాన్ని విఫలం చేసిన ఈ ప్రజాస్వామ్యవాదులకు కేంద్ర మంత్రివర్గం నివాళులర్పించింది' అని పేర్కొన్నారు.

రాజ్యాంగంపై బిజెపి వంచన

- దేశంలో ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ అమలు
- ఎమర్జెన్సీపై బిజెపి వ్యాఖ్యలను తప్పుబట్టిన మల్లికార్జున్ ఖర్గే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యాంగంపై బిజెపి వంచనకు పాల్పడుతోందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై తీవ్ర విమర్శలు చేశారు. అత్యవసర పరిస్థితి 50వ వార్షికోత్సవాన్ని ఉపయోగించి తన ప్రభుత్వ వైఫల్యాల నుండి దృష్టిని మళ్లించాలని మోడీ యత్నిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. అత్యవసర పరిస్థితి వార్షికోత్సవాన్ని ప్రసంగాలు, లేఖలు, బహిరంగ కార్యక్రమాలతో జరుపుకోవాలని, దానిని 'రాజ్యాంగ హత్య'గా చిత్రీకరించాలని మోడీ ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశిస్తూ ఒక సర్క్యులర్ జారీ చేసిందని ఖర్గే, ఇది నాటకీయ చర్య అని విమర్శించారు. "రాజ్యాంగ నిర్మాణంలో ఎటువంటి సహకారం లేని, స్వాతంత్ర్య పోరాటంలో ఎటువంటి పాత్ర లేని, ఒకప్పుడు రామ్ లీలా మైదానంలో బి.ఆర్. అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ చిత్రాలను తగలబెట్టిన వారు ఇప్పుడు తాము రాజ్యాంగ రక్షకులమని చెప్పుకుంటున్నారు" అని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ సూత్రాలను కాపాడుకోవడానికి ఏడాది క్రితం ప్రారంభించిన కాంగ్రెస్ సంవిధాన్ బచావో యాత్రకు పెరుగుతున్న ప్రజా మద్దతుకు భయపడి, రాజ్యాంగ విలువలను చాలా కాలంగా వ్యతిరేకిస్తున్న బిజెపి ఇప్పుడు వాటిని ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఈ యాత్ర బిజెపిని కలవరపెట్టిందని అన్నారు. "సంవత్సరాలుగా రాజ్యాంగాన్ని విస్మరించిన తర్వాత, వారు అకస్మాత్తుగా దాని గురించి పట్టించుకున్నట్లు నటిస్తున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు.

"నిరుద్యోగం, నల్లధనం, ద్రవ్యోల్బణంపై ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? మోడీ ప్రభుత్వం దగ్గర వీటికి సమాధానాలు లేవు. అందుకే వారు 50 ఏళ్ల నాటి సంఘటనను తవ్వుతున్నారు" అని ఆయన విమర్శించారు. దేశంలో అసమానతలు పెరుగుతున్నాయని ఖర్గే పేర్కొన్నారు.

ప్రస్తుత బిజెపి పాలనను "అప్రకటిత అత్యవసర పరిస్థితి"గా పేర్కొన్న ఖర్గే, ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తోందని, అసమ్మతిని అణచి వేస్తోందని అన్నారు. "ఇది ప్రజాస్వామ్య వేడుక కాదు, దాని స్ఫూర్తిని సమాధి చేసే ప్రయత్నం" అని విమర్శించారు. మణిపూర్ పరిస్థితి, జమ్మూ కాశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడి వంటి కీలక అంశాలపై ప్రభుత్వం మౌనంగా ఉండటాన్ని కూడా ఆయన ప్రశ్నించారు."మణిపూర్ ఎందుకు మండుతోంది. ప్రధానమంత్రి ఎక్కడా కనిపించడం లేదు? కాశ్మీర్‌పై పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఎందుకు జరగలేదు?" అని ఆయన ప్రశ్నించారు.

శశిథరూర్‌పై ఖర్గే పరోక్ష విమర్శలు

ప్రధాని నరేంద్ర మోడీపై తిరువనంతపురం ఎంపి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ ప్రశంసలు కురిపించడంపై మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. శశిథరూర్‌పై పరోక్షంగా విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి దేశమే ముఖ్యమని, ఆ తరువాతే మిగిలినవన్నీ అని స్పష్టం చేశారు. కానీ కొంత మందికి మాత్రం ముందు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమని, ఆ తరువాతే దేశమని ఖర్గే వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపి శశిథరూర్‌పై చర్యలు ఏమైనా తీసుకుంటారా? అని ప్రశ్నకు ఏమీ లేదని ఆయన సూచన ప్రాయంగా తెలిపారు.

అయితే తనకు ఇంగ్లీష్ భాషపై అంత పట్టులేదన్నారు. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్ భాషపై బాగా పట్టున్న శశిథరూర్‌ను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి)లో సభ్యుడిగా తీసుకున్నట్లు వివరించారు. ప్రతిపక్ష పార్టీలన్నీ తాము, తమ సైన్యం.. సైనికులు, ఆపరేషన్ సిందూర్‌తో ఉన్నామని స్పష్టం చేశామని గుర్తు చేశారు. అంటే తామకు దేశం ముఖ్యమని చెప్పామన్నారు. కానీ కొందరికి మాత్రం ముందు ప్రధాని మోడీ, ఆ తరువాతే దేశం అంటారన్నారు. దీని గురించి మనం ఏం చేయగలమంటూ ఖర్గే పెదవి విరిచారు. సిడబ్ల్యుసిలో చాలా మంది సభ్యులు ఉన్నారని, ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం ఉంటుందని అన్నారు. ఎవరైనా దేని గురించి అయినా ఆందోళన చెందుతుంటే వాళ్ల వద్దకు వెళ్లి ప్రశ్నించాలంటూ విలేకర్లకు ఆయన సూచించారు.

న్యూయార్క్ మేయర్ డెమోక్రటిక్ అభ్యర్థిగా జోహ్రాన్ మందాని

- భారత సంతతి కి చెందిన తొలి వ్యక్తిగా రికార్డ్

న్యూయార్క్ : న్యూయార్క్ నగర మేయర్ డెమోక్రటిక్ అభ్యర్థిత్వానికి జరిగిన ఎన్నికల్లో జోహ్రాన్ మందాని గెలుపొందారు.మమదాని భారతీయ మూలాలు ఉన్న వ్యక్తి. మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమో పై గెలుపొంది సంచలనం సృష్టించారు. మంగళవారం రాత్రి ఓట్ల లెక్కింపులో మమదాని స్పష్టమైన మెజార్టీ సాధించారు. గెలుపొందిన అనంతరం మందాని మాట్లాడుతూ ఈ రాత్రి మనం చరిత్ర సృష్టించాం, నెల్సన్ మండేలా మాటల్లో " అది అసాధ్యమనిపించిన, సాధ్యం అయ్యేవరకు అసాధ్యమే.దాన్ని మనం సాధించామని " అన్నారు. మమదాని ప్రచారం చేసిన వామపక్ష విధానాలను డెమోక్రాట్లు ఆశక్తిగా గమనించారు. సంపన్నులపై కొత్త పన్నులు, అందుబాటులోకి గృహనిర్మాణం, ఉచిత బస్సు, ఉచిత చైల్డ్ కేర్ విధానాలను తన లక్ష్యాలుగా ప్రచారం చేశారు. బిలీనియర్లు, లాబీస్టులు లక్షలాది డాలర్లు ఖర్చు చేసినా ప్రజలు మమదాని వైపునిలిచారు. అయితే ఈ ఎన్నిక ప్రైమరీ ర్యాంక్డ్ చాయిస్ ద్వారా నిర్ణయించింది కాబట్టి తుది ఫలితాలు జులై1న వెల్లడికానున్నాయి. నవంబర్ 4న జరిగే సాధారణ ఎన్నికల్లో మమదాని స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రస్తుత మేయర్ ఎరిక్ ఆడమ్స్‌తో తలపడాల్సి ఉంటుంది. జోహ్రాన్ మమదాని నగర మేయర్‌గా ఎన్నికైతే తొలి భారతీయ-అమెరికన్‌గా చరిత్ర సృష్టిస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు.

యోగాంధ్ర విజయవంతం : మోడీ

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నిర్వహించిన యోగాంధ్ర విజయవంతం అయిందని ప్రధాని మోడీ తెలిపారు. బుధవారం జరిగిన కేంద్ర మంత్రి వర్గం సమావేశంలో మోడీ ఈ విషయాన్ని చెప్పినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులకు వెల్లడించారు. అలాగే, అశ్విని వైష్ణవ్ వివరాల ప్రకారం యోగాంధ్రను విజయవంతం చేసినందుకు చంద్రబాబు, లోకేష్‌లకు మోడీ అభినందనలు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం ఊహించని విధంగా జరిగిందని మోడీ చెప్పారు. ఇప్పటి వరకూ తాను ఎన్నో కార్యక్రమాలను చూశానని, కానీ యోగాంధ్ర లాంటి అతి భారీ కార్యక్రమాన్ని చూడలేదని మోడీ క్యాబినేట్ భేటీలో అన్నారు. ఎపిలో నెల రోజుల పాటు యోగాంధ్రను నిర్వహించడం మర్చిపోలేని విషయమని అన్నారు. అసలు 30 రోజుల పాటు సమాజంలోని అన్ని వర్గాల వారిని కలిపి యోగాంధ్రను ఎలా చేశారో నివేదిక ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కోరారని, అక్కడ నుంచి యోగాంధ్ర నివేదిక వచ్చిన తరువాత దాన్ని అన్ని రాష్ట్రాలకు పంపుతామని మోడీ చెప్పారు.

3000 కార్లు సముద్రం పాలు

- పసిఫిక్ మహాసముద్రంలో మునిగిపోయిన కార్గో షిప్

అలస్కా : మెక్సికోకు కొత్త వాహనాలను తీసుకువెళు తున్న కార్గో షిప్ ఉత్తర పసిఫిక్ సముద్రంలో మునిగిపోయింది. 3000 పైగా ఖరీదైన కార్లు, హైబ్రీడ్ వాహనాలు నడి సముద్రంలో మునిగిపోయాయి. మార్నింగ్ మిడాస్ షిప్ సోమవారం అలూషియన్ దీవుల సమీపంలో మునిగిపోయిందని అలస్కా కోస్ట్‌గార్డ్ అధికారులు ప్రకటించారు. ఈ షిప్ మే 26 న చైనాలోని యాంటై నుండి మెక్సికోకు బయలుదేరింది. ఈనెల 3న షిప్‌లో మంటలు చెలరేగాయని కోస్ట్‌గార్డ్ అధికారులకు సమాచారం అందింది.మంటల్లో చిక్కుకున్న షిప్ సముద్రంలో 16404 అడుగుల లోతుల్లోకి మునిగిపోయింది. షిప్ లోని సిబ్బంది లైఫ్ బోట్ల సహాయంతో తప్పించుకున్నారు.600 అడుగుల పొడవున్న ఈ షిప్ 2006లో తయారైంది.లండన్‌కు చెందిన జోడియాక్ మార్టైం సంస్థ దీన్ని నిర్వహిస్తుంది. 2023లో జర్మనీ నుండి సింగపూర్‌కు వాహనాలతో వెళ్తున్న షిప్ మంటల్లో చిక్కుకుని ఒకరు మరణించారు.ఈ ఘటన అనంతరం డచ్ భద్రతా బోర్డు అధికారులు నార్త్ సీ మార్గంలో భద్రతా చర్యలు మెరుగుపరచాలని సూచించారు.

అణు కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి

- స్పష్టం చేసిన : ఇరాన్
- నష్టం తీవ్రమే : ట్రంప్
- పూర్తి అంచనాలు వస్తే కానీ చెప్పలేమన్న ఇంటెలిజెన్స్ వర్గాలు
- అణు కార్యక్రమం వెనకబడుతుందని అంచనా

టెహరాన్, వాషింగ్టన్ : గత ఆదివారం అమెరికా జరిపిన బాంబుదాడుల్లో తమ అణు స్థావరాలు దారుణంగా దెబ్బతిన్నాయని ఇరాన్ ధృవీకరించింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘె బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. అయితే అంతకుమించి వివరాలు వెల్లడించడానికి నిరాకరించారు. అయతే దాడుల తీవ్రత చాలా గణనీయంగా వుందని అంగీకరించారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. ఇరాన్ అణు కేంద్రాలకు జరిగిన నష్టం చాలా తీవ్రంగా వుందని వ్యాఖ్యానించారు. బహుశా కొన్ని దశాబ్దాల పాటు మళ్ళీ అణు కార్యక్రమాలు చేపట్టలేకపోవచ్చని అన్నారు. ఇక వారు అణ్వాయుధాలు తయారుచేయలేకపోవచ్చని అన్నారు. అయితే ఈ విషయంలో అందుబాటులో వున్న ఇంటెలిజెన్స్ సమాచారం అసంపూర్తిగా వుందని ఆయన అంగీకరించారు.

ఇదిలావుండగా, అమెరికా దాడుల్లో ఇరాన్ అణు స్థావరాలు ధ్వంసం కాలేదని అమెరికా ఇంటెలిజెన్స్ ప్రాథమికంగా అంచనా వేసింది. అయితే ఈ దాడుల కారణంగా ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమం కొద్ది నెలల పాటు వెనకపట్టు పడుతుందని తెలిపింది. అమెరికా ప్రభుత్వానికి చెందిన ఒక ఇంటెలిజెన్స్ సంస్థ వేసిన అంచనాలు ఈ అంశంపై ట్రంప్ వాదనతో విభేదిస్తున్నాయి. శుద్ధి చేసిన యురేనియం నిల్వలకు తమ దాడులతో ఎలాంటి ప్రమాదం సంభవించలేదని కూడా అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు స్పష్టం చేశాయి. అయితే భూగర్భంలోని ఇరాన్ అణు స్థావరంలో ఒకటి రెండు నెలల పాటు కార్యకలాపాలు నిలిచిపోవచ్చునని భావిస్తున్నట్లు తెలిపాయి.

దెబ్బతిన్నది ప్రవేశ ద్వారాలే !

రక్షణ ఇంటెలిజెన్స్ సంస్థ రూపొందించిన నివేదిక ప్రకారం..అమెరికా దాడులు భూగర్భ అణు స్థావరానికి చెందిన రెండు ప్రవేశ ద్వారాలను మాత్రమే ధ్వంసం చేశాయి. లోపల ఉన్న భవనాలు కూలిపోలేదు. దాడుల తర్వాత కూడా ఆ భవనాలలోని యంత్ర పరికరాలు పనిచేశాయి. దాడుల తర్వాత అమెరికా సెంట్రల్ కమాండ్ వేసిన అంచనాల ఆధారంగా రక్షణ ఇంటెలిజెన్స్ సంస్థ ఈ నిర్ధారణకు వచ్చింది.

ఇదిలావుండగా తాము జరిపిన దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని దెబ్బతీశాయని ట్రంప్ ప్రభుత్వం ఐరాస భద్రతా మండలికి చెప్పింది. ఇరాన్ అణు స్థావరాలు పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయాయంటూ ట్రంప్ అంతకుముందు చేసిన వాదనకు ఇది కొంత భిన్నంగా ఉండడం గమనార్హం.

ఇంటెలిజెన్స్ వర్గాలు ఏం చెబుతున్నాయి ?

ఇరాన్ అణు స్థావరాలకు జరిగిన నష్టం, దాడుల ప్రభావంపై విశ్లేషణలు కొనసాగుతున్నాయని అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. అదనపు సమాచారం అందిన తర్వాత ప్రాథమిక అంచనాలలో కొన్ని మార్పులు జరగవచ్చునని చెప్పాయి. అయితే ఇరాన్ అణు శుద్ధి కర్మాగారాలను 'పూర్తిగా, మొత్తంగా' ధ్వంసం చేశామంటూ ట్రంప్ చేస్తున్న వాదనతో ఈ ప్రాథమిక అంచనాలు ఏకీభవించడం లేదు. అమెరికా దాడులకు ముందే అణు స్థావరాల నుండి శుద్ధి చేసిన యురేనియంను తరలించారని ఇంటెలిజెన్స్ వర్గాలు నిర్ధారణకు వచ్చాయి. కాబట్టి ఇరాన్ అణు కార్యక్రమాన్ని అమెరికా దాడులు కొన్ని నెలల పాటు నిలువరించగలుగుతాయే తప్ప దానిని పూర్తిగా తుడిచిపెట్టలేదని తేల్చి చెప్పాయి.

కాగా ఇంటెలిజెన్స్ అంచనాలను శ్వేతసౌధం కొట్టిపారేసింది. 'ఇంటెలిజెన్స్ అంచనాలు అత్యంత రహస్యంగా ఉంటాయి. కానీ ఎవరో వాటిని లీక్ చేశారు. ఇది ట్రంప్ ప్రతిష్టను, సాహసోపేతంగా దాడులు జరిపిన పైలట్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమే అవుతుంది. వారి లక్ష్యాలపై 30వేల పౌండ్ల బాంబులు పద్నాలిగింటిని జారవిడిస్తే ఏం జరుగుతుందో అందరికీ తెలుసు. అవి పూర్తిగా నాశనమవుతాయి' అని శ్వేతసౌధం పత్రికా కార్యదర్శి కరోలిన్ లీవిట్ ఓ ప్రకటనలో సీఎన్ఎన్‌కు తెలియజేశారు.

అణ్వాయుధాలు కోరుకోవడం లేదు!

- కానీ మా హక్కులు పరిరక్షించుకుంటాం
- స్పష్టం చేసిన ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

టెహరాన్ : అణ్వాయుధాలను తాము కోరుకోవడం లేదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు. అయితే అణు శక్తిని శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగించుకునే విషయంలో తమకున్న చట్టబద్ధమైన హక్కులను పరిరక్షించుకుంటూనే ఉంటామని తేల్చి చెప్పారు. పెజెష్కియాన్ మంగళవారం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఎఇ) అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జయేద్‌తో ఫోన్‌లో మాట్లాడాదరు. తమపై 'బలవంతంగా అన్యాయమైన ఆకాంక్షలను రుద్దలేవ'ని పెజెష్కియాన్ వ్యాఖ్యానించారు. 'అమెరికాతో మాట్లాడేటప్పుడు వారికి ఒక విషయం చెప్పాలి. ఇరాన్ కేవలం తన చట్టబద్ధమైన హక్కులను మాత్రమే పరిరక్షించుకుంటుందని తెలియజేయాలి." అని యూఎఇ అధ్యక్షుడిని పెజెష్కియాన్ కోరారు. అణ్వాయుధాలను అభివృద్ధి చేయాలని, వాటిని ఉపయోగించాలని ఇరాన్ ఎన్నడూ కోరుకోలేదని ఆయన చెప్పినట్లు అధికార ఐఆర్ఎన్ఏ వార్తా సంస్థ తెలియజేసింది. చర్చల ద్వారా అన్ని వివాదాలనూ పరిష్కరించుకునేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నదని కూడా ఆయన స్పష్టం చేశారు.

యుద్ధాన్ని విజయవంతంగా ముగించాం

యుద్ధాన్ని తాము విజయవంతంగా ముగించామని పెజెష్కియాన్ వ్యాఖ్యానించారు. ఇది తమకు 'గొప్ప విజయ'మని ఆయన తెలిపారు. అమెరికాతో నెలకొన్న విభేదాలను పరిష్కరించుకునేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నదని ఆయన సౌదీ రాజు ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్‌కు చెప్పారు. తమ అణు పరిశోధనలు పౌర ఇంధన ఉత్పత్తి కోసమేనని ఇరాన్ చాలా కాలం నుండి చెబుతున్న విషయం తెలిసిందే.

ప్రమాదంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

మతోన్మాద బిజెపి దుష్ట పాలనను తిప్పికొట్టడమే 50 ఏళ్ల ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటం మనకిచ్చే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో తిరుపతి జిల్లాలో అరెస్టయిన ప్రముఖ రచయిత శైలకుమార్, సీనియర్ పాత్రికేయులు రాఘవ మాట్లాడుతూ.. జాతీయోద్యమంలో ఏ రకమైన పాత్ర లేని ఆర్ఎస్ఎస్, అనుబంధ వ్యక్తులు, సంఘాలు చరిత్రను ఎలా వక్రీకరించారో, అలాగే ఎమర్జెన్సీలోనూ తమ పాత్రను తిరగరాయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.

- కర్నూలులో సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఏ గఫూర్ మాట్లాడుతూ... ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ కంటే మోడీ మత రాజ్యం ప్రమాదకరమన్నారు. అమెరికాలో ట్రంప్ విధానాలనే మోడీ పాటిస్తున్నారన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపే వారి ఆస్తులను ధ్వంసం చేసే బుల్డోజర్ రాజ్యం వచ్చిందన్నారు.
- విశాఖలో సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ.. ఆనాడు ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ ఒక నియంతలా ఏ విధంగా అయితే నిర్ణయాలు తీసుకున్నారో అదే విధంగా ప్రస్తుతం బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాధం మాట్లాడుతూ... ఎమర్జెన్సీపై మొదటగా పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మాత్రమేనని తెలిపారు. బిజెపి ప్రభుత్వం వల్ల కార్పొరేట్లకు తప్ప ప్రజలకు ఎటువంటి ఉపయోగమూ లేదన్నారు.
- అనంతపురంలో రైల్వే స్టేషన్ నుంచి టవర్‌క్లాక్ వద్దనున్న గాంధీ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. సిపిఎం సీనియర్ నాయకులు, రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు మాట్లాడుతూ.. 'పెళ్లికి వెళ్తూ పిల్లిని చంకలో పెట్టుకుని వెళ్లినట్టుగా' రాష్ట్రంలోకి తెలుగుదేశం, జనసేనలు కలిపి బిజెపిని తోడు తీసుకొచ్చాయని ఎద్దేవా చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. పరమత సహనాన్ని కోరే వారిని పాకిస్తాన్ పంపించేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించడాన్ని తప్పుబట్టారు. ప్రెసిడెన్షియల్ రెఫరెన్స్ పేరుతో సుప్రీంకోర్టు స్వతంత్రను దెబ్బతీసే ప్రయత్నాలు సాగుతుండటం ఆందోళనకరమన్నారు.

వస్తున్నాం.. బడికొస్తున్నాం!

జింకల్లా గెంతులు వేస్తూ
నెమళ్ళలా నాట్యం చేస్తూ
కోయిలల్లా గానం చేస్తూ
అందరినీ సందడి చేస్తూ
వస్తున్నాం.. బడికొస్తున్నాం

ఆటలన్ని ఆడేటందుకు
పాటలన్ని పాడేటందుకు
చదువులన్ని చదివేటందుకు
అందరి మన్ననలు పొందేటందుకు
వస్తున్నాం.. బడికొస్తున్నాం

సమతా మమతా పంచేటందుకు
కుల మత భేదం తుంచేటందుకు
అందరి మనసులు గెలిచేటందుకు
అందరూ ఒకటేనని చాటేటందుకు
వస్తున్నాం.. బడికొస్తున్నాం !

క్రమశిక్షణకు నిచ్చెన వేస్తూ
పెద్దలందరినీ గౌరవిస్తూ
మాష్టారిని అనుసరిస్తూ
చదువులమ్మకి పేరు తెచ్చేటందుకు
వస్తున్నాం.. బడికొస్తున్నాం!

- కయ్యూరు బాలసుబ్రహ్మణ్యం,
77802 77240.

ఆరోగ్యామృతాలు



రకరకాల పండ్లు
రంగు రంగుల నుండు
పోషకాలు మెండు
ఆరోగ్యం నిండు

విటమిన్లు సమ్మిళితం
పేదవారి ఆరోగ్యామృతం
రోజుకొకటి తినడం
జామపండుతో సాధ్యం

క్యారట్ తింటే
రక్తం కలుగు
బీట్ రూట్ తింటే
హార్ట్ బీట్ పెరుగు

ప్రకృతి ప్రసాదితాలు పండ్లు
తింటే తొలుగు అనారోగ్యపు కడగండ్లు
వెల్లివిరియు ఆరోగ్యపు హరివిల్లు
ప్రశాంత జీవనపు తొలకరి జల్లు

- ఆళ్ల నాగేశ్వరరావు,
గుంటూరు,
74166 38823.

నేను గీసిన బొమ్మ

ఎం. మౌనిక,
5వ తరగతి, శ్రీచైతన్య స్కూలు,
సుంకరపాలెం,
తాళ్లరేవు, కాకినాడ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

జీవన సౌరభం

ఇతరులకు స్వేచ్ఛను నిరాకరించే వారు తాము స్వేచ్ఛ పొందటానికి అర్హులు కారు.

మీకోసం

వాష్ బేసిన్‌లో రంధ్రాలు మూసుకుపోయినప్పుడు వేడినీటిలో కాస్తంత ఉప్పు కలిపి ఆ నీటిని వాష్ బేసిన్‌లో పోయాలి. రంధ్రాలు తెరుచుకుని వాష్ బేసిన్ శుభ్రపడుతుంది.

పాన్ వాలా.. పుస్తక ప్రపంచం..!

పుట్టిన ఇల్లు, పెరిగిన ప్రాంతం, పనిచేస్తున్న ప్రదేశాన్ని బట్టి మనుషులను అంచనా వేస్తారు చాలామంది. వాస్తవానికి ఒక వ్యక్తి గుణగణాలను, శక్తిసామర్థ్యాలను బేరీజు వేయడానికి అవేమీ కొలమానం కాదు. అందుకు ఉదాహరణగా నిలుస్తున్నాడు పశ్చిమబెంగాల్‌కి చెందిన పింటూ పోహాన్. ఒక చిన్న బడ్డీలో కిళ్లీలు అమ్ముకుంటూ జీవించే పింటూ, పిల్లలకు, పెద్దలకు ఆసక్తి రేకించే రచనలు చేయడంలో దిట్ట. పేదరికంలో పుట్టి, చదువుకోవడం కష్టమై పాన్ అమ్ముకోవడమే దినచర్యగా చేసుకున్న అతను ఇప్పటివరకు ఒకటి, రెండు కాదు ఏకంగా 12 పుస్తకాలను రచించి, ప్రచురించాడు. పాఠకుల్లో వాటికి విశేష ఆదరణ కూడా ఉంది.

పశ్చిమ బెంగాల్, బెహలా చౌరస్తాలో రాజారామ్మోహన్‌రాయ్ వీధి ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. రోడ్డుకి ఇరువైపులా కూరగాయల కొట్లు, ఇతర నిత్యవసరాల దుకాణాలు, ఆటోలు, రిక్షా స్టాండ్లు, ప్రయాణీకులతో నిత్యం అక్కడ జనసందోహం కనిపిస్తుంది. ఆ వీధిలోనే ఓ చోట పింటూ పాన్ షాపు ఉంది. ఇనుముతో చేసిన బడ్డీ కొట్టు, వర్షం నుండి రక్షణగా ఓ టార్పలిన్ కప్పబడి ఉంటుంది. షాపులో ఓ మూల పింటూ కూర్చొని ఉంటాడు. అతని చుట్టూ కొన్ని అరలు, వాటిల్లో పాన్ సామాను, వక్కపొడులు, ఇతర సరుకులు ఉంటాయి. వాటిమధ్యలోనే కొన్ని పుస్తకాలు కూడా కనిపిస్తాయి. వీటిన్నిటి మధ్యే పింటూ రచనలు చేస్తున్నాడు. పాన్, పాన్‌కి మధ్య దొరికిన ఖాళీ సమయంలోనే ఆసక్తికరమైన కథలు, కవితలు రాస్తున్నాడు.

ఇక్కడి నుండే ప్రయాణం మొదలైంది..

పింటూ జీవితం లొంగని ఆశకి నిదర్శనం. అతని ప్రయాణం గురించి ఇలా చెబుతున్నాడు. 'సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధిస్తాం. ఈ బిజీ రోడ్డులో, నిరంతరం రద్దీగా ఉండే ఇక్కడ, ఇరుకుగా ఉండే ఈ చోట రాయడం కష్టమని అందరూ అనుకుంటారు. కానీ నేను ఇక్కడి నుండే నా ఉన్నత విద్యని పూర్తిచేశాను. కథలు, కవితలు రాశాను. పుస్తకాలు ప్రచురించాను' అని పాన్ చుట్టుకుంటూ పింటూ చెప్పాడు.

మనుగడ కోసం పోరాడాను..

బెహలా చౌరస్తాకి రెండు కిలోమీటర్ల దూరంలో మదన్‌మోహంతాల ప్రాంతంలో పింటూ పెరిగాడు. నిరుపేదలు ఉండే స్థలమది. తను పెరిగిన వాతావరణం గురించి అతను ఇలా వివరించాడు. 'ప్రతి ఒక్కరూ పోరాడటం ద్వారానే జీవించగలం. ముఖ్యంగా దారిద్ర్యరేఖకి దిగువున ఉన్న కుటుంబాలు మనుగడ కోసమే పోరాడాల్సి వుంటుంది. నేను చదువులో చురుకుగా ఉండేవాడ్ని. స్కూలు స్థాయి అన్ని పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకునేవాడ్ని. బంగారు భవిష్యత్తు కోసం ఎన్నో కలలుగన్నాను. కానీ పేదరికం నా కలల రెక్కలని విరగ్గొట్టింది. రోజూ రాత్రి పడుకునే ముందు 'ఉదయం లేచిన తరువాత తిండి ఉంటుందా? లేదా?' అన్న ఆలోచనలతో నిద్రపోయేవాడ్ని. ఇలాంటి పరిస్థితుల్లో పదో తరగతితో చదువు ఆపేశాను. ఫ్యాక్టరీ వర్కర్‌గా వెళ్లాను. దొరికిన పనినల్లా చేశాను. ఈ పనుల మధ్యే కొంచెం కొంచెం దాచుకుని ఆగిపోయిన నా చదువును కొనసాగించాను. బెంగాలీలో మాస్టర్స్ చేశాను' అని పింటూ చెబుతున్నప్పుడు దించిన తల ఎత్తకుండా అలాగే ఉంచేశాడు.

30వ ఏట నుండే..

ఈ ప్రయాణంలో రచనలపై ఎప్పటి నుండి ఆసక్తి పెరిగిందో కూడా చెప్పాడు. 'బాల్యం నుండే నాకు రచనలపై ఆసక్తి ఎక్కువ. చిత్తు కాగితాలపై కవితలు రాసేవాడ్ని. అవి స్కూల్ మ్యాగజైన్లో ప్రచురితమయ్యేవి. అయితే ఆ తరువాత కాలంలో బాధ్యతల వల్ల ఆ చొరవ చేయలేదు' అని చెప్పిన పింటూ తన 30వ ఏట వచ్చేసరికి పాన్‌షాప్‌లో స్థిరపడ్డాడు. ఇక్కడే తన చుట్టూ ప్రపంచం ఎలా పరుగులు పెడుతుందో, ఎన్ని రకాల భావోద్వేగాలు అందులో మిళితమయ్యాయో చూడడం ప్రారంభించాడు.

ఈ ప్రపంచమే నాకు ఆహారం పెట్టింది..

ఈ పరిస్థితి గురించి పింటూ ఇలా చెబుతున్నాడు. 'నా చుట్టూ ఉన్న మనుషులే నా జీవనాధారం. ఈ ప్రపంచం, దాన్ని తెలుసుకోవడం, అర్థం చేసుకోవడం ద్వారానే నాకు ఆహారం సమకూరుతుంది. ఈ సమయంలోనే పుస్తకాలు నాకు మరో ప్రపంచాన్ని చూపించాయి' అంటున్న పింటూ 'పారుల్ మషీర్ చాగోల్ చానా', 'జినుక్ కుమార్', 'ఠాకుర్దార్ అస్కోర్జ్యో గోల్పో' వంటి 12 రచనలు చేశారు. ఆయన కథలు 'సనంద, దేశ్, 'ఆనందమేళా' వంటి ప్రఖ్యాత పత్రికలలో ప్రచురించబడ్డాయి. తన రచనలు పత్రికల్లో రావడం గురించి పింటూ ఇలా చెప్పారు. 'ఈ పత్రికలన్నింటిలోనూ నా పేరు ప్రచురితమవుతుందని నేను ఎప్పుడూ ఊహించలేదు. మొదట నా అభిరుచి మేరకు రాయడం మొదలుపెట్టాను. నెమ్మదిగా దాన్ని కొనసాగించాను. ఇప్పుడు ఈ స్థితికి తీసుకొచ్చింది' అని అన్నారు.

ఈ ప్రయాణం అంత సులభం కాదు. పింటూ దినచర్య తెల్లవారుజామున మొదలై అర్థరాత్రి దాటాకే పూర్తవుతుంది. ఇన్ని గంటలు సుదీర్ఘంగా కూర్చొని పనిచేయడం వల్ల అతనికి ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. విశ్రాంతి తీసుకోమని డాక్టర్లు చెప్పారు. అయినా పింటూ పట్టించుకోలేదు. 'నాకు బాధ్యతలు ఉన్నాయి. విశ్రాంతి అంటూ కూర్చొంటే ఎలా? నా చిన్ననాటి కలలు ఇప్పుడు సాకారం చేసుకోవాలని లక్ష్యం పెట్టుకుంటే నిద్ర ఎలా పడుతుంది?' అని ప్రశ్నిస్తున్నాడు.

పింటూ జీవిత ప్రయాణమంతా పాన్‌షాప్ చుట్టూనే వుంటుంది. చదువు, రచనలు ఒక్కటే కాదు, కంప్యూటర్ నేర్చుకోవాలన్న అతని పట్టుదల, ఇంగ్లీష్, హిందీ భాషలపై డిప్లొమా, ఇలా ప్రతి ఒక్కటీ తనకు తానుగా ఎంతో ఇష్టంగా నేర్చుకున్నాడు. ఇన్నిటి మధ్యే రాస్తున్నాడు. 'నా రచనలు ఎప్పుడూ అర్థవంతమైనవిగా, శాశ్వతమైనవిగా ఉండాలని కోరుకుంటాను' అని చెబుతున్నాడు.

నా లక్ష్యం ఏంటంటే..

భార్య, కొడుకు, కూతురు ఉన్న పింటూ తన జీవితం గురించి ఒక్క మాటలో ఇలా చెప్పాడు. 'నేనెప్పుడూ కాస్త అన్నం, చేపకూరతో నా పొట్ట నింపుకోవాలని అనుకోలేదు. నా కడుపు అర్థవంతమైన దానితో నిండిపోవాలని కోరుకున్నాను' అంటున్న పింటూ ప్రస్తుతం ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లల కోసం, కలలు కనడానికి భయపడే పెద్దల కోసం అర్థవంతమైన రచనలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నాడు. చివరగా అతను ఏం చెప్పాడంటే..

'పేదవాడిగా పుట్టడం నేరం కాదు. పేదరికం వల్ల జీవితాన్ని వదులుకోవడం, కలలను తుంచేసుకోవడం నిజమైన నేరం. ఈ చిన్న దుకాణంలోనే నా జీవితాన్ని నిర్మించుకున్నాను. ఇక్కడే ఉండి మీరేం సాధించారు? అని ఎవరైనా ప్రశ్నిస్తే.. లక్ష్యం చేరుకోకపోవడం ఓటమి కాదు. పోరాడటం ఆపటమే నిజమైన ఓటమి. ఈ ప్రయాణంలో నేను వెయ్యి సార్లు ఓడిపోయాను. అయినా నేను ఇంకా పోరాడాలనుకుంటున్నాను' అని యథావిధిగా కస్టమర్‌కి పాన్ కడుతూ ఎంతో అర్థవంతమైన, స్ఫూర్తివంతమైన మాటలు చెప్పాడు ఈ బెంగాలీ రచయిత.

'పోలీసు వారి హెచ్చరిక' టీజర్ విడుదల

'టీజర్ అంటే ప్రేక్షకులను చిటికె వేసి మన వైపుకు తిప్పుకునే అస్త్రం. 'పోలీస్ వారి హెచ్చరిక' టీజర్ అలా ఒక అస్త్రంలా ఆకర్షణీయంగా.. బాగా ఉన్నత ప్రమాణాలతో ఉంది. బాబ్జీ సూపర్‌స్టార్ కృష్ణ గారికి బాగా దగ్గరివాడు. దేశవ్యాప్తంగా ఉన్న కృష్ణ అభిమానులందరికీ సుపరిచితుడు. ఆయన దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం టీజర్‌ను నా చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తుంది' అని కథానాయకుడు సుధీర్‌బాబు అన్నారు. బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్థన్ నిర్మాతగా తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై రూపొందిన ఈ సినిమా టీజర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సన్నీ అఖిల్, అజయ్‌ఘోష్, రవి కాలే, షాయాజీ షిండే, శుభలేఖ సుధాకర్, కాశీ విశ్వనాథ్, జబర్దస్త్ కళాకారులు వినోద్, పవన్, శాంతి స్వరూప్, హిమజ, శంకరాభరణం తులసి, జయ వాహిని, మేఘనా ఖుషి తదితరులు ఈ చిత్ర తారాగణం.

ముంబైకి అల్లు అర్జున్

కథానాయకుడు అల్లు అర్జున్‌తో తమిళ దర్శకుడు అట్లీ కొత్త సినిమాను త్వరలో తెరకెక్కించబోతున్నారు. పుష్ప 2తో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన అల్లు అర్జున్ తదుపరి చిత్రం కోసం ఉత్సాహంగా ఉన్నారు. ఈ సినిమాను తెరకెక్కించేందుకు అట్లీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తికర విషయాలను దర్శకుడు అట్లీ రివీల్ చేశారు. దేశంలో అత్యంత భారీ చిత్రంగా 'ఎఎ 22'ను తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. పారలెల్ వరల్డ్ నేపథ్యంలో తెరకెక్కుతుందన్న చిత్రంగా ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. దీపికా పదుకునే టీజర్ చూస్తే అది నిజమే అనిపిస్తుంది. ఇప్పుడు అట్లీ కూడా ఈ సినిమా కోసం కొత్త టెక్నాలజీలు పరిచయం చేస్తున్నామని చెప్పడంతో ఫాంటసీ కాన్సెప్ట్ ఉంటుందని ధృవీకరణ అయ్యింది. బన్నీ త్రిపాత్రా భినయంతో పాటుగా ముగ్గురు కథానాయికలు జోడీగా కనిపించబోతున్నారనేది సమాచారం. ఈ సినిమా కోసం అల్లు అర్జున్ ముంబైకు త్వరలో బయలుదేరబోతున్నారు. మూడు నెలలపాటు అక్కడ జరిగే షూటింగ్‌లో పాల్గొంటారు.

'సందేశాత్మకంగా తెరకెక్కిస్తున్నాం'

'నేటి సమాజంలోని యువతలో కొందరు మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారు. ఎంతో ఉజ్వలమైన వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారి బారి నుంచి యువతను రక్షించేందుకుగాను మేము 'వెస్టన్ లవ్' సినిమాను తెరకెక్కిస్తున్నాం. సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చి యువతలో మార్పుతేవటమే లక్ష్యం' అని నిర్మాతలు రావి సౌజన్య, కాకర్ల ఎంఆర్ తెలిపారు. ఈ సినిమాలో కీలకమైన కొన్ని ఘట్టాలను కంకిపాడు ప్రాంతంలో తెరకెక్కించారు. కథానాయకుడిగా రావి రామ్‌చరణ్, కథానాయికగా మహి నటిస్తున్నారు.

వీడియో గేమ్‌లో రాజమౌళి

రాజమౌళి ఓ వీడియో గేమ్‌లో కనిపించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన విజువల్స్, వీడియోలు బయటికి వచ్చాయి. హాలీవుడ్ పాపులర్ దర్శకుడు 'హిడియో కోజిమా' రూపొందించిన ఓ వీడియో గేమ్‌లో రాజమౌళి, కార్తికేయ కనిపించనున్నారు. 'డెత్ స్ట్రాండింగ్ 2'గా కూడా పిలిచే ఈ వీడియో గేమ్‌లో ప్రముఖ హాలీవుడ్ నటులు నార్మన్ రీడస్, ఎల్లీ ఫానింగ్ భాగమయ్యారు. వారితో పాటు రాజమౌళి, కార్తికేయ కూడా నటించారు. జూన్ 26 నుంచి ప్లేస్టేషన్‌లో ఈ వీడియో గేమ్ అందుబాటులో ఉంటుంది.

హాలీవుడ్‌కి వరలక్ష్మి

వరలక్ష్మి శరత్‌కుమార్ హాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ప్రఖ్యాత బ్రిటిష్ నటుడు జెరెమీ ఐరన్స్ సరసన ఆమె నటిస్తున్నారు. వెటరన్ దర్శకుడు చంద్రన్ రత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం శ్రీలంకలో షూటింగ్ జరుపుకొంది. 'రిజానా – ఎ కేజ్డ్ బర్డ్' అనే ఈ సినిమా వాస్తవ గాథ ఆధారంగా రూపొందించబడుతోంది. ఈ చిత్రం గురించి వరలక్ష్మి మాట్లాడుతూ, 'ఆస్కార్ అవార్డు గెలుచుకున్న జెరెమీ ఐరన్స్ వంటి గొప్ప నటుడితో కలిసి పనిచేయడం నిజంగా ఒక కలగా అనిపిస్తోంది. 'లయన్ కింగ్' సినిమాలో స్కార్ పాత్రకు ఆయనే వాయిస్ ఇచ్చారు. ఆ సినిమా నాకు చాలా ఇష్టం. అన్ని డైలాగ్స్ గుర్తుండిపోయేంతగా ఆ మూవీని చూశాను. ఇప్పుడా సినిమాకు వాయిస్ ఇచ్చిన నటుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడమనేది ఒక గొప్ప అవకాశం. అలానే చంద్రన్ రత్నం గారి దర్శకత్వంలో పనిచేయడం కూడా గర్వకారణం. శ్రీలంకలోనే కాదు, ప్రపంచ సినిమాకే ఆయన కొత్త దారులు చూపిన దర్శకుడు. ఇలాంటి అద్భుతమైన అంతర్జాతీయ స్టార్స్‌తో కలిసి పనిచేసే అవకాశం నాకు దొరికినందుకు ఆనందంగా వుంది. ఇది నా కెరీర్‌లో మరిచిపోలేని ఒక మైలురాయి' అని అన్నారు.

బాగానే ఆడాం.. కానీ ఓడాం..

- ఐదు సెంచరీలు కొట్టాం..
- తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత సంపాదించాం..
- హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్

లీడ్స్ : తొలిటెస్ట్‌లో టీమిండియా ఓటమిపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. యువ క్రికెటర్లతో కూడిన భారతజట్టు ఆతిథ్య ఇంగ్లండ్‌కు గట్టి పోటీనిచ్చిందని, ప్రతి ఒక్కరూ బాగానే ఆడారని, కానీ ఓటమి బాధించిందని పేర్కొన్నాడు. తొలి టెస్ట్ ముగిసిన తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గౌతమ్ గంభీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఓటమికి ఏ ఒకరినీ బాధ్యులను చేయడం సరికాదని, రాబోయే టెస్టుల్లో తప్పక పుంజుకుంటామని ధీమా వ్యక్తం చేశాడు. అలాగే ఈ టెస్ట్ ఓటమి రాబోయే టెస్టులకు బూస్ట్‌లా ఉపయోగపడుతుందని పేర్కొన్నాడు. తొలిటెస్ట్‌లో టీమిండియా తరపున మొత్తం ఐదు సెంచరీలు నమోదయ్యాయని, వికెట్ కీపర్ రిషబ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లోనూ సెంచరీలు బాది తిరిగి ఫామ్‌లోకి వచ్చాడని తెలిపాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ వైఫల్యంపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ... ఈ టెస్ట్ ప్రదర్శనను మాత్రమే చూసి వారిని బేరీజు వేయడం సరికాదని అన్నాడు. లోయర్ ఆర్డర్‌లో వచ్చిన 8 నుంచి 11వ నంబర్ బ్యాట్లు రెండు ఇన్నింగ్స్‌లో కలిపి కేవలం 9పరుగులు మాత్రమే చేశారని ఇది కొంతవరకు నిరాశను కల్గించే అంశమే అయినా.. తొలి ఇన్నింగ్స్‌లో మా ఆటగాళ్లు 470 పరుగులు చేశారని, రెండో ఇన్నింగ్స్‌లోనూ అంతకుమించి పరుగులు చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదని పేర్కొన్నాడు. శార్దూల్ ఠాకూర్, జడేజాల ప్రదర్శనలపై విలేకరుల అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. వారిద్దరినీ ఆల్‌రౌండర్ కోటాలో ఎంపిక చేయలేదని, స్పెషలిస్ట్ బౌలర్ల కోటాలో మాత్రమే ఎంపిక చేయడం జరిగిందని, ముఖ్యంగా శార్దూల్ ఠాకూర్ తొలి ఇన్నింగ్స్‌లో రాణించకున్నా.. రెండో ఇన్నింగ్స్‌లో వరుస బంతుల్లో ఇద్దరు బ్యాటర్లను ఔట్ చేశాడని, ఆ తర్వాత మా బౌలర్లు వరుసగా వికెట్లు సాధిస్తే టీమిండియా గెలిచేదని తెలిపాడు.

బుమ్రాకు వర్క్‌లోడ్ తగ్గిస్తాం..

టీమిండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు వర్క్‌లోడ్ తగ్గిస్తామని కోచ్ గంభీర్ పేర్కొన్నారు. తొలి మూడు టెస్టులకు మాత్రమే బుమ్రాను ఎంపిక చేశామని, ప్రస్తుతం తొలి టెస్టు ఓడిన నేపథ్యంలో.. ఆ ప్లాన్‌లో ఎటువంటి మార్పు లేదని తెలిపాడు. వాస్తవానికి హెడ్డింగ్లీ పిచ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడని, కానీ రెండో ఇన్నింగ్స్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడని అన్నాడు.

మేనేజ్‌మెంట్ నిర్ణయంతో బుమ్రాపై వర్క్‌లోడ్ పెంచలేమని అన్నాడు. ఇంకా నాలుగు టెస్ట్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయని, ఈ నేపథ్యంలో అతని అంశంలో నిర్ణయాన్ని మార్చుకునే అవకాశం లేదని గంభీర్ తెలిపారు. తమ ప్రణాళికల్లో ఎటువంటి మార్పు లేదని, ఈ సిరీస్‌కు ముందే ఆ అంశంపై క్లారిటీ ఇచ్చామనానరు. చివరి రెండు టెస్టుల్లో బుమ్రా ఆడతాడా..? లేదా..? అనే అంశంపై ఇంకా స్పష్టత లేదన్నాడు. తమ వద్ద అద్భుతమైన బౌటింగ్ బృందం ఉందని, వారిపై తనకు నమ్మకం ఉందని, ఆ నమ్మకంతోనే వారు జట్టును గెలిపిస్తారని తెలిపాడు. లీడ్స్ టెస్టులో అయిదో రోజు ఓ దశలో టీమిండియా గెలిచే స్థితిలో ఉందని ఈ సందర్భంగా గంభీర్ గుర్తుచేశాడు.

ఐదు శతకాలు కొటినా.. ఓడిన తొలి జట్టుగా..

ఇంగ్లండ్‌పై ఐదు శతకాలు బాదినా.. ఓడిన తొలి జట్టుగా టీమిండియా రికార్డుల్లోకెక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో జైస్వాల్, గిల్, పంత్.. రెండో ఇన్నింగ్స్‌లో కెఎల్ రాహుల్, పంత్ సెంచరీలు కొట్టారు. అయినా ఇంగ్లండ్ చేతిలో టీమిండియా ఐదు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇలా ఒక జట్టు తరపున ఐదు సెంచరీలు నమోదై.. ఆ జట్టు ఓటమిపాలవ్వడం ఇదే తొలిసారి. టెస్ట్ క్రికెట్‌లోనే కాదు.. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోనూ ఒకే మ్యాచ్‌లో ఇలా జరిగిన సందర్భం లేదు.

టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పంత్ పై పైకి...

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ సత్తా చాటాడు. ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో బ్యాక్ టు బ్యాక్ సెంచరీలతో చెలరేగిన పంత్.. కెరీర్ అత్యుత్తమ ఏడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ సైతం టాప్-20లోకి ప్రవేశించాడు. లీడ్స్ టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో రెండు సెంచరీలు చేసిన రెండో వికెట్ కీపర్‌గా పంత్ నిలిచాడు. అంతకుముందు జింబాబ్వేకు చెందిన ఆండీ ఫ్లవర్ ఒకే టెస్ట్ మ్యాచ్‌లో రెండు సెంచరీలు చేసిన ఏకైక వికెట్ కీపర్. టాప్-20 టెస్ట్ బ్యాటర్స్ జాబితాలో టీమిండియా నుంచి ముగ్గురు మాత్రమే చోటు దక్కించుకున్నారు. పంత్, గిల్‌తో పాటు యశస్వి జైస్వాల్ నాలుగోస్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. ఇక ఓలీ పోప్ మూడు స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి, జామీ స్మిత్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 27వ స్థానానికి చేరుకున్నారు. ఇంగ్లండ్ సీనియర్ ప్లేయర్ జో రూట్ నంబర్ వన్, హ్యారీ బ్రూక్ రెండో స్థానంలో కొనసాగుతున్నారు. కేన్ విలియమ్సన్(న్యూజిలాండ్) మూడోస్థానంలో ఉన్నాడు. హెడింగ్లీ టెస్ట్‌లో 14వసారి ఐదు వికెట్లు తీసిన తర్వాత భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో బెన్ స్టోక్స్ మూడుస్థానాలు మెరుగుపరుచుకొని ఐదోప్లేస్‌కు చేరాడు. ఈ జాబితాలో రవీంద్ర జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు.

ఔరా.. ఆరిత్

కార్ల్‌సన్‌కు చెమటలు పట్టించిన 9ఏళ్ల బుడతడు

న్యూఢిల్లీ: చెస్ దిగ్గజం, ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు ఢిల్లీకి చెందిన తొమ్మి దేళ్ల ఆరిత్ కపిల్ చెమటలు పట్టించాడు. మంగళవారం అర్థ రాత్రి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ లో జరిగిన 'ఎర్లీ టైటిల్డ్ ట్యూస్‌డే' చెస్ టోర్నమెంట్‌లో కార్ల్‌సన్‌ను ఆరిత్ ఓడించినంత పనిచేశాడు. తొమ్మిదేళ్ల ఆరిత్ ఎత్తుల ముందు ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన కార్ల్‌సన్ తడబడ్డాడు. అయితే ఆఖరి రౌండ్‌లో సమయం దగ్గరపడుతుండంతో కపిల్ తనకు లభించిన అవకాశాన్ని ఉపయోగించుకోలేకపోయాడు. దీంతో గేమ్ డ్రాగా ముగిసింది. ఆరిత్ ఈ ఈవెంట్‌లో జార్జియా నుంచి పాల్గొన్నాడు. అతడు ప్రస్తుతం జార్జియా వేదికగా జరుగు తున్న అండర్-10 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడు తున్నాడు. ఇప్పటికే రెండు రౌండ్లలో విజయం సాధించిన ఆరిత్.. అంతకుముందు అండర్-9 ప్రపంచ ఛాంపియన్‌షిప్ రన్నరప్‌గా ఆరిత్ నిలిచాడు. మరోవైపు భారత్‌కు చెందిన వి. ప్రణవ్ 10 పాయింట్లతో ఈ 'ఎర్లీ టైటిల్డ్ ట్యూస్‌డే' టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68